

పశ్చిమంలో పరిస్థితి దారుణం

అడుగంటిన భూగర్బజలం.. ఒట్టిపోతున్న బోర్లు

ఎండిన ఎస్ఎస్ ట్యాంకులు, చెరువులు

పనిచేయని రక్షిత పథకాలు

వందలాది గ్రామాల్లో దాహం కేకలు

అరకొరగా ట్యాంకర్లతో సరఫరా

పక్షం తర్వాత సమస్య మరింత తీవ్రం

సాగర్ నీటిపైనే ఆశలు.. అన్నీ అనుమానాలే!

తాగునీటికి కటకట

ఒంగోలు, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పశ్చిమ ప్రాంత ప్రజానీకం తాగునీటి కోసం తల్లడి ల్లుతోంది. ప్రధానంగా యర్రగొండపాలెం, మార్కాపురం, దర్శి నియోజకవర్గాల్లో సమస్య తీవ్రంగా ఉంది. కనిగిరి, గిద్ద లూరు నియోజకవర్గాల్లోనూ తాగు నీటి ఎద్దడి తరుముకొస్తోంది. ఆ ప్రాంతానికి అధిక భాగం భూగర్భజలాలే ఆధారం. అయితే వర్షాలు లేక భూగర్భజలాలు అడుగంటి వేలాది బోర్లు ఎండిపో యాయి. ఇక సాగర్ డ్యాం నుంచి ఏడాదికిపైగా అరకొరగానే నీటి విడుదల జరుగుతుండ టంతో ఎస్ఎస్ ట్యాంకులు, చెరు వులు ఎండిపోయాయి. దీంతో వంద లాది గ్రామాల్లో తాగునీటి కోసం జనం ఇక్కట్లు పడుతున్నారు. అధికారిక లెక్కల ప్రకారమే ప్రస్తుతం పశ్చిమప్రాంతంలోని మార్కాపురం, దర్శి, వైపాలెం నియోజకవర్గాల్లోని పది మండలాల్లో 182 గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. అందులో 58చోట్ల ప్రస్తుతం ట్యాంకర్లతో అరకొరగా సర ఫరా చేస్తున్నారు. మరో 84 గ్రామాల్లో సరఫరా అను మతి కోరుతూ ప్రభుత్వానికి కలెక్టర్ లేఖ రాయగా గ్రీన్ సిగ్నల్ లభించింది. వాస్తవ పరిస్థితిని పరిశీలిస్తే మరో వందకు పైగా గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రం గానే ఉంది. అదేసమ యంలో రానున్న నెల రోజుల్లో సమస్య మరింత తీవ్రమయ్యే పరిస్థితి కనిపి స్తోంది. పుల్లలచెరువు, పెద్దారవీడు, మార్కాపురం, కొనకనమిట్ల, వైపాలెం మండలాలు ఇంచుమించు అన్ని గ్రామాల్లోనూ తాగునీటి కోసం జనం తల్ల డిల్లిపోతున్నారు.

జిల్లాలో వేసవి ప్రారంభం లోనే నీటి కటకట నెల కొంది. ప్రధానంగా ప్రశ్చిమ ప్రాంతంలో ప్రజలు గగ్గోలుపెడుతున్నారు. పాలకుల నిర్లక్ష్యంతో నిత్యం రోడ్డెక్కుతున్నారు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావంతో గ్రామాలలో బోర్లు ఒట్టిపోయాయి. వైసీపీ నేతల కమిషన్ల కక్కుర్తితో ట్యాంకర్ల సరఫరా నిలిచిపోయింది. దీంతో దాహం కేకలు మిన్నంటాయి. నీటి సమస్య ఉన్న గ్రామాలకు ట్యాంకర్లు ఏర్పాటు చేస్తామని చెప్పిన అధికారులు కొన్ని గ్రామాలకు మాత్రమే తూతూ మంత్రంగా ఏర్పాటు చేసి అరకొరగా సరఫరా చేస్తున్నారు. కొన్ని ఆవా సాలకు ఇటీవల సరఫరాను పునరుద్ధరిస్తామని ప్రకటిం చారు. మొత్తంగా సాగర్ నీరు సమృద్ధిగా అందితేనే ఈ సమస్యకు పరిష్కారం లభించే అవ కాశం ఉంది. అయితే అవి జిల్లాకు ఆ స్థాయిలో రావడం ప్రశ్నార్థకమే.

పట్టణాల్లో సమస్య తీవ్రం

దర్శి, మార్కాపురం, ఎర్రగొండపాలెం, కనిగిరి, దోర్నాల, పొదిలి, కంభం పట్టణాల్లోనూ తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. జిల్లాలో 885 మి.మీ సాధారణ వర్షపాతం కాగా, 2022-23లో 855మి.మీ కురిసింది. తద్వారా 407 టీఎంసీల వర్షపు నీరు రాగా అందులో 41 టీఎంసీలు గ్రౌండ్ వాట ర్‌గా మారి భూగర్భ జలమట్టం సుమారు 12.71 మి.మీగా ఉంది. అదే 2023-24లో చూస్తే 40శాతం తక్కువ వర్షం కురిసింది. 513 మి.మీ వర్షపాతం నమోదుకాగా 242 టీఎంసీలు మాత్రమే వర్షపు నీరు వచ్చింది. అందులో 24 టీఎంసీలు భూగర్భ జలంగా మారింది. అలా దాదాపు 17 టీఎంసీలు భూగర్భజలం తగ్గగా అందులో అధికభాగం వ్యవసాయ అవసరాలకు వినియో గించారు. దీంతో భూగర్భ జలాలు 18.39 మి.మీ పడి పోయాయి. అలా సగటున జిల్లాలో భూగర్భ జలమట్టం 5.68 మి.మీ తగ్గింది. చాలా మండలాల్లో 40 నుంచి 65 మీటర్ల వరకు పడిపోయింది. ఫలితంగా చాలా గ్రామాల్లో సాధారణ బోరే కాక వెయ్యి అడుగుల లోతున వేసిన డీప్ బోర్లు సైతం ఎండిపోయాయి. పలు రక్షిత నీటి పథకాలు పనిచేయడం లేదు. ఇలాంటివి జిల్లాలో మొత్తం మూడువేల వరకు ఉండగా వాటిలో దాదాపు ఐదువందల వరకు పనిచేయడం లేదు. ఇక జిల్లాలో ఉన్న 24వేల బోర్లలో ఇంచుమించు ఆరు వేల వరకు ఎండిపోయాయి. దీంతో అనేక గ్రామాల్లో నీటి కోసం జనం అల్లాడిపోతున్నారు.


కనిగిరిలో నీళ్ల ట్యాంకర్ కోసం ఎదురు చూస్తున్న వృద్ధులు

అరకొరగానే నీటి సరఫరా

ప్రభుత్వపరంగా యంత్రాంగం మాత్రం అరకొరగా నీటిని సరఫరా చేస్తోంది. సుమారు 300కు పైగా గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండగా ప్రస్తుతం కేవలం 58చోట్ల మాత్రమే ట్యాంకర్లతో సరఫరా జరుగుతోంది. అందులోనూ ప్రజలకు అవసరమైన మేరకు ఇవ్వడం లేదు. పది ట్యాంకర్లు అవసరమైన చోట ఐదారు తోలి సరిపెడుతు న్నారు. అంతేకాక నీటిపైనా రేషన్ పెట్టారు. సగటున రోజుకు ఒక్కొక్కరికి 40లీటర్ల వంతున సరఫరా చేయాల్సి ఉండగా తాగునీటి అవసరాల పేరుతో కేవలం 15లీటర్ల ప్రకారం ఇస్తున్నారు. ప్రజల్లో తీవ్ర విమర్శలు రావడంతో 39చోట్ల వారం నుంచి 40 లీటర్ల వంతున పెంచారు. మరో 84 గ్రామాల్లో తక్షణం నీటి సరఫరా చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి కలెక్టర్ దినేష్‌కుమార్ లేఖ రాయగా దానికి అనుమతి లభించింది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ట్యాంకర్లతో నీటి సరఫరా చేసిన వారికి కూడా బిల్లులు సక్రమంగా ఇవ్వలేదు. నాలుగే ళ్లుగా రూ.140 కోట్లు పెండింగ్‌లో ఉండగా రెండు విడత లుగా ఇటీవల రూ.120 కోట్లు ఇచ్చారు. ఇంకా రూ.20 కోట్లు పెండింగ్‌లో ఉండగా ప్రస్తుతం మరో రూ.20 కోట్లు అవసరంగా సమాచారం.

కనిగిరి ప్రాంతంలో వర్షాభావంతో భూగర్భజలాలు రోజురోజుకూ అడుగంటిపో తున్నాయి. దీంతో మున్సిపల్ ట్యాంకర్ నీరే దిక్కవుతోంది. అది కూడా సక్రమంగా జరగ డంలేదని, అరకొరగా ఇస్తున్నారని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. తెల్లారకముందే ట్యాంకర్ కోసం వీధుల్లో ఎదురుచూసే పరిస్థితి దాపురించింది. నివాస గృహాల్లోని 6వేల బోర్లు నిలువునా ఎండిపోయాయి. దీంతో ప్రజలకు నీటి కోసం నానాపాట్లు పడుతు న్నారు.

127 గ్రామాలకు మంచి నీరందించే దర్శి సమ్మర్ స్టోరేజీ ట్యాంకు అడుగంటింది. 2,547 మిలియన్ లీటర్ల సామర్థ్యం కాగా ప్రస్తుతం అడుగు భాగాన 350 మిలియన్ లీటర్లు మాత్రమే నిల్వ ఉంది. అది రంగుమారి ఉంది. దాన్ని సక్రమంగా శుద్ధి చేయకుండా ప్రజ లకు సరఫరా చేస్తున్నారు. దీంతో వస్తున్న కొద్దిపాటి నీరు కూడా తాగ డానికి వీలుపడడం లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే కొంతకా లానికి స్కీమ్ మూతపడే ప్రమాదం ఉంది.

దొనకొండ మండలంలోని చందవరం సమీపంలోని సాగర్ కెనాల్ వద్ద నిర్మించిన రెండు మంచినీటి స్టోరేజీ ట్యాంకులు పూర్తిగా అడుగంటాయి. దీంతో వాటిపై ఆధారపడిన 160 గ్రామాల్లోని ప్రజలు గుక్కెడు నీటి కోసం గగ్గోలు పెడుతున్నారు. దాదాపు 45రోజు లుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే ఏప్రిల్, మేలో పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


నీళ్లు ఎప్పుడొస్తే అప్పుడు పట్టుకునేందుకు డ్రమ్ములను సిద్ధం చేస్తున్న కనిగిరి మహిళ

సాగర్ నీరు అంతంతమాత్రమే

దాదాపు ఏడాది కాలంగా సాగర్ నీటి సరఫరా సరిలేక జిల్లాలోని మిగతా ప్రాంతాల్లోనూ నీటి సమస్య తీవ్రంగా ఉంది. సాగర్ కాలువల నీరు ఆధారంగా జిల్లాలో ఉన్న 12 సామూహిక రక్షిత నీటి పథకాల (సీపీడబ్ల్యూ స్కీం)లో ఏ ఒక్కటీ సరిగా పనిచేయడం లేదు. వాటికి నీటి వనరులైన సాగర్ నీటి ఆధారిత సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు అడుగంటిపో యాయి. దొనకొండ మండలంలో ఉన్న ఎస్ఎస్ ట్యాంకులు ఖాళీ అయ్యాయి. చందవరం-2 ఎస్ఎస్ ట్యాంకు అడుగంటిపోవడంతో అక్కడి నుంచి కనిగిరి, పొదిలి, హెచ్ఎం పాడు మండలాల్లోని 120 గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయింది. దర్శి ఎన్ఎపీ ట్యాంకు నుంచి అరకొరగా నీరు వస్తుండటంతో దర్శి, ముండ్లమూరు, పొదిలి మండలాల్లోని గ్రామాలకు రెండు మూడు రోజులకొకసారి ఇస్తు న్నారు. చందవరం-1, కురిచేడు ఎస్ఎస్ ట్యాంకులతోపాటు పుల్లలచెరువు, దర్శి మండలంలోని ట్యాంకుల పరిస్థితి కూడా అలాగే ఉంది. ఒంగోలుతో పాటు పలు పట్టణాలు, గ్రామాలకు నీరిచ్చే రామతీర్థం రిజర్వాయర్ అడు గంటి పోయింది. సాగర్ నుంచి నీరు విడుదల చేసిన నేపథ్యంలో అవి సక్రమంగా జిల్లాకు చేరి స్థానిక చెరువుల వరకు ఎంతమాత్రం వస్తాయన్న అనుమానాలు జిల్లావాసుల్లో వ్యక్తమవుతున్నాయి.

ఉత్సాహంగా ఉగాది వేడుకలు

పలుచోట్ల పంచాంగ శ్రవణాలు


కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉగాది వేడుకల్లో సంప్రదాయ దుస్తుల్లో జేసీ గోపాలకృష్ణ, అధికారులు

తెలుగువారి తొలి పండుగ ఉగాదిని జిల్లావ్యాప్తంగా ప్రజలు మంగళవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు దేవాలయాల్లో పంచాంగ శ్రవణాలు, ఉగాది పచ్చడి పంపిణీ ఏర్పాటుచేయగా భక్తులు ఉదయాన్నే దేవాలయాలకు చేరుకుని భక్తిశ్రద్ధలతో దైవదర్శనం చేసుకున్నారు. ఇక క్రోధి నామ ఉగాది పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు సైతం విశేషంగా అలరించాయి. అటు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనం జరిగాయి.

-ఒంగోలు (కల్చరల్)


వాసవీక్లబ్స్ ఆధ్వర్యంలో పాల్గొన్న ఎంపీ మాగుంట, దామచర్ల జనార్దన్ దంపతులు, రాఘవరెడ్డి

సీఎం భద్రత వైఫల్యంపై సీరియస్

విచారణ చేపట్టిన అదనపు క్రైం ఎస్పీ

కేసు నమోదు చేసిన పోలీసులు

మానసిక రోగి అంటున్న పోలీసులు


ఎస్పీ సుమిత్ సునీల్

ఒంగోలుక్రైం,ఏప్రిల్ 9: సీఎం పర్యటనలో భద్రత వైఫల్యంపై పోలీసు ఉన్నతాధికారులు సీరియస్‌గా పరిగణిస్తున్నారు. బస్సు యాత్ర సందర్భంగా మార్కా పురం నియోజకవర్గంలోని దొనకొండ క్రాస్‌రోడ్డులో సీఎం కాన్వాయ్‌లో బుల్లెట్ ప్రూఫ్ కారు అద్దాన్ని వైసీపీ కార్యకర్త మద్యం మత్తులో ధ్వంసం చేశాడు. కంభాలపాడుకు చెందిన విష్ణు అనే యువకుడు బేల్దారి పనులు చేస్తుంటాడు. ఆ సభకు పూటుగా మద్యం తాగి వచ్చాడు. సీఎం ప్రసంగిస్తున్న సమయంలో బులెట్‌ప్రూఫ్ కారు వద్దకు వెళ్లి అద్దంపై బలంగా బాదాడు. ఆ సమయంలో అక్కడ ఉన్న పోలీసులు అతనిని విచారించి వదిలేశారు. మళ్లీ పావుగంట తర్వాత సీఎం సభాప్రాంగణం వద్ద నానా యాగీ చేశాడు. తాను సీఎంతో మాట్లాడాలి అంటూ గొడవ చేశాడు. పోలీసులు రెండు ఘటనలను అంత సీరియస్‌గా తీసుకోలేదు. అయితే సమాచారం మీడియాలో వచ్చిన తరువాత ఉన్నతాధికారులు రంగంలోకి దిగిపో యారు. ఈమేరకు అదనపు క్రైం ఎస్పీ శ్రీధర్‌రావు స్వయంగా విచారణ చేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపించే పనిలో ఉన్నారు.

భద్రతా వైఫల్యం...

సీఎం కాన్వాయ్‌లో ఉన్న కారును ధ్వంసం చేయడం భద్రతా వైఫల్యంగానే పోలీసు ఉన్నతాధికారులు పరిగణిస్తున్నారు. మానసికరోగి అయినప్పటికీ కాన్వాయ్ వద్దకు వెళుతుంటే ఆ ప్రాంతంలోని పోలీసు అధికారులు సిబ్బంది చోద్యం చూడటం, కారు అద్దం ధ్వంసం చేసిన తరువాత కూడా పోలీసులు ఆ యువకుడిని అదుపులోకి తీసుకోకపోవడం ఏమిటి అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ఉన్నతాధికారులు ఆ ఘటనపై సీరియస్ అయిన తరువాత సోమవారం కేసు నమోదు చేశారు.

ఘటనపై విచారణ

ఆ ఘటనపై అదనపు క్రైం ఎస్పీ స్వీయ విచారణ చేపట్టారు. ఆ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న సీఐ, ఇద్దరు ఏఎస్సైలతో పాటు పొదిలి సీఐ, ఎస్సైలను విచారణ చేసినట్లు సమాచారం. దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక పంపిచే పనిలో ఉన్నారు. సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని ప్రచారం జరుగుతోంది. విచారణ నివేదిక అందిన వెంటనే అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ సుమిత్‌సునీల్ చెప్పారు.

మానసిక రోగి అని చెప్తున్న పోలీసులు

విష్ణు మానసిక రోగిగా పోలీసులు చెబుతున్నారు. విష్ణు మాత్రం తాను పూటుగా మందు తాగి ముఖ్యమంత్రికి తన సమస్యలు చెప్పుకునేందుకు యత్నించా నని అంటున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సోమవారం మానసికరోగిని కందుకూరు కోర్టులో హాజరుపరచగా జడ్జి ఆదే శాల మేరకు ఒంగోలు రిమ్స్‌కు తరలించి వైద్య పరీ క్షలు చేశారు. అతని మానసిక స్థితిగతులపై వారం పాటు పరిశీలనలో ఉంచాలని వైద్యులు చెప్పారు. కానీ పోలీసులు అందుకు భిన్నంగా వ్యవహరించారు. మానసిక రోగి అయితే ఆ యువకుడికి చికిత్స చేయించకుండా తీసు కెళ్లి అతని తల్లిదండ్రులకు పోలీసులు అప్పగించడం ఏమిటి అన్న అనుమనాలు వ్యక్తమవుతున్నాయి.



టీడీపీలోకి చేరికలు

వైసీపీని వీడిన 185 ఎస్టీ కుటుంబాలు

పామూరులో కూటమి అభ్యర్థి

డాక్టర్ ఉగ్ర సమక్షంలో చేరిక

లోపలి పేజీల్లో...

ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం

శిక్షణ తరగతులను విస్మరించిన పీవో, ఏపీవోలు

కలెక్టర్ దినేష్‌కుమార్ సీరియస్

129మందికి నోటీసులు, ఒకరు సస్పెన్షన్

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 9 : సార్వత్రిక ఎన్నికల నిర్వహణ పట్ల అధికార యంత్రాంగం నిర్లిప్తత వీడటం లేదు. వచ్చేనెల 13వతే దీన పోలింగ్ జరగనుండ టంతో జిల్లావ్యాప్తంగా పీవోలు, ఏపీవోలకు శిక్షణ తరగతులు నిర్వహిం చారు. వారిలో కొందరు గైర్హాజరుకావడంపై కలె క్టర్ దినేష్‌కుమార్ సీరియస్‌గానే పరిగణిస్తు న్నారు. ఈవీఎంల నిర్వహణతోపాటు ఎన్ని కల సంఘం మార్గదర్శకాలపై అవగాహన కల్పించేందుకు ఒంగోలులో ఈ నెల 5, 7 తేదీల్లో రెండు విడతలుగా శిక్షణ ఇచ్చారు. ఈనెల 5న జరిగిన శిక్షణలో స్వయంగా కలెక్టర్ పాల్గొన్నారు. ఆ రోజు సుమారు 59 మంది పీవోలు, ఏపీవోలు గైర్హాజర య్యారు. అదేసమయంలో శిక్షణకు జీఆర్ఆర్ డివిజన్-2లోని ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఇంజనీర్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న మోతే రామారావు మద్యం తాగి రావడాన్ని ఎన్నికల అధికారి గుర్తించారు. శిక్షణలో తడబాటు పడుతుండ టంతో దినేష్‌కుమార్ సీరియస్‌గా పరిగణించి విచారణకు ఆదే శించారు. ఆ విచారణలో మద్యం తాగి పాల్గొన్నట్లు నిర్ధారించి సస్పెండ్ చేశారు. మరోవైపు జిల్లాలోని వివిధ నియోజకవ ర్గాల్లో జరిగిన శిక్షణలో సుమారు 70మంది పీవోలు, ఏపీవోలు గైర్హాజరైనట్లు గుర్తించారు. అలా శిక్షణకు మొత్తమ్మీద 129మంది గైర్హాజరు అయినట్లు నిర్ధారించారు. వీరికి సంజా యిషీ నోటీసులు ఇస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

రిటర్నింగ్ అధికారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

గిద్దలూరు టౌన్, ఏప్రిల్ 9 : ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వైసీపీకి స్థానిక రిటర్నింగ్ అధికారి అనుకూలంగా పనిచేస్తున్నారని బీజేపీ కిసాన్‌మోర్చ రాష్ట్ర నేత పిడతల రమేష్‌కుమార్‌రెడ్డి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇటీవల అర్ధవీడులో వైసీపీ అభ్యర్థి నాగార్జునరెడ్డి మసీదులో వైసీపీ కండువాలు వేసుకొని ప్రచారం చేసి దువా నిర్వహిం చారు. పత్రికల్లో కథనాలు వచ్చినా ఆర్వో చర్యలు తీసుకోలేదన్నారు. దేవాలయం, మసీదులలో పార్టీల సమావేశం ఏర్పాటుపై తమ ఫిర్యాదునూ పట్టించుకోలేదని తెలిపారు. అలాగే పరమేశ్వర్‌నగర్‌లో టీడీపీ నేత హత్యకు సంబంధించి బలమైన ఫిర్యాదులు ఉన్నప్పటికీ కేసును పక్కదోవ పట్టించారన్నారు.

పండుగ పూట విషాదం

రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి

వివాహిత పిల్లలతో అత్తింటికి వెలుతుండగా ప్రమాదం

అదుపుతప్పి మూలమలుపులో ఉన్న గోతిలో పడిన స్కూటీ

తల్లికి గాయాలు, కొడుకుకు తప్పిన ప్రమాదం

మృత్యుకుహరంగా మారిన గొయ్యి


మరణించిన యశస్వినిలక్ష్మి


గోతిలో పడిన ద్విచక్రవాహనం

కొండపి, ఏప్రిల్ 9 : పండుగ పూట ఓ పేదకుటుంబంలో విషాదం నెలకొంది. పుట్టింటి నుంచి మెట్టినింటికి ఇద్దరు పిల్లలతో స్కూటీపై వెళ్తున్న ఓ వివాహిత ప్రమాదబారినపడ్డారు. రోడ్డుమూలమలుపులో ఉన్న గోతిలో పడడంతో కుమార్తె అక్కడికక్కడే చనిపోయింది. ఈ సంఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే... గోగినేని శాంతి తన ఇద్దరు పిల్లలను తీసుకుని పుటిల్లు అయిన కందుకూరు సమీపంలోని కొండముడుసుపాలెం నుంచి గోగినేనివారిపాలెంలో ఉన్న అత్తింటికి తన ద్విచక్రవాహనంపై బయలుదేరింది. మార్గమధ్యలో కట్టుబడివారిపాలెం-వెన్నూరు మధ్య మూలమలుపు వద్ద ఎదురుగా ఉన్న గోతిలోకి బైక్ దూసుకెళ్లడంతో శాంతితోసహా ఇద్దరు పిల్లలు పల్టీ కొట్టారు. వీరిలో కూతురు యశస్విని లక్ష్మి(9) ఘటనాస్థలంలోనే మరణించగా, కొడుకు దేవాన్ష్‌కు దెబ్బలు తగిలాయి. అపస్మారక స్థితిలో ఉన్న తల్లిని, ఉలుకూపలుకూ లేక పడి ఉన్న అక్కను చూసి ఆ బాబు పెద్దగా ఏడుస్తుండగా దారినపోయే వారు గుర్తించారు. గోతి నుంచి బయటకు తీసుకొచ్చారు. వెంటనే 108 వాహనానికి సమాచారం అందించారు. వారు బాధితులను ఒంగోలు ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లారు. మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. గోగినేనివారిపాలెంలో ఉన్న భర్త సురేష్ ప్రమాదం విషయం తెలుసుకుని ఆగమేఘాల మీద అక్కడకు వచ్చాడు. ఆ సంఘటన చూసి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. సురేష్, శాంతి ఇరువురు కొండపిలో ఫ్రూట్ జ్యూస్ షాపు నడుపుతున్నారు. ఉగాది పండుగపూట చిన్నారి మృతి ఆ కుటుంబంలో శోకాన్ని మిగిల్చింది. గతంలోనూ అక్కడ పలు ప్రమాదాలు జరిగాయని కట్టుబడివారిపాలెం వాసులు తెలిపారు. ఆ గోతిలో పడి జరిగిన ప్రమాదాల్లో నలుగురు మరణించారని చెప్పారు. ఆర్అండ్‌బీ అధికారులకు మలుపు వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని చెప్పినా పట్టించుకోలేదని విమర్శిస్తున్నారు.


వాసవీక్లబ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉగాది సంబరాల్లో కేక్ కట్ చేస్తున్న దామచర్ల జనార్దన్, ఎంపీ మాగుంట, రాఘవరెడ్డి


వాసవీక్లబ్స్ ఏర్పాటు చేసిన ఉగాది వేడుకల్లో పాల్గొన్న హైపర్ ఆది, జబర్దస్త్ నటులతో ఎంపీ మాగుంట, రాఘవరెడ్డి


లాయర్‌పేట సాయిబాబా మందిరంలో ప్రత్యేక అలంకరణ

ఘనంగా తెలుగు సంవత్సరాది

- ఉత్సాహంగా ఉగాది వేడుకలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- పలుచోట్ల పంచాంగ శ్రవణాలు
- అలరించిన సంగీత విభావరి

ఒంగోలు(కల్చరల్), ఏప్రిల్ 9 : తెలుగువారి తొలి పండుగ క్రోధి నామ ఉగాదిని ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు చోట్ల పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనాలు జరిగాయి.

మున్సిపల్ హైస్కూల్‌లులో..


దామచర్లను ఆశీర్వదిస్తున్న అర్చకుడు

స్థానిక 12వ డివిజన్ మున్సిపల్ హైస్కూల్‌లులో ఏర్పాటు చేసిన ఉగాది వేడుకల్లో ఒంగోలు నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దన్, బీజేపీ నేత యోగయ్యయాదవ్‌లు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వేదపండితులు వారికి ఆశీర్వచనాన్ని అందజేశారు.

బ్రాహ్మణ సేవాసమితి భవనంలో..

స్థానిక రంగారాయుడు చెరువు దగ్గర ఉన్న బ్రాహ్మణ సేవాసమితి భవనంలో సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉగాది వేడుకల్లో ప్రముఖ వేదపండితులు నేలభొట్ల సదాశివ శాస్త్రిచే పంచాంగ పఠనం జరిగింది. అనంతరం పలువురు వృద్ధ దంపతులకు సమితి కార్యవర్గం ఘనంగా సన్మానం నిర్వహించారు. సేవాసమితి అధ్యక్షులు సీవీఎల్. సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు మహంకాళి వెంకట శేషయ్య, కార్యదర్శి గంజాం శ్రీరంగనాథ్‌ప్రసాద్, కార్యవర్గ సభ్యులు సముద్రాల భీమశంకరశాస్త్రి, షైనంపాటి సాయికుమార్, బ్రాహ్మణులు పాల్గొన్నారు.

వాసవీక్లబ్స్ ఆధ్వర్యంలో..

నగరంలోని డి6 ఎక్సోటికా మైదానంలో వాసవీక్లబ్స్ ఆధ్వర్యంలో భారీస్థాయిలో ఉగాది వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆయన తనయుడు రాఘవరెడ్డి, ఒంగోలు నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దన్, నాగసత్యలత దంపతులు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సినీ గాయకులు శ్రీకృష్ణ, గీతామాధురి బృందం ఆలపించిన సినీగీతాలు, జబర్దస్త్ నటీనటులు హైపర్ ఆది బృందం ప్రదర్శించిన హాస్య సన్నివేశాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఐఈటీ అధికారి కనమర్లపూడి హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో క్లబ్స్ నాయకులు గుర్రం రంగనాథ్, మువ్వల నాగరాజు, కనమర్లపూడి వాసవి ప్రియదర్శిని, నల్లమల్లి బదరీ నారాయణ, తంగుటూరి రంగస్వామి, చీదెళ్ల పవన్‌కుమార్, చలువాది కవితా రాణి, ఏల్చూరి నగేష్ గుప్తా, బియ్యపు సంపత్‌కుమార్, అమరా సత్యనారాయణ, కంకిమళ్ల శ్రీనివాసరావు, దర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాంగాల పంపిణీ

బ్రాహ్మణ సేవా సంక్షేమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రముఖ పురోహితులు దుర్గాప్రసాద్ సౌజన్యంతో 30మంది పురోహితులకు క్రోధినామ గంటల పంచాంగాలు, యజ్ఞోపవీతాల పంపిణీ జరిగింది. స్థానిక అయ్యప్పస్వామి గుడి దగ్గర ఉన్న ట్రస్ట్ కార్యాలయంలో మేనేజింగ్ ట్రస్టీ రామరాజు మ


పంచాంగాలను పంపిణీ చేస్తున్న ట్రస్టు సభ్యులు

ల్లికార్జునశర్మ మాట్లాడుతూ పురోహితులకు నిత్యం ఉపయోగపడేలా పంచాంగాల పంపిణీ ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అడ్మిన్ ట్రస్టీ శివదేవుని మురళీధర శర్మ, ఫైనాన్స్ ట్రస్టీ లంకా ప్రసన్నకుమార్‌శర్మ , కూరపాటి ప్రసాదశర్మ, ఈమని శ్రీనివాసమూర్తి, దూపాటి రఘురామశర్మ, ఆలూరు రామారావు, సూరపరాజు రాము శర్మ, శంకరమంచి శ్రీధరశర్మ, గొల్లపూడి శాస్త్రి, పి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి దేవస్థానంలో..

స్థానిక ఐశ్వర్యనగర్ శ్రీఅయ్యప్పస్వామి దేవస్థానంలో ప్రధాన అర్చకులు పరాంకుశం కేశవాచార్యులుచే పంచాం


పంచాంగ పఠనం చేస్తున్న అర్చకులు

గ పఠన కార్యక్రమం జరిగింది. వంశపారంపర్య ట్రస్టీలు నల్లమల్లి వెంకటేశ్వర్లు తదితరులు హాజరై ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

శ్రీగిరిలో..

స్థానిక శ్రీగిరి శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో సైతం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేదపండితులు మఠంపల్లి దక్షిణామూర్తి పంచాంగ పఠనం చేయగా స్వామివారికి అష్టదళ పాదపద్మార్చన మొదలైన విశేష కార్యక్రమాలు జరిగాయి. దేవస్థాన పాలకమండలి ఛైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి, ఆలూరు జ్వాలా రామారావు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

బ్రాహ్మణ వృద్ధాశ్రమంలో..

స్థానిక రాజీవ్‌నగర్ బ్రాహ్మణ వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అగస్త్యరాజు శివసుబ్రహ్మణ్యంచే పంచాంగ పఠనం నిర్వహించారు. ఆశ్రమ కార్యదర్శి దేనువకొండ వెంకట సుబ్బారావు, కోశాధికారి తొండపి మల్లిణాథ్శ, సభ్యులు ఆలూరి రామారావు, కరవది వెంకట్రావు, రవికాంత్ తదితరులు పాల్గొని శివసుబ్రహ్మణ్యంను ఘనంగా సత్కరించారు.

హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో..

తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీకోదండరామస్వామి దేవస్థానం, పెండ్యాల వారి సత్రంలలో ఘనంగా ఉగాది వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జానపాటి జయ రామకృష్ణచే పంచాంగ పఠనం జరిగింది. దేశ, రాష్ట్ర కాలమాన పరిస్థితులు, రాశి ఫలాలను ఆయన వివరించారు. అనంతరం మహిళలచే సామూహిక విష్ణుసహస్రనామ పారాయణ జరిగింది. కమిటీ సభ్యులు ఐనాల శోభాదేవి, కె.శ్రీలక్ష్మి, జిల్లా రంగయ్య, శివప్రసాద్, హెచ్‌డీపీపీ ప్రోగ్రాం అసిస్టెంట్ రావనూతల రామకృష్ణ పాల్గొన్నారు.

బీఎంఆర్ కళ్యాణమండపంలో..

కేశవస్వామిపేటలోని శ్రీప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో బీఎంఆర్ కళ్యాణమండపంలో మంగళవారం సాయంత్రం ఉగాది వేడుకలు, పురస్కార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులచే నృత్యప్రదర్శన, పంచాంగ శ్రవణం, ఉగాది ప్రతిభా పురస్కారాలను పంపిణీ చేశారు. దేవస్థాన పాలక మండలి ఛైర్మన్ ఈదుపల్లి గురునాథరావు, ఈవో డి.రజనీ కుమారి, సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

తదియారాధన సంఘం ఆధ్వర్యంలో..

స్థానిక అమలనాథుని వారి వీధి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో సైతం అమ్మవారి తదియారాధన సంఘం ఆధ్వర్యంలో ఉగాది సందర్భంగా ప్రత్యేక పూజలు, పంచాంగ శ్రవణం కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. శ్రీ వాసవి భజనకోలాట మండలి సభ్యులు ప్రదర్శించిన కోలాట ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.

అదేవిధంగా నగరంలోని లాయర్‌పేట సాయిబాబా మందిరం, మంగమూరు రోడ్డు శ్రీఅచలానంద ఆశ్రమం, చిట్టి ఆంజనేయస్వామి దేవస్థానం గడియారం వారివీధి శ్రీకోదండరామస్వామి దేవస్థానం, రామ్‌నగర్ శ్రీఆంజనేయ స్వామిదేవస్థానం మొదలైన పలు ఆలయాలలో సైతం ఉగాది సందర్భంగా ప్రత్యేక పూజలు, పంచాంగ శ్రవణ కార్యక్రమాలు జరిగాయి.

అపెక్స్‌లో...

ఒంగోలు(విద్య): స్థానిక సుజాతనగర్‌లోని అపెక్స్ హైస్కూలులో మంగళవారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కె.శివకో


వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, కరస్పాండెంట్

టిరెడ్డి మాట్లాడుతూ తెలుగువారందరికీ జీవితాల్లో ఉగాది వెలుగులు నింపాలని అభిలాషించారు. విద్యార్థులు క్రోధి నామ సంవత్సర ఉగాది సంబరాల్లో స్వయంగా తయారు చేసిన ఉగాది పచ్చడి, పిండివంటలు సేవించారు.

రాచవారిపాలెంలో..

మద్దిపాడు: ఉగాది సందర్భంగా రాచవారిపాలెం శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం సంతనూతలపాడు నియోజకవర్గం టీడీపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి బీ.ఎస్.విజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు హనుమాన్ ఆచారి ఆయనను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పంచాంగ శ్రవణం జరిగింది, కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు, రాష్ట్ర సెక్రటరీ అడకా స్వాములు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నున్న బాలసుబ్రహ్మణ్యం, ఆర్‌ఎం వెంకటేశ్వర్లు, రావి ఉమామహేశ్వరరావు, బీజేపీ మండల అధ్యక్షుడు సీహెచ్.వెంకటరమణ, రావి శ్రీనివాసరావు, స్వ


బీఎస్‌కు స్వాగతం పలుకుతున్న అర్చకుడు, నాయకులు

యంపు శ్రీనివాసరావు, నాయకులు మండవ గోపీనాథ్, దేవబత్తిని ప్రసాద్, చింతల శ్రీనివాసరావు, నాగన్నపాలెం సర్పంచ్ కాకర్ల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హరిహరక్షేత్రంలో..

చీమకుర్తి : తెలుగు సంవత్సారాది క్రోధినామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను మంగళవారం వాడవాడల ఘనంగా నిర్వహించారు. పలు ఆలయాల్లో పంచాంగ శ్రవణం గావించారు. చీమకుర్తి పట్టణంలోని హరిహరక్షేత్రం


పూజలలో చేస్తున్న శిద్దా రాఘవరావు

లో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు విశేషపూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి పూజాది కార్యక్రమాలు జరిపారు.

దేవాలయాలు కిటకిట

టంగుటూరు: ఉగాది పర్వదినం సందర్భంగా మంగళవారం మండలంలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు ప్రత్యేకించి మహిళా భక్తులు దేవాలయా


టంగుటూరు పోలేరమ్మ గుడిలో భక్తుల ప్రత్యేక పూజలు

లకు వెళ్లి దేవునికి ప్రసాదాలు, పండ్లు, పలహారాలు సమర్పించారు. టంగుటూరులోని పోలేరమ్మ గుడిలో భక్తులకు పెద్దఎత్తున ప్రసాదాలు పంచిపెట్టారు. అలాగే శివాలయంలో భక్తుల ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం పంచాగ శ్రవణం జరిగింది. వల్లూరమ్మ దేవస్థానంలో ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.


ఒంగోలు నగరం నిర్మలానగర్‌లో స్వామివారి కల్యాణం




అచలానంద ఆశ్రమంలో పంచాంగ శ్రవణం, పూజలలో పాల్గొన్న భక్తులు


ద్వారకానగర్‌లోని హనుమాన్ ఆలయంలో భక్తుల పూజలు

సంస్కృతి, సంప్రదాయాకు ప్రతీక ఉగాది

- జేసీ గోపాలకృష్ణ

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 9: తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఉగాది పండుగ అని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ పేర్కొన్నారు. శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జేసీకి ముందుగా వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేదపండితులు మఠంపల్లి దక్షిణామూర్తి పంచాంగ పఠనం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జేసీ గోపాలకృష్ణ మాట్లాడుతూ వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా లక్కవరం శ్రీప్రసన చెన్నకేశవస్వామి ఆలయంలో అర్చకునిగా పనిచేస్తున్న నడింపల్లి సాంబసదాప్రసాదరావు, కాకుటూరివారిపాలెంలో


అర్చకుడిని సత్కరిస్తున్న జేసీ గోపాలకృష్ణ, అధికారులు

శ్రీకోదండరామ ఆలయంలో అర్చకునిగా పనిచేస్తున్న పరాంకుశం సత్యనారాయణాచార్యులు, ఒంగోలులోని కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ అర్చకుడు పిన్నెల్లి చంద్రశేఖర్‌శర్మలను దేవదాయశాఖ తరుపున సత్కరించి ఒక్కొక్కరికి రూ.10116, నూతన వస్త్రాలను బహూకరించారు. అనంతరం కవిసమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ విద్యాధికారి సామా సుబ్బారావు, దేవదాయ శాఖ అధికారి కె.జనార్దన్‌రెడ్డి, ఆర్డీవో సుబ్బారెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా జాళ్లపాలెం తిరునాళ్ల

కొండపి, ఏప్రిల్ 9 : మండలంలోని జాళ్లపాలెం గ్రామంలో వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ల మంగళవారం వైభవంగా జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామిని వేకువ జామునుంచి దర్శించుకుని తలనీలాలు సమర్పించి, పొంగళ్లు పెట్టి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఆవరణలో భక్తుల రద్దీన సీఐ పాండురంగారావు ఆధ్వర్యంలో పోలీసులు నియంత్రించారు. స్వామిని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, రాష్ట్రమంత్రి ఆదిమూలపు సురేష్ దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఏడాది ఎన్నికల కారణంగా ప్రభలు ఏర్పాటు చేయలేదు. స్వామికి మొక్కుకున్న భక్తులు చిన్నచిన్న ప్రభలను ట్రాక్టర్‌లపై ఊరేగింపుగా తీసుకువచ్చి మఠం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. తిరునాళ్ల సందర్భంగా పలు కులసంఘాల వారు అన్నదానం చేశారు. పలువురు దాతలు పులిహోర, మజ్జిగ, చల్లని తాగునీరు అందించారు.


భక్తులతో నిండిపోయిన బ్రహ్మేంద్రస్వామి మఠం ప్రాంగణం

అవీ..ఇవీ..

పాలిసెట్‌కు ఉచిత శిక్షణ

ఒంగోలు(విద్య), ఏప్రిల్ 9: 2024-25 విద్యాసంవత్సరంలో పాలిటెక్నిక్ డిప్లమో కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహిస్తున్న పాలిసెట్-24కు హాజరవుతున్న విద్యార్థులకు ఒంగోలులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ శివప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు ఇప్పటికే 200 మంది విద్యార్థులకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణకు హాజరవుతున్న విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్‌ను అందిస్తున్నట్లు తెలిపారు ఆసక్తిగల విద్యార్థులు బుధవారం నుంచి శిక్షణకు హాజరుకావచ్చన్నారు. పాలిసెట్ ప్రవేశపరీక్ష ఈనెల 27న జరుగుతుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేడు టీడీపీ ఎస్సీసెల్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

కొండపి, ఏప్రిల్ 9 : టీడీపీ ఆధ్వర్యంలో కొండపి నియోజకవర్గ మాదిగల ఆత్మీయ సమ్మేళనం బుధవారం సాయంత్రం జరుగుమల్లి మండలంలోని వావిలేటిపాడు గ్రామంలో జరుగుతుందని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఐనంపూడి రమేష్ తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి పదివేల మంది మాదిగలతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఉంటుందని, తొలుత గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండపి ఎమ్మెల్యే, టీడీపీ కూటమని అభ్యర్థి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దామచర్ల సత్య తదితరులు పాల్గొంటారని తెలిపారు. మాదిగలంతా కార్యక్రమానికి హాజరవ్వాలని కోరారు.

జరుగుమల్లి మండలంలోని వావిలేటిపాడు గ్రామంలో బుధవారం నిర్వహించనున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రవమానికి మాదిగలు తరలిరావాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐనంపూడి రమేష్ తెలిపారు.

ఉగాది సత్కారం ప్రదానం

నాగులుప్పలపాడు, ఏప్రిల్ 9 : ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఉగాది వేడుకల్లో ఒమ్మెవరం మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు, కవయిత్రి కన్నమర్లపూడి సావిత్రిని ఉగాది పురస్కారంతో జేసీ గోపాలకృష్ణ, డీఈవో సామ సుబ్బారావు శాలువాతో సత్కరించారు. ఉగాది పురస్కారాన్ని అందజేశారు.



సావిత్రికి ఉగాది పురస్కారం అందిస్తున్న జేసీ గోపాలకృష్ణ

రంజాన్ తోఫా పంపిణి

ఒంగోలు(కల్చరల్), ఏప్రిల్ 9 : రంజాన్ మాసం సందర్భంగా ఒంగోలులోని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఆవరణలో మంగళవారం 150 పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ జరిగింది. ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ చాపల వంశీకృష్ణ, డాక్టర్ శాంతకుమారి రంజాన్ పండుగకు కావాల్సిన బియ్యం, పంచదార, గోధుమపిండి, ఖర్జూరం, కొబ్బరి, నూనె మొదలైన 12 రకాల వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముస్లిం హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్, నబీ కరీముల్లా, నజీర్ అహ్మద్, ఆషిక్, అర్షద్, మషూద్ జానీ తదితరులు పాల్గొన్నారు.


తోఫా పంపిణీ చేస్తున్న డాక్టర్ వంశీకృష్ణ

వైసీపీతోనే బీసీలకు సమన్యాయం : మంత్రి

మద్దిపాడు, ఏప్రిల్ 9: వైసీపీతోనే బీసీలకు సమన్యాయం జరుగుతుందని సంతనూతలపాడు ఆ పార్టీ అభ్యర్థి, మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున పేర్కొన్నారు. వెల్లంపల్లి ఆవాస్‌లో బీసీల గర్జన సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో బీసీలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు జరిగినట్లు తెలిపారు. బీసీలు అండగా ఉండి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మండవ అప్పారావు, ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, మోరబోయిన సంజీవరావు, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ


మంత్రి సురేష్ వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సై శ్రీరామ్

సింగరాయకొండ, ఏప్రిల్ 9 : మూలగుంటపాడు పంచాయతీ పరిధి వెంకటేశ్వరకాలనీ ఎదురుగా ఉన్న సింగరాయకొండ ప్రధాన రహదారిపై మంగళవారం బీఎస్‌ఎఫ్ సిబ్బందితో కలిసి ఎస్సై టి.శ్రీరామ్ ఆకస్మికంగా పలు వాహనాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈక్రమంలో రోడ్డుపై వెళ్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్ వాహనాన్ని కూడా ఎస్సై తనిఖీ చేశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్తున్న వారు సరైన ఆధారాలు చూపాలన్నారు. అక్రమంగా మద్యం, నగదు తరలించినట్లయితే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

వైభవంగా వరాహ లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

సింగరాయకొండ, ఏప్రిల్ 9 : దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధిగాంచిన పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని వరాహ లక్ష్మీనరసింహస్వామి, యోగానంద లక్ష్మీనరసింహస్వామి, స్వయంభు ఆంజనేయుడిని ప్రత్యేక పూలతో సుందరంగా అలంకరించారు. శ్రీదేవి, భూదేవి సమేత వరాహ లక్ష్మీనరసింహస్వామికి శాస్త్రోక్తంగా కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. వేలమూరి ప్రభాకర్ పంచాంగ శ్రావణం చేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ ఛైర్మన్ పామర్తి మాధవరావు, ఈవో పి.కృష్ణవేణి, సిబ్బంది పాల్గొన్నారు.


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భక్తిశ్రద్ధలతో పోలేరమ్మ ఉత్సవాలు

నాగులుప్పలపాడు, ఏప్రిల్ 9 : మండలంలో తెలుగు సంవత్సరాదైన ఉగాది పర్వదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పలు దేవస్థానాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పుగుండూరులో ప్రతి ఏడాదిలాగే ఉగాది వేడుకల్లో భాగంగా ఉత్తర బజార్ నుంచి ఎద్దుల బండిపై విద్యుత్ ప్రభతో పోలేరమ్మ ఉత్సవాల్లో భాగంగా గ్రామోత్సవం చేశారు. అనంతరం పోలేరమ్మ దేవాలయం వద్దకు చేరుకొని పొంగళ్ళు సమర్పించారు. గ్రామంలో వేణుగోపాలస్వామి, ఆళ్వారాజుల దేవస్థానంలో పూజారి దివి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో వేదపండితుల సమక్షంలో పంచాగశ్రవణం జరిగింది. ఈవో మినిశెట్టి శ్రీనివాసరావు పర్యవేక్షించారు. చదలవాడ శ్రీరఘునాయక దేవస్థానంలో ఈవో అనిల్ ఆధ్వర్యంలో వేదపండితులు పంచాగ శ్రవణ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.


ప్రభను ఊరేగిస్తున్న గ్రామస్థులు

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పంచాంగశ్రవణం

మద్దిపాడు, ఏప్రిల్ 9: ఉగాది సందర్భంగా మల్లవరం శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు నారాయణ వెంకటాచార్యులు, నారాయణ రవికుమార్ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం ఉగాది పచ్చడిని భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి దామా నాగేశ్వరరావు, ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ నారా నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ నారా విజయలక్ష్మి, భక్తులు పాల్గొన్నారు.

చీరాలలో సమదూరం డ్రామా!

ఆమంచి మాటలతో విస్తుబోయిన టీడీపీ శ్రేణులు

చీరాలలో వేడెక్కిన రాజకీయం

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

అధికార వైసీపీకి రాజీనామా చేసిన చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి ఎట్టకేలకు కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఆ పార్టీ తరఫున పోటీ చేయబోతున్నట్లు వెల్లడించారు. అంతవరకు అందరూ ఊహించిందే అయినప్పటికీ టీడీపీ, వైసీపీలు తనకు సమదూరం అన్నట్లుగా మాట్లాడటం అలాంటి వర్గాల్లో చర్చనీయాంశమైంది. అంతకు మించి ఆయన టీడీపీలో ఉన్న సమయంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తు చేసుకోవటం మరింత చర్చనీయాంశంగా మారింది. ఈ అంశాలు విన్న టీడీపీ శ్రేణులు అయితే విస్తుబోతూ ఆమంచి వైసీపీలో చేరేటప్పుడు, ఆ తర్వాత టీడీపీపైన, బాబుపైన చేసిన విమర్శలను ఆ పార్టీ వర్గీయులపై వేధింపుల తీరును గుర్తుచేసుకుంటున్నారు. కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే అయిన ఆమంచి 2014లో రాష్ట్ర విభజన నేపథ్యంలో ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఆ ఎన్నికల్లో టీడీపీ, వైసీపీకి వ్యతిరేకంగా గెలుపొందిన ఆమంచి అనంతరం టీడీపీలో చేరారు. ఆయన టీడీపీలో చేరే విషయంలో అనేక మందితో బాబుకు సిఫార్సు చేయించుకున్నట్లు వినికిడి. టీడీపీలో చేరిన తర్వాత చంద్రబాబు ఆయనకు అమితమైన ప్రాధాన్యత ఇచ్చారు. అయితే 2019 ఎన్నికలకు ముందు ఆకస్మికంగా వైసీపీలో చేరిపోయారు. 2014లో ఆమంచి అంటే ససేమిరా అన్న జగన్ 2019లో పార్టీలో చేర్చుకోవటం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ గాలి వీచినా చీరాలలో టీడీపీ అభ్యర్థి బలరాం చేతిలో ఆయన ఓడిపోయారు. ఏడాది తర్వాత బలరాం వైసీపీ ప్రభుత్వానికి మద్దతు ప్రకటించి ఆయన కుమారుడిని పార్టీలో చేర్చారు. అయినా జగన్ ఆమంచిని విస్మరించకుండా పర్చూరు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. కొద్దిరోజుల క్రితం ఆయన పర్చూరులో పోటీ చేయలేనని జగన్‌కు చెప్పి ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేశారు. తాజాగా కాంగ్రెస్‌లో చేరబోతున్నట్లు ఆ పార్టీ తరఫున చీరాల నుంచి పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్‌లో చేరటం, పోటీ చేయటం పూర్తిగా రాజకీయంగా ఆయన తీసుకున్న వ్యక్తిగత నిర్ణయం. ప్రస్తుతం రాజకీయ నాయకులు పార్టీ మారటం సాధారణమైపోయింది. అయితే ఆమంచి ఇదే తరుణంలో టీడీపీలో ఉండగా బాబు ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తుచేసుకొని గొప్పగా చెప్పుకున్నారు. జగన్ కూడా తగిన గుర్తింపు ఇచ్చాడని చెప్పుకుంటున్నారు. అయితే రెండు పార్టీలకు సమదూరమని చెబుతున్నారు. రెండు పార్టీల పైన, అధి నాయకులపైన గాని పల్లెత్తిమాట అనలేదు. ఇదే టీడీపీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. టీడీపీ నుంచి వైసీపీలో చేరిన సమయంలో ఆయన టీడీపీపై దుమ్మెత్తి పోశారు. బాబును అనరాని మాటలు అన్నారు. టీడీపీకి మద్దతుగా ఉన్నారంటూ కొన్ని ప్రతికలు, చానళ్లపై విషంకక్కారు. ఆ తర్వాత కొన్ని సందర్భాల్లో బాబు సామాజికవర్గంపై తీవ్ర పదజాలంతో విమర్శలు చేశారు. మరోవైపు తాను పర్చూరు వైసీపీ ఇన్‌చార్జిగా వెళ్లినా చివర్లో చీరాల టికెట్ కావాలని జగన్‌ను కోరినట్లు వెల్లడైంది. తాను కాకపోయినా చీరాలలో బీసీ అభ్యర్థికి టికెట్ ఇవ్వాలని కోరినట్లుగా ఆయన వర్గీయులు బహిరంగంగానే చెప్పారు. అయితే ప్రస్తుతం ఆమంచి వైసీపీపైగాని జగన్‌పై గాని ఒక్క విమర్శ చేయలేదు. జగన్ తనకు న్యాయం చేశాడే తప్పా అన్యాయం చేయలేదని చెబుతున్నారు. అంతకు మించి వైసీపీ అణచివేత విధానాలను ప్రస్తావించలేదు. దీంతో ఈ అంశాలే అన్నీ రంగాల్లో చర్చనీయాంశమైంది. పైగా టీడీపీ శ్రేణులు గతంలో ఆమంచి చేసిన విమర్శలు గుర్తుచేసుకొని ఇదే కదా ఓట్ల రాజకీయం అంటే అని వ్యాఖ్యానాలు చేస్తున్నారు.

ఘనంగా ఉగాది కవి సమ్మేళనం



కవులను సత్కరిస్తున్న నిర్వాహకులు

ఒంగోలు(కల్చరల్), ఏప్రిల్ 9 : ఉగాది పండుగ సందర్భంగా ఎర్రన సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉగాది కవిసమ్మేళనం విశేషంగా ఆకట్టుకుంది. పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు మైనంపాటి సాయికుమార్ అధ్యక్షతన స్థానిక ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఎర్రన విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగరానికి చెందిన పలువురు ప్రముఖ కవులు పాల్గొన్నారు. ముందుగా వారు ఎర్రన విగ్రహానికి పుష్పాభిషేకం చేశారు. అనంతరం సాయికుమార్ మాట్లాడుతూ ఉగాది తెలుగు వారికి అతి ముఖ్యమైన పండుగని, ఈ పండుగ నుంచే నూతన సంవత్సరం ప్రారంభమవుతుందని చెప్పారు. తెలుగువారు గర్వించదగిన మహాకవి ఎర్రనామాత్యుడు అని పేర్కొన్నారు. ప్రరసం అధ్యక్షుడు పొన్నూరు వెంకటశ్రీనివాసులు మాట్లాడుతూ కవిత్రయంలో ఒకరైన ఎర్రన మన జిల్లా వాసి కావటం మనకెంతో గర్వకారణమని, ఆయన స్ఫూర్తితో ప్రతి రచయిత పనిచేయాలన్నారు. అనంతరం సాహితీవేత్తలు నెమ్మాని సీతారామమూర్తి, మాగంటి శ్రీనివాసమూర్తి, పొన్నూరి వెంకటశ్రీనివాసులు, షేక్ మహబూబ్ జాన్, పింగళి పూర్ణచంద్రరావు, ఓరుగంటి ప్రసాద్, పింగళి రామ్మోహనరావు, శ్రీనివాసరావు, బీవీఎస్.రామాచార్యులు, పతకమూరి ఆంజనేయులు, సూరపరాజు రామశర్మ, గర్నెపూడి వీరాంజనేయ ప్రసాద్, నెమ్మాని హరిప్రియాదేవి తదితరులను పరిషత్ అధ్యక్షుడు సాయికుమార్ ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రముఖ కవి ఎజ్రాశాస్త్రి రచించిన గంగజాతర నవలను ప్రరసం అధ్యక్షుడు పొన్నూరు వెంకటశ్రీనివాసులు ఆవిష్కరించారు.

ఉచిత వైద్య శిబిరం

కొండపి, ఏప్రిల్ 9 : ఉగాది పండుగ సందర్భంగా జాళ్లపాలెంలో భక్తుల సౌకర్యార్థం ఒంగోలు శ్రీరామ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరం బుధవారం ఉదయం వరకు కొనసాగుతుందని వైద్యశాల డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలిపారు. భక్తులకు ఉచితంగా ఈసీజీ పరీక్షలు, బీపీ పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేస్తున్నామని చెప్పారు.

నేడు విజయవాడ-హుబ్లీ ప్రత్యేక రైలు

మార్కాపురం రూరల్, ఏప్రిల్ 9: శ్రీశైలం దేవస్థానానికి కాలినడకన వచ్చిన కన్నడ భక్తుల సౌకర్యార్థం విజయవాడ నుంచి హుబ్లీకి ప్రత్యేక రైలును ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 10న మధ్యాహ్నం 2.30గంటలకు విజయవాడలో బయలుదేరి సాయంత్రం 6.45గంటలకు గిద్దలూరు చేరుకుం టుందన్నారు. మరుసటి రోజు ఉదయం 7.10గంటలకు హుబ్లీ చేరుకుంటుందని తెలిపారు. ఈ ప్రత్యేక రైలును శ్రీశైలం దేవస్థానానికి వెళ్లి తిరిగి వచ్చే భక్తులకు ప్రయాణ సౌకర్యార్థం ఏర్పాటు చేసినట్లు చీఫ్ కమర్షియల్ మేనేజర్ లక్ష్మీనారాయణ తెలిపారు.

రైల్వే స్టేషన్‌లో భోజన వసతి ఏర్పాటు

మార్కాపురం రైల్వే స్టేషన్‌లో శ్రీశైలం దర్శనానికి వచ్చిన కన్నడ భక్తుల కోసం బుధవారం ఉదయం నుంచి ఉచిత భోజన వసతిని మిత్ర బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు మాలకొండ నరసింహారావు తెలిపారు. ఈ సౌకర్యాన్ని శ్రీశైలం దేవస్థానానికి వచ్చిన కన్నడ భక్తులు ఉపయోగించుకోవాలని కోరారు.

భవిష్యత్ బాగు కోసం బాబు సీఎం కావాలి

విజ్ఞులైన ఓటర్లు వాస్తవాలు గుర్తించాలి • టీడీపీ కూటమి ఒంగోలు అభ్యర్థి దామచర్ల పిలుపు





సమావేశంలో మాట్లాడుతున్న దామచర్ల జనార్ధన్, పార్టీలో చేరిన రవిచంద్రను ఆహ్వానిస్తున్న దామచర్ల

ఒంగోలు(కార్పొరేషన్), ఏప్రిల్ 9 : ఐదేళ్ల వైసీపీ సైకో పాలనలో ప్రజలు అన్ని విధాలుగా నష్టపోయారని, భవిష్యత్ బాగు కోసం చంద్రబాబు సీఎం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీడీపీ కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధన్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 37 డివిజన్‌లో టీడీపీ డివిజన్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దామచర్ల మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత యువత భవిష్యత్ అంధకారమైందన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడంతో ఉద్యోగాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఉద్యోగ, వ్యాపారులు, మహిళలు, ప్రజలు అన్ని రకాలుగా ఇబ్బందులు పడ్డారన్నారు. ఆర్టీసీ నుంచి కరెంట్ చార్జీల వరకు ఇష్టారాజ్యంగా పెంచేసి ప్రజల నెత్తిన ఆర్థిక భారాలు మోపారన్నారు. దుర్మార్గపు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మాటలకు మోసపోవద్దని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్ కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పాడ్డాయని, సైకో జగన్‌ను శాశ్వతంగా సాగనంపడానికి కూటమి చేసే పోరాటంలో ప్రజలు అండగా నిలవాలని కోరారు. ప్రజలు టీడీపీ కూటమి తరుఫున పోటీ చేస్తున్న తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడి సీనియర్ అనే చెప్పుకునే ఒంగోలు వైసీపీ ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏమీ లేదన్నారు. ఎన్నిసార్లు ప్రజలు గెలిపించినా ప్రగతి మాత్రం పట్టని వైసీపీకి ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. విజ్ఞులైన ఓటర్లు వాస్తవాలను గుర్తించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి ఎమ్మెల్యేగా మరోసారి తనను గెలిపించాలని, నియోజకవర్గ అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మేడికొండ మోహన్‌రావు, మంత్రి శ్రీనివాసరావు, మలగా రమేష్, కప్పరపు శ్రీనివాస్, కమ్మ వెంకటేశ్వర్లు, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం కాపు సంఘం నేత గొర్రెపాటి అర్జున్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో దామచర్ల పాల్గొన్నారు. టీడీపీ కూటమి అభ్యర్థిగా తన ను గెలిపించాలని కోరారు. అనంతరం కాపు సంఘం నేతలు పాల్గొని దామచర్ల గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.

టీడీపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొమ్మూరి రవిచంద్ర తిరిగి టీడీపీ గూటికి చేరారు గత ఎన్నికల్లో ఆయన వైసీపీలో చేరిన ఆయన మరలా పార్టీలో చేరడంతో దామచర్ల జనార్ధన్ సాదరంగా ఆహ్వానించారు. స్థానిక మిషన్ కాంపౌడ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

త్వరలో చంద్రన్న సంక్షేమరాజ్యం

టీడీపీ కూటమి ఎస్ఎన్‌పాడు అభ్యర్థి బీఎన్.విజయ్‌కుమార్ • పార్టీలో చేరిన తొర్రగుడిపాడు మాజీ సర్పంచ్, అనుచరులు



మద్దులూరు ఎస్సీకాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న బీఎన్



కొనికి నాగేశ్వరరావుకు కండువా వేస్తున్న విజయ్‌కుమార్

సంతనూతలపాడు, ఏప్రిల్ 9: త్వరలో ప్రజాశ్రేయస్సు కోరే చంద్రన్న సంక్షేమరాజ్యం రాబోతుందని, వైసీపీకి ప్రజలు శాశ్వతంగా సమాధి కట్టనున్నారని నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి బీఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని మద్దులూరు ఎస్సీకాలనీలో మంగళవారం రాత్రి బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎన్ మాట్లాడుతూ గత టీడీపీ హయంలో నియోజకవర్గంతో పాటు జిల్లాలో జరిగిన అభివృద్ధి ప్రత్యక్షంగా కనిపిస్తోందని, కానీ నేడు వైసీపీ ప్రభుత్వంలో జిల్లాలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. చంద్రబాబు పాలనలో మళ్లీ బీసీ, ఎస్సీ, ఎస్టీ ఇతర కులాలకు సమన్యాయంగా పథకాలు ఉంటాయని తెలిపారు. త్వరలో జరిగే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని ఆయన కోరారు. తనకు ఎమ్మెల్యేగా మరో అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, ఆడకా స్వాములు అంకారావు, మీరయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరికలు

చీమకుర్తి: మండలంలోని తొర్రగుడిపాడు గ్రామంలో వైసీపీని విడనాడిన మాజీ సర్పంచ్ కొనికి నాగేశ్వరరావు తన అనుచరులు పది కుటుంబాలతో తెలుగుదేశం పార్టీలో మంగళవారం వీరందరికి టీడీపీ కూటమి అభ్యర్థి బీఎన్.విజయ్‌కుమార్ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఎన్ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు యడ్లపల్లి రామబ్రహ్మం, కొనికి సుబ్బారావు, వెంకట్రావు, హరిబాబు, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, తెల్లమేకల పవన్, తిరుప తిరావు, కోటు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

ఎమ్మెల్యే స్వామి పిలుపు • పాకల పంచాయతీ క్రిష్టియన్‌పాలెంకు చెందిన 10 కుటుంబాలు టీడీపీలో చేరిక



నాయకులతో మాట్లాడుతున్న స్వామి



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే స్వామి

కొండపి, ఏప్రిల్ 9 : సూపర్‌సిక్స్ పథకాలు, బాబు ష్యూరిటీ, శంఖారావం కార్యక్రమాల ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేయాలని ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి చెప్పారు. కొండపిలోని పార్టీ కార్యాలయంలో నాయకులతో మంగళవారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలింగ్‌కు తక్కువ సమయం ఉన్నందున నాయకులు చురుగ్గా గ్రామాల్లో పనిచేయాలని సూచించారు. రాష్ట్రానికి మంత్రిగా ఉన్న వైసీపీ అభ్యర్థి సురేష్‌కు గడిచిన నాలుగున్నరేళ్లు కొండపి నియోజకవర్గం ఉన్న సంగతి తెలియదని, ఇపుడు అన్ని కాలనీలకు, గ్రామాలకు వెళ్లి అభివృద్ధి చేస్తామని చెబుతుండటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇంతకుముందు గెలిచిన నియోజకవర్గాల్లో ఏమి చేశారని కొండపి నియోజకవర్గ ప్రజలు, కాలనీలవాసులు నిలదీయాలని కోరారు. బుధవారం రుగుమల్లి మండలంలోని వావిలేటిపాడులో జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని స్వామి పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షుడు గొర్రెపాటి రామయ్య చౌదరి, కొర్రపాటి వసంతరాయుడు, మూలె కోటేశ్వరరావు, తానికొండ వెంకటేశ్వర్లు, కొమ్మాలపాటి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీ గూటికి..

సింగరాయకొండ: మండలంలోని పాకల పంచాయతీ పరిధి క్రిష్టియన్‌పాలెం వైసీపీకి చెందిన 10 కుటుంబాల వారు ఆపార్టీని వీడి తెలుగుదేశం గూటికి చేరుకున్నారు. టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి సమక్షంలో టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే స్వామి వారికి కండువాలు కప్పి ఆయన సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పందిటి మనోహర్, రేణుమాల నాగరాజు, కోటయ్య, జాలయ్య, మోజేష్, అబ్రహం, సురేష్, పొనుగోటి కోటేశ్వరరావు, దావీద్, పలు కుటుంబాల వారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాకల సర్పంచ్ సైకం చంద్రశేఖర్, టీడీపీ నేతలు మించల బ్రహ్మయ్య, పోతురాజు పాల్గొన్నారు.

టీడీపీ కూటమిని గెలిపించుకోవాలి : మాగుంట

కొండపి, ఏప్రిల్ 9 : రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించుకుని చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుందామని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి చెప్పారు. మంగళవారం ఆయన జాళ్లపాలెంలోని వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్నారు. అంతకుముందు కొండపిలోని పెరిదేపి టీడీపీ నాయకుడు రావిపాటి వెంకటరావు బ్యారన్‌ల దగ్గర మాగుంటకు టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా మాగుంట టీడీపీ నాయకులతో మాట్లాడారు. మాగుంట వెంట డీసీఎంఎస్ మాజీ అధ్యక్షుడు బెల్లం సత్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షుడు బొడ్డపాటి యల్లమంద నాయుడు, బత్తుల నారాయణస్వామి, నన్నూరి సుబ్బరామయ్య, బూదవాటి సోమయ్య పాల్గొన్నారు.



ఎంపీ మాగుంట సమక్షంలో చేరిన యువకులు

టీడీపీలో చేరిక

ఒంగోలు(కలెక్టరేట్): ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి సమక్షంలో పలువురు యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక రామనగర్‌లోని మాగుంట కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో మర్రిపూడి మండలం కాకర్ల గ్రామానికి చెందిన మాదిగ సామాజికవర్గానికి చెందిన 20 మంది యువకులు టీడీపీలో చేరగా వారికి శ్రీనివాసులురెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి పాటుపడాలని మాగుంట పిలుపునిచ్చారు.



కాలువ ద్వారా వృథాగా పోతున్న మోపాడు రిజర్వాయర్ నీరు

వృథాగా పోతున్న రిజర్వాయర్ నీరు

• అరికట్టకపోతే నీటి ఎద్దడే!

పామూరు, ఏప్రిల్ 9: మండలంలోని మోపాడు రిజర్వాయర్ కాలువల ద్వారా రైతులకు అవసరం లేకపోయినా ఇరిగేషన్ అధికారుల అలసత్వంతో వృథాగా పోతున్నది. దీనిని అరికట్టాలని, లేకుంటే మునుముందు నీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని తెలుగు రైతు మండల అధ్యక్షుడు మన్నం రమణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. కంబాలదిన్నె ఆయకట్టు పరిధిలో వ్యవసాయ పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం చుక్క నీరు అవసరం లేదు. అయినా ఇరిగేషన్ అధికారులు నీటిని వృథాగా వదులుతున్నారు. దాంతో ఆయకట్టు పరిధిలోని గ్రామాల్లో నీటి ఎద్దడి ఏర్పడుతుందని ఆయకట్టుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రిజర్వాయర్‌లో పెరుగుతున్న చేపలను ఎలాగైనా పట్టుకో నేందుకు కాంట్రాక్టర్లు ఇరిగేషన్‌శాఖ అధికారులతో కుమ్మక్కై అవసరం లేకున్నా కిందికి నీటిని వదులుతున్నారు. తక్షణమే నీటిని ఆపకపోతే ఆయకట్టు రైతులతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వరికి నీటి తడులు అవసరమైన కట్టకిందపల్లి, మోపాడు, రేగిచెట్లపల్లి ఆయ కట్టుకు నీరు అవసరం ఉంది. అయితే, కంభాలదిన్నె, కొండాపురం ఆయకట్టుకు అవసరం లేదు. చేపల కోసమే నీటి మట్టం తగ్గించేందుకు వృథాగా నీటిని కిందకు వదులుతున్నారని ఆరోపించారు. వేసవిలో చుక్క నీరు లేక ప్రజలు, మూగ జీవాలు అల్లాడుతున్నాయి. రిజర్వాయర్‌లో నీటిమట్టం ఉంటే భూగర్భ జలాలు అందుబాటులో ఉండి బోర్లల్లో నీరు అందుబాటులో ఉంటాయి. చేపల కాంట్రాక్టర్ల స్వార్థం కోసం నీటిని వదలడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా నీటి వృథాను అధికారులు అరికట్టకపోతే కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళతామని తెలుగురైతు మండల అధ్యక్షుడు రమణయ్య హెచ్చరించారు.

మొక్కుబడిగా ఉగాది వేడుకలు

మమ అనిపించిన జిల్లా యంత్రాంగం

కేవలం నలుగురు కవులతో పంచాంగ శ్రవణం

ముందుగా ప్రకటించని దేవదాయ, రెవెన్యూ శాఖలు



జేసీ గోపాలకృష్ణను సన్మానిస్తున్న అధికారులు

ఒంగోలు(కల్చరల్), ఏప్రిల్ 9 : క్రోధి నామ ఉగాది వేడుకలను జిల్లా యంత్రాంగం మంగళవారం మొక్కుబడిగా నిర్వహించింది. సహజంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే ఉగాది వేడుకలను గతంలో ఎంతో ఘనంగా నిర్వహించేవారు. ముందుగా ప్రకటించి జిల్లావ్యాప్తంగా ఉన్న కవులను కవిసమ్మేళనానికి ఆహ్వానించేవారు. అదేవిధంగా పలువురు సీనియర్ సాహితీవేత్తలను గుర్తించి వారిని ఘనంగా సత్కరించేవారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉగాది వేడుకలు ఒంగోలు నగరం రైల్వేస్టేషన్ రోడ్డులోని ఒక కళ్యాణమండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించగా జిల్లా నలుమూలల నుంచి వందమందికి పైగా కవులు హాజరై తమ కవితలు వినిపించారు. వారందరినీ అప్పటి అధికార పార్టీ రాజకీయ ప్రముఖులు, జిల్లా కలెక్టర్ తదితరులు ఘనంగా సత్కరించారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమేపీ ఉగాది వేడుకల నిర్వహణ మసకబారింది. దీనికి పరాకాష్టగా ఈ సంవత్సరం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అసలు ఉగాది వేడుకలు ఉన్నాయో లేదే తెలియని అయోమయ పరిస్థితి సోమవారం సాయంత్రం వరకు నెలకొంది. వేడుకలు నిర్వహించాలని నిర్ణయించగానే తమకు తెలిసిన అతి కొద్దిమంది కవులకు సందేశం పంపి వారిని పిలిపించుకుని స్థానిక స్పందన హాలులో ఉగాది పంచాంగ శ్రవణం, ఆ నలుగురితోనే కవిసమ్మేళనం నిర్వహించి వారిని జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ చేతులమీదుగా సత్కరించారు. మంగళవారం ఉదయం విషయం తెలిసిన జిల్లాకు చెందిన పలు సాహిత్య సంస్థల వారు, సీనియర్ సాహితీవేత్తలు జిల్లా యంత్రాంగం అనుసరించిన ఈ విధానం పట్ల విస్మయం వ్యక్తం చేశారు. గతంలో అన్ని సాహిత్యసంస్థలకు ఉగాది వేడుకలలో ప్రాతినిధ్యం ఉండేదని, అయితే ఈ సంవత్సరం ఎటువంటి సమాచారం లేకుండా మమ అనిపించటం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు.

టీడీపీలో చేరిన 185 ఎస్టీ కుటుంబాలు

పామూరు ఏప్రిల్ 9: మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో 135 ఎస్టీ కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీ అభ్యర్థి ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో మంగళవారం రాత్రి టీడీపీలో చేరారు. వారందరికి టీడీపీ కండువాలతో ఉగ్ర స్వాగతం పలికి ఆహ్వానించారు. జగన్‌రెడ్డి అన్నివర్గాల సంక్షేమాన్ని విస్మరించారని ఓట్లు వేసి ఎన్నుకొన్న పాలకులు సైతం నియోజకవర్గాన్ని వదిలి పారిపోయారన్నారు. తాను నిత్యం ప్రజలను అంటి పెట్టుకొని ప్రజాసేవచేస్తున్నానని, ఈదఫా ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. వగ్గంపల్లి గ్రామంలో రాపూరిచంద్రమౌళి, ఇండ్ల మాల కొండయ్య పామూరుకు చెందిన కొండయ్య ఆధ్వర్యంలో 135 కుటుంబాలు, పామూరు నుంచి 40, సట్టుమడుగు గ్రామం నుంచి 10 ఎస్టీ కు టుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ముందుగా జయహో బీసీ కా ర్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో టీడీపీ మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు, పువ్వాడివెంకటేశ్వర్లు, బైరెడ్డి నాగార్జునరెడ్డి, మాజీ ఎంపీపీలు జి.దశరథరామయ్య, ఆవుల నాగేశ్వరరావు, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ల నారాయణరెడ్డి, ఏ.ప్రభాకర్‌చౌదరి, ఎం.గంగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కొండెక్కిన చికెన్ ధర !

• కేజీ రూ.280 పలకడంతో కొనుగోలుకు వెనకడుగు



కొనుగోలుదారులు లేక వెలవెలబోతున్న చికెన్ దుకాణాలు

టంగుటూరు ఏప్రిల్ 9: చికెన్ ధరలు ఒక్కసారిగా పెరగడంతో ప్రజలు కొనుగోలుకు వెనకడుగు వేశారు. దీంతో చికెన్ సెంటర్లు వెలవెలబోయాయి. చికెన్ ధర కేజీకి రూ.280కు చేరింది. పెరిగిన చికెన్ ధరల ప్రభావం సామాన్యులపై తీవ్రంగా పడింది. వరుసగా పండుగ దినాల్లోనే ధరలు పెరగడంతో సామాన్యులు చికెన్ షాపుల వైపు కన్నెత్తి చూడడం లేదు. సాధారణంగా ఎక్కువ మంది సెలవు రోజున చికెన్ తెచ్చుకొని ప్రశాంతంగా తిని విశ్రాంతి తీసుకుంటుంటారు. అలాంటి సెలవు రోజుల్లోనే ధరలు పెరగడంతో ఉద్యోగులు కూడా కొనుగోలు చేయలేదు. మళ్లీ రెండు రోజుల్లో రంజాన్ రానుంది. ప్రతి ముస్లిం కుటుంబం చికెన్ కొని తెచ్చుకుంటారు. ఈ నేపథ్యంలో ధరలు ఎప్పుడు తగ్గుతాయా, అప్పుడు మాత్రమే చికెన్ తెచ్చుకుందామని పేదల కుటుంబాలు ఎదురుచూస్తున్నారు.

సంప్రదాయబద్ధంగా ఉగాది

● ఆలయాలకు ఉదయం నుంచే పోటెత్తిన భక్తులు ● షడ్రుచుల ఉగాది పచ్చడి పంచిపెట్టి పంచాగ శ్రవణం చేసిన పండితులు



మార్కాపురంలో పంచాంగ శ్రవణం చేస్తున్న సోమయాజుల మల్లికార్జున శర్మ

మార్కాపురం వన్‌టౌన్, ఏప్రిల్ 9: తెలుగు సంవత్సరాది క్రోధి నామ సంవత్సర ఉగాదిని మార్కాపురంలో మంగళవారం సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామునే లేచి ఇళ్ల వద్ద ప్రజలు పూజలు చేశారు. అనంతరం షడ్రుచుల ఉగాది పచ్చడిని తయారు చేసి ఇరుగుపొరుగుకు పంచారు. అల్లూరి పోలేరమ్మ ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అధికసంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు అప్పనాచార్యులు చెన్నకేశవ స్వామికి, రాజ్యలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సోమయాజుల మల్లికార్జున శర్మల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈవో గొలమారి శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

కంభం : కంభం పట్టణం సంగవీధిలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత రంగస్వామిని దర్శించు కునేందుకు భక్తులు విశేషంగా తరలివచ్చారు. మంగళ వారం క్రోధి నామసంవత్సర ఉగాది రోజు కంభంలో వెలసిన రంగస్వామి తిరునాళ్లకు అశేష భక్తుల నామ స్మరణలతో వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం తెల్లవారుజామున 4 గంటల నుంచే స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. పవలింపు సేవలో ఉన్న శ్రీవారి పాదాల చెంత శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు కొలువై ఉండడం ఈ ఆలయం ప్రత్యేకత. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఉగాది పర్వదినం సందర్భంగా పట్టణం లోని వేంకటేశ్వరస్వామి, రాముల వారి దేవాలయాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించారు.

గిద్దలూరు : ఉగాది పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇళ్లల్లో, దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేసి ఉగాది పచ్చడి సేవించారు. నియోజకవర్గ దేవాలయాల కమిటీ, విశ్వహిందూ పరి షత్ ఆధ్వర్యంలో శ్రీఅభయాంజనేయస్వామి దేవస్థానం ఆవరణలో ఉగాది సంబరాలను నిర్వహించారు. ప్రజలకు ఉగాది పచ్చడి పంచిపెట్టారు. ఉగాది క్యాలెండర్‌ను ఆవిష్కరించి రాముల వారి జెండాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవాలయాల కమిటీ కన్వీనర్ చేరెడ్డి యర్రారెడ్డి, వివిధ దేవాలయాల కమిటీ ప్రతినిధులు వీహెచ్‌పీ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ దేవాలయాల్లో ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం నిర్వహించారు.

వేణుగోపాల స్వామి ఆలయంలో

తర్లుపాడు, ఏప్రిల్ 9: తర్లుపాడులో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ వేణుగోపాల స్వామి ఆలయంలో ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు ఆలయ అర్చకులు కారంపూడి వెంకట రమణాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం రుక్మిణి సత్యభామ వేణుగోపాల స్వామి ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు వార్లు పోసి కాయకర్పూరాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మ కర్త జవాజి విజయభాస్కర్‌రావు, ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షులు కశెట్టి జగన్‌బాబు, పోలేపల్లి జనార్దన్, కె.కాశిరెడ్డి, ఉభయ దాతలు కోలగట్ల అచ్చిరెడ్డిలు పాల్గొన్నారు.

పంచాంగ శ్రవణం ఏర్పాటు

వేణుగోపాలస్వామి ఆలయంలో వేద పండితులు ఓరుగంటి పవన్ కుమార్, ప్రసాద్‌ల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చేశారు. ఈ ఏడాది వర్షాలు సకాలంలో కురిసి పంటలు పండి రైతులకు మేలు చేకూరుతుందన్నారు. నలుపు, ఎరుపు, తెలుపు పంటలు బాగా పండుతాయని అన్నారు. పంచాంగం శ్రవణంలో అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.



శ్రీదేవి భూదేవి సమేత రంగస్వామి

అంకాలమ్మ దేవాలయంలో

పొదిలి : క్రోధి నామసంవత్సరం ఉగాది పర్వదినోత్సవం సందర్భంగా కంభాలపాడు గ్రామంలో అంకాలయ్మ దేవాలయంలో నూతన సంవ్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రోధి నామసంవత్సరంలో అందరికీ మంచి జరగాలని నవ్యాంధ్ర రచయితల రాష్ట్ర సంఘ గౌరవాధ్యక్షులు శ్రీమతి తేళ్ల అరుణ అన్నారు. తెలుగు నూతన సంవత్సరంలో వివాదాలు లేకుండా మోదంతో ముందుకు సాగాలని ఆకాక్షించారు. యువత భవిష్యత్తుకు బంగారుబాటలు వేసుకోవాలని సూచిం చారు. మన సంస్కృతి సాంప్రదాయలను తప్పక పాటిం చాలని కోరారు. కార్యక్రమంలో కళామిత్ర మండలి తెలుగులోగిలి జాతీయ సంస్థ అధ్యక్షులు నూనె అంకమ్మరావు, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు శ్రీనివాసరావు, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కళాకారులను ఘనంగా సన్మానించారు.







విశేష అలంకరణలో పోలేరమ్మవారు, పొదిలిలో ఉగాది వేడుకల్లో పాల్గొన్న కళాకారులు ఉగాది క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న వీహెచ్‌పీ ప్రతినిధులు

ఇఫ్తార్ విందులో కందుల



ఇఫ్తార్ విందులో వడ్డిస్తున్న నారాయణరెడ్డి

పొదిలి, ఏప్రిల్ 9 : పవిత్ర రంజాన్ మాసంలో పట్టణంలో అన్ని మసీదుల్లో మంగళవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ నూతన సంవత్సరంలో అందరు సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థించారు. ఏలాంటి విభేదాలు లేకుండా సాగిపోవాలని ఆకాంక్షించారు. అనంతరం స్వయంగా భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో ముస్లీం పెద్దలు పాల్గొన్నారు.

పేదల కుటుంబాల్లో వెలుగు నింపేందుకు కృషి

టీడీపీ వై.పాలెం అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు

పుల్లలచెరువు, ఏప్రిల్ 9: రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబంలో వెలుగులు నింపి రాష్ట్రంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే టీడీపీ కూటమి లక్ష్యం అని ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గుడూరి ఎరిక్షన్ బాబు అన్నారు.మంగళవారం టీడీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు రాజకీయ అవకాశాలు కల్పించింది టీడీపీనే అని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని అధికారంలోకి వచ్చిన వైసీపీ రైతుల ఆశలపై నీళ్లు చల్లిందని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఎడాదికి మూడు గ్యాసు సిలిండర్లు, నెలకు 18 నుంచి 60 ఏళ్ళ లోపు మహిళకు 1500 ఆర్థిక సహాయం, రైతులకు ఎడాదికి 20 వేలు సహాయం, నిరుద్యోగులకు నెలకు 3 వేల భృతి అందజేస్తారని అన్నారు.అమ్మకు వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది చదువుకోనే పిల్లలు వుంటే అందరికి 15000 వేల చొప్పున ఆర్థిక సహాయం, వృద్ధులకు 4000 వేల రూపాయలు పించన్లు అందజేస్తారని అన్నారు. మార్కాపురం జిల్లా చేస్తామని చెప్పి మాట తప్పరని అన్నారు. టీడీపీ అధికారంలో వున్నప్పుడు చంద్రబాబు నాయుడు గిరిజనుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి పేదల సంక్షేమానికి కృషి చేశారని అన్నారు.వైసీపీ వచ్చేక ఐటీడీఏను గాలికొదిలేసి గిరిజనులు కడుపు కాల్చుతున్నారని అన్నారు.వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమికి మీ ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు చేకూరి సుబ్బయ్య, పయ్యావుల ప్రసాద్, టీడీపీ సీనియరు నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, శనగ నారాయణరెడ్డి, కాకర్ల కోటయ్య,వేగినాటి శ్రీనివాస్, మహేష్ నాయుడు,కొత్తబాస్కర్, బాలకోటయ్య, వెంగళరెడ్డి,జనసేన మండలాధ్యక్షుడు రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేమంతా సిద్ధం సభలో వలంటీర్

పొదిలి, ఏప్రిల్ 9 : ఆదివారం జరిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం సభలో పొదిలి నాలుగో సచివాలయ వలంటీర్ ఎస్‌కే షరీఫ్ ప్రత్యక్షంగా వైసీపీ జెండా పట్టుకొని ప్లకార్డు ప్రదర్శించారు. ఎన్నికల కమిషన్ ఎన్ని విధాలుగా హెచ్చరించినా, ఎంతమందిని విధుల నుండి తొలగించినా వలంటీర్లు వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రజల్లో చర్చనీయాంశనీయమైంది. ఏది ఏమైనా స్వామి భక్తిని వలంటీర్లు విడువలేకున్నారు.

ఇంటింటికీ మన కందుల కార్యక్రమం ప్రారంభం

పొదిలి, ఏప్రిల్ 9 : ఇంటింటికి మన కందుల కార్యక్రమాన్ని మండలంలోని సల్లూరు గ్రామంలో కందుల నారాయణ రెడ్డి, తనయుడు విఘ్నేష్‌రెడ్డి మంగళవారం పాల్గొన్నారు. అనం తరం మాట్లాడుతూ జనసేన, బీజేపీలు బలపరిచిన మార్కాపురం ఉమ్మడి టీడీపీ అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డిని గెలి పించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తన తండ్రిని ఆశీర్వదించాలని కోరారు. ప్రజాసేవకై కందుల నారాయణరెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని గుర్తుచేశారు. రాష్ట్రాభి వృద్ధి, ప్రజలకు భరోసా చంద్రబాబు పాలనలో ఉంటుందన్నారు. మహిళలలకు, బీసీలకు భద్రత కల్పించిన పార్టీ టీడీపీ అన్నారు. ఎంపీ స్థానానికి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, మార్కాపు రం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డిని పోటీలో ఉన్నాయని వారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామ, మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



కందుల విఘ్నేషరెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళ

దరిమడుగులో ..

మార్కాపురం రూరల్ : మండలంలోని దరి మడుగు గ్రామంలో ఇంటింటికి మన కందుల కార్యక్రమం కందుల రామిరెడ్డి తనయుడు రోహిత్‌రెడ్డి మంగళవారం రాత్రి నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డిని, ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మార్కాపురం మండలం టీడీపీ నాయకులు, దరిమడుగు గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రధాత చంద్రబాబు

టీడీపీ వై.పాలెం ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు

పెద్దదోర్నాల, ఏప్రిల్ 9: రాష్ట్ర అభివృద్ధిని నిరంతరం కాంక్షించే నేత నారా చంద్రబాబు నాయుడని ఎర్రగొండపాలెం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని చిన్నగుడిపాడు గ్రామంలో మంగళవారం సాయంత్రం 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ', సూపర్‌సిక్స్ పథకాలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అందరినీ కలుసుకుని మాట్లాడారు. మూడేళ్లగా ఈ ప్రాంతంలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. సమస్యలపై పూర్తిగా అవగాహన ఉందని అన్నారు. ముఖ్యంగా వెలిగొండప్రాజెక్టు పూర్తితో ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రాజెక్టుపై దృష్టి పెడతామన్నారు. మార్కాపురాన్ని జిల్లాగా చేయడం ద్వారా యువతకు ఉద్యోగాలు లభిస్తాయని, భూములకు విలువలు పెరుగుతాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రద్దు చేసిన పథకాలన్నీ పునరుద్ధరిస్తామని వాటితో పాటు ఇప్పుడు ప్రకటించిన మ్యానిఫెస్టో అమలు చేస్తామన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచే పింఛను రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు అందజేయనున్నట్లు తెలిపారు. మహిళలకు ఆర్‌టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు మంజూరు, ప్రతి ఏడాది ఉద్యోగాలు కల్పించడం, రైతులకు ఏటా పెట్టుబడి సాయం క్రింద రూ.20,000లు, బీసీలకు రక్షణ చట్టం అమలు, ఇంటింటికీ నీటి కొళాయి ఏర్పాటు చేస్తామన్నారు. సంక్షేమ పథకాలు అందిస్తూనే అభివృద్ధి నిరంతరంగా కొనసాగుతుందని చెప్పారు. మంచి చెడూ ఆలోచించాలని టీడీపీ జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఆదరించాలని, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డికి సైకిలు గుర్తు పై ఓటేసి అత్యధికగా మెజారిటీతో గెలిపించాలని కోరారు.



ఎరిక్షన్‌బాబు సమక్షంలో టీడీపీలో చేరిన నాయకులు

30 కుటుంబాలు టీడీపీలో చేరిక

చిన్నగుడిపాడు పర్యటనలో భాగంగా ఎరిక్షన్‌బాబు సమక్షంలో నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు దొడ్డా శేషాద్రి ఆధ్వర్యంలో 30 బీసీ కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి.వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏర్వ మల్లికార్జున రెడ్డి, నాయకులు షేక్ మాబు, ఈదర మల్లయ్య, దేసు నాగేంద్రబాబు, చంటి, షేక్ సమ్మద్ భాష,ఇస్మాయిల్, భాషచల్లా వెంకటేశ్వర్లు, కె శ్రీనివాసులు, ఎలకపాటి చంచయ్య, కె సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

నేను స్థానికుడిని.. ఆదరించి ఆశీర్వదించండి

టీడీపీ గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, ఏప్రిల్ 9 : నేను స్థానికుడిని, నిరంతరం మీకు అందుబాటులో ఉంటా, మీరందరూ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి, వేయించి ఆశీర్వదించాలని టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామంలో మాజీ ఎంపీటీసి పడిగపాటి శేఖర్‌తో సహా 200 కుటుంబాలు టీడీపీలో చేరారు. వీరందరికీ ముత్తుముల అశోక్‌రెడ్డి పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గానికి అనేక రకాలుగా నిధులు రప్పించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు. స్థానికంగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారి పరిష్కారానికి కృషి చేశానన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అసెంబ్లీ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసరెడ్డి పోటీ చేస్తున్నారని, తమకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలో చేరిన వారిలో వార్డుసభ్యుడు పిక్కిలి కాశయ్య, దూదేకుల చిన్నఖాశింపీరా, కొట్టాల దస్తగిరి, ఆరవీటి శ్రీను, తదితరులు ఉండగా వీరితోపాటు 100 కుటుంబాల రెడ్డి సామాజిక వర్గం, 50 కుటుంబాల నూర్‌భాషాలు, 50 రజక కుటుంబాలు పార్టీలో చేరాయి. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, తదితరులు ఉన్నారు.



అశోక్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన కేడర్

వసంత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

త్రిపురాంతకం, ఏప్రిల్ 9: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం త్రిపురాంతకేశ్వరస్వామి, బాలాత్రిపుర సుందరీదేవి అమ్మవార్ల ఆలయాల్లో ఉగాది పర్వదినం సందర్భంగా వసంత నవరాత్రి మహోత్సవాలను మంగళవారం వైభవంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వసంత నవరాత్రి ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ఆలయ ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి, ఉభయదాతలు పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. ఆలయ అర్చకులు విశ్వం, ప్రసాదు ఆధ్వర్యంలో ఉదయం నుంచి స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు, కాల పూజలు, బాలభోగం, విఘ్నేశ్వర పూజ, పంచగవ్యప్రాసన, అఖండస్థాపన, మండపారాధన, అష్టదిక్పాలకపూజ, ఉభయదారుల కుంకుమార్చన, స్వామివారి ఆలయంలో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గోపూజ, అమ్మవారికి ఆలయ ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉగాది పర్వదినం సందర్భంగా త్రిపురాంతకేశ్వర స్వామి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. త్రిపురాంతకేశ్వరస్వామి, త్రిపురాంబ అమ్మవార్లకు అభిషేకాలు, పూజల అనంతరం పూలతో ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిని గ్రామానికి తరలించి పలు వీధులలో గ్రామోత్సవం నిర్వహించారు.



అమ్మవారికి ఆలయ ఉత్సవం నిర్వహిస్తున్న భక్తులు



గ్రామోత్సవంలో పూజలందుకుంటున్న త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వరుడు

అవీ.. ఇవీ..

సేవా కార్యక్రమాల ఏర్పాటు అభినందనీయం



పేదలకు కుండలు పంపిణీ చేస్తున్న సత్సంగ సభ్యులు

మార్కాపురం వన్‌టౌన్, ఏప్రిల్ 9: షిరిడీ సాయి సత్సంగ సభ్యులు ఏర్పాటు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని ఆర్టీసీ డిపో మేనేజర్ ఏఎస్ నరసింహులు అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జవహర్ నగర్ షిరిడీ సాయి మందిర సభ్యులు ఆర్.రామచంద్రరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ.. ఏటా ఆర్టీసీ బస్టాండ్‌లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం విద్యార్థులకు, పేదలకు అవసరమైన వాటిని అందజేయటం ఎంతో గొప్ప విషయమన్నారు. జవహర్ నగర్ కాలనీలో షిరిడీ సాయి మందిరంలో ఉగాది పురస్కరించుకుని పేదలకు కుండలు, బొరుగులు, పాదరక్షలు, వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాలలో సత్సంగ సభ్యులు పాల్గొన్నారు.

రంజాన్ వచ్చినా అందని రేషన్

పొదిలి, ఏప్రిల్ 9 : రంజాన్ పండుగ వచ్చినా నేటికి రేషన్ అందలేదని ముస్లిం కాలనీ పడమటిపలెం వాసులు వాపోతున్నారు. కొద్ది రోజులుగా పట్టణంలో రేషన్ పంచుతున్నా రంజాన్ పండుగను పురస్కరించుకొని ముందుగా ముస్లింలకు సరఫరా చేయాలనే ఆలోచన లేకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. రేషన్ షాపు నెంబరు 26లో ఇంతవరకు సరుకు తీసుకోలేదని కాలనీవాసులు చెబుతున్నారు. 11న రంజాన్ పండుగను దృష్టిలో ఉంచుకొని రేషన్‌బియ్యం సరఫరా చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

టీడీపీలోకి కాపు సంఘం నేత గురవయ్య



టీడీపీలో చేరిన కాపుసంఘం అధ్యక్షుడు గురవయ్య

మార్కాపురం, ఏప్రిల్ 9 : మార్కాపురం పట్టణ కాపు సంఘం అధ్యక్షుడు ఆకుల గురువయ్య తన అనుచరులతో మంగళవారం వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నాడు. స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ పోల్ మేనేజ్మెంట్ ఇన్‌చార్జ్ రామిరెడ్డి వారికి పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకట సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలీ, బీసీ సెల్ నాయకులు కనిగిరి బాలవెంకటరమణ, జనసేన నాయకులు జావిద్, వీరయ్య పాల్గొన్నారు.

నేడు విజయవాడ-హుబ్లీ ప్రత్యేక రైలు

మార్కాపురం రూరల్, ఏప్రిల్ 9: శ్రీశైలం దేవస్థానానికి కాలినడకన వచ్చిన కన్నడ భక్తుల సౌకర్యార్థం విజయవాడ నుంచి హుబ్లీకి ప్రత్యేక రైలును ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 10న మధ్యాహ్నం 2.30గంటలకు విజయవాడలో బయలుదేరి సాయంత్రం 6.45గంటలకు గిద్దలూరు చేరుకుంటుందన్నారు. మరుసటి రోజు ఉదయం 7.10గంటలకు హుబ్లీ చేరుకుంటుందని తెలిపారు. ఈ ప్రత్యేక రైలును శ్రీశైలం దేవస్థానికి వెళ్లి తిరిగి వచ్చే భక్తులకు ప్రయాణ సౌకర్యార్థం ఏర్పాటు చేసినట్లు చీఫ్ కమర్షియల్ మేనేజర్ లక్ష్మీనారాయణ తెలిపారు.

రైల్వే స్టేషన్‌లో భోజన వసతి ఏర్పాటు

మార్కాపురం రైల్వే స్టేషన్‌లో శ్రీశైలం దర్శనానికి వచ్చిన కన్నడ భక్తుల కోసం బుధవారం ఉదయం నుంచి ఉచిత భోజన వసతిని మిత్ర బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు మాలకొండ నరసింహారావు తెలిపారు. ఈ సౌకర్యాన్ని శ్రీశైలం దేవస్థానానికి వచ్చిన కన్నడ భక్తులు ఉపయోగించుకోవాలని కోరారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు

గిద్దలూరు, ఏప్రిల్ 9 : పట్టణంలోని నరవ రోడ్డులో దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కూలింగ్ మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నంది శ్రీనివాసులు, ఆర్గనైజేషన్ ప్రతినిధులు రంగస్వామి, సుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయం ఆవరణలో

గిద్దలూరు టౌన్ : ఉగాది పర్వదినం సందర్భంగా పాదాచారులు దాహార్తిని తీర్చేందుకు స్థానిక వేణుగోపాలస్వామి దేవాలయం నందు చలివేంద్రాన్ని దేవస్థానం ఏర్పాటు చేయగా దేవస్థాన అధ్యక్షులు ఒ.వెంకటయ్య ప్రారంభించారు. ఉగాది సందర్భంగా దేవాలయంలో పంచాంగ శ్రవణం ఆలయ పూజారి శ్రీరామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బోనబోయిన చంద్రశేఖర్‌యాదవ్, గౌరవ సలహాదారులు డాక్టర్ వేణుగోపాల్, నంద్యాల శ్రీనివాసులు, బొర్రా బాలయ్య, దారం గురువయ్య దేవస్థాన ప్రధాన కార్యదర్శి చల్లా రమేష్‌యాదవ్, ట్రెజరర్ మొరస బాలగుర్రయ్య యాదవ్, ఉపాధ్యక్షులు జంగాల బాలయ్యయాదవ్, కుమ్మడి పాండు, ముత్యాల యల్లయ్య, పాల్గొన్నారు.

రాక్‌వెల్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా ఉగాది వేడుకలు

● సందడి చేసిన జబర్దస్త్ కామెడీ షో



నృత్యాలలో గెలుపొందిన విద్యార్థులు

మార్కాపురం వన్‌టౌన్, ఏప్రిల్ 9: స్థానిక రాక్‌వెల్ పబ్లిక్ స్కూల్ ఉగాది వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా జరిగాయి. స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్లు వెన్నా పోలిరెడ్డి, వెన్నా నాగార్జునరెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జబర్దస్త్ టీం సభ్యులు ప్రదర్శించిన కామెడీ షో ఆకట్టుకుంది. హైపర్ ఆది బృందం తమ హాస్య చతురతతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు రాఘవరెడ్డి, మార్కాపురం, యర్రగొండపాలెం నియోజకవర్గాల ఎన్‌డీఏ అభ్యర్థులు కందుల నారాయణరెడ్డి, గూడూరి ఎరిక్షన్ బాబు, దర్శి ఎన్‌డీఏ అభ్యర్థి కడియాల లక్ష్మీ ఆమె భర్త లలిత్, రాక్‌వెల్ స్కూల్ వైస్ ఛైర్మన్ సూర పరమేశ్వరరెడ్డి, డైరెక్టర్ సింధూజ, ప్రిన్సిపాల్ సందీప్ చక్రవర్తి పాల్గొన్నారు. జబర్దస్త్ టీం సభ్యులు హైపర్ ఆది, బుల్లెట్ భాస్కర్, రామ్ ప్రసాద్, నరేష్, రోహిణి, యాంకర్ శ్యామల, గాయని గాయకులు గీతా మాధురి, శ్రీకృష్ణ పాల్గొని ప్రేక్షకులను అలరించారు.



నారాయణరెడ్డి, లలిత్‌ను సన్మానిస్తున్న పోలిరెడ్డి

టీడీపీతోనే గ్రామాభివృద్ధి

పామూరు ఏప్రిల్ 9: టీడీపీతోనే గ్రామాభివృద్ధి జరుగుతుందని ఆపార్టీ తూర్పుకోడిగుడ్లపాడు గ్రామ అధ్యక్షుడు దారపనేని మాధవరావు పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మహిళా శక్తి, సూపర్‌సిక్స్ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

మాగుంటను కలిసిన టీడీపీ నాయకులు


మాగుంటను కలిసిన టీడీపీ నాయకులు

పీసీపల్లి, ఏప్రిల్ 9: ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డిని మంగళవారం ఒంగోలులోని క్యాంపు కార్యాలయంలో పీసీపల్లి టీడీపీ నాయకులు కలిశారు. ఈసందర్భంగా మండలంలోని ప్రజాసమస్యలను మాగుంట అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో మండలంలో తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజారిటీ తెచ్చేందుకు కష్టపడి పనిచేయాలని మాగుంట సూచించారు. ఈసందర్భంగా మాగుంటను శాలువాలతో సత్కరించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. మాగుంటను కలిసిన వారిలో టీడీపీ ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గడ్డం బాలసుబ్బయ్య, వెంగళాయపల్లి సర్పంచ్ తిరుపతయ్య, పెదయిర్లపాడు గ్రామ అధ్యక్షుడు కొండపనాయుడు, గుదేవారిపాలెం మాజీ ఉపసర్పంచ్ ఏనుగంటి వెంకయ్య, తదితరులు ఉన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

దొనకొండ, ఏప్రిల్ 9: దొనకొండ ప్రధాన సెంటర్‌లో ఎటువంటి అనుమతులు లేకుండా నిల్వచేసిన అక్రమ మద్యం సీసాలను సోమవారం రాత్రి దొనకొండ పోలీసులు పట్టుకున్నారు. వీరేపల్లి గ్రామానికి చెందిన తోటా ప్రసాద్ 86 మద్యం బాటిళ్లను నిల్వచేసి ఉంచగా స్వాధీనం చేసుకొన్నారు. అతనిపై కేసు నమోదు చేసి మంగళవారం దర్శి కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్సై సంపత్‌కుమార్ తెలిపారు.

నాటుసారా స్థావరాలపై పోలీసులు దాడులు

పామూరు(సీఎస్‌పురం), ఏప్రిల్ 9: సీఎస్‌పురం మండలంలో నాటుసారా స్థావరాలపై సీఎస్‌పురం పోలీసులు మంగళవారం దాడులు చేశారు. 20 లీటర్ల నాటుసారా, 30 కిలోల బెల్లాన్ని స్వాధీనం చేసుకొన్నట్లు పామూరు సీఐ ఎం.రామనాయక్ తెలిపారు. మండలంలోని షైలుచర్ల గ్రామం వద్ద నాటుసారా కాస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో ఎస్‌ఐ ప్రేమ్‌కుమార్ తన సిబ్బందితో దాడిచేశారు. ఈ దాడిలో 20 లీటర్ల నాటుసారా క్యాను, 30 కేజీల బెల్లాన్ని స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మజ్జిగ పంపిణీ

పామూరు, ఏప్రిల్ 9: ప్రజల దాహార్తి తీర్చేందుకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం హర్షనీయమని వాసవిక్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ మంచికంటి రమేష్ అన్నారు. రైస్‌మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు చీతిరాల రమేష్ ఆర్థిక సహకారంతో మంగళవారం ఏర్పాటుచేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు, దాతల సహకారంతో ఉగాది నుంచి 60 రోజుల పాటు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిరాటకంగా కొనసాగుతుందని తెలిపారు, కార్యక్రమంలో మల్టిబుల్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కోట సురేష్, వాసవీ క్లబ్ అధ్యక్షురాలు విశ్వనాధుని లక్ష్మి, మోగుళ్ళూరి మధు, గోస్తు తరుణ్, సోమిశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

గుంటిగంగమ్మ సన్నిధిలో వ్యాపారాల నిర్వహణకు వేలం

తాళ్లూరు, ఏప్రిల్ 9: మండలంలోని గుంటిగంగసన్నిధిలో ఏడాదిపాటు కొబ్బరికాయలు, కొబ్బరిచిప్పలు, తినుబండారాలు అమ్ముకునేందుకు వ్యాపారాల నిర్వహణకు సోమవారం దేవదాయశాఖ అధికారులు వేలం పాటలు నిర్వహించారు. కొబ్బరికాయలు విక్రయించేందుకు రూ4లక్షల 83వేలు, తినుబండారాలు, కూల్‌డ్రింక్స్ అమ్ముకునేందుకు రూ.లక్షా 50వేలు, కొబ్బరి చిప్పలు కొనుక్కునేందుకు రూ.లక్షా 54వేలకు దక్కించుకున్నారు. గత ఏడాది రూ.6లక్షల 40వేలు రాగా, ఈఏడాది రూ.7లక్షల 87వేలకు వేలం పాడినట్లు ఈవో కార్తిక్ తెలిపారు.

కాగా, గుంటిగంగా భవానీ ఆలయానికి చెందిన హుండీని దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం లెక్కించారు. ఐదు నెలలకుగాను రూ.3 లక్షల 90వేల 363లు ఆదాయం సమకూరిందని ఈవో పి.కార్తిక్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొసనా గురుబ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

'నడింపల్లి'కి ఉగాది పురస్కారం


ఉగాది పురస్కారం అందుకుంటున్న నడింపల్లి ప్రకాశరావు పంతులు

తాళ్లూరు, ఏప్రిల్ 9: లక్కవరం శివాలయంలో పూజారిగా పనిచేస్తూ ఉత్తమ సేవలు అందిస్తున్న నడింపల్లి సదాశివ ప్రకాశరావు పంతులు ఉగాది పురస్కారం అందుకున్నారు. మంగళవారం ఒంగోలులో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను ఘనంగా సత్కరించి ఉగాది పురస్కార ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఆయన కుమారుడు కామేశ్వరశర్మ గుంటిగంగ ఆలయ ప్రధాన అర్చకులుగా పనిచేస్తున్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, దేవదాయ, ధర్మదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, పలువురు వేదపండితులు పాల్గొన్నారు.

టీడీపీతోనే సంక్షేమం


దివాకరపల్లిలో సూపర్‌సిక్స్ కరపత్రాలను ప్రజలకు అందజేస్తున్న టీడీపీ నాయకులు

పీసీపల్లి, ఏప్రిల్ 9: సంక్షేమం అంటేనే మొదట గుర్తుకొచ్చేది తెలుగుదేశం పార్టీయేనని ఆపార్టీ నాయకులు అన్నారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని వరిమడుగు, గుదేవారిపాలెం, దివాకరపల్లి, వెంగళాయపల్లి గ్రామాల్లో టీడీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు.

ఈసందర్భంగా క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు మాట్లాడుతూ సంక్షేమ పథ కాలకు టీడీపీ పెద్దపీట వేసిందన్నారు. కార్యక్రమంలో వెంగళాయపల్లి, గుదేవారిపాలెం సర్పంచ్‌లు కరణం తిరుపతయ్య, కనపర్తి శాంసన్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు వీరపనేని పెద్దన్న, పవ్వాడి నాగరాజు, కసిరెడ్డి ఓబుల్‌రెడ్డి, పువ్వాడి బ్రహ్మయ్య, ఏనుగంటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఎల్లమ్మ దేవత కొలుపులు



దర్శి, ఏప్రిల్ 9: మండలంలోని బండివెనిగండ్లలో ఉగాది సందర్భంగా ఎల్లమ్మ, అంకమ్మ దేవతల కొలుపులు మంగళవారం వైభవంగా జరిగాయి. ఈసందర్భంగా గ్రామప్రజలు పొంగళ్లు పొంగించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు, సాయంత్రం గ్రామ దేవతలకు గ్రామోత్సవం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వడదెబ్బకు వ్యక్తి మృతి

దర్శి, ఏప్రిల్ 9 : ముండ్లమూరు మండలం పెద్దఉల్లగల్లు ఎస్సీ కాలనీకి చెందిన తప్పెట బాల సుందరరావు(56) మంగళవారం వడదెబ్బకు మృతి చెందాడు. మధ్యాహ్న సమయంలో పొలం పనికి వెళ్లి వడదెబ్బకు గురై మృతి చెందాడు. ఆయనకు భార్య, నలుగురు సంతానం ఉన్నారు.

ఎండలు.. నీటి వెతలు..!

- నామమాత్రంగా ట్యాంకర్‌తో సరఫరా
- అల్లాడుతున్న ప్రజలు

కనిగిరి, ఏప్రిల్ 9: ఒకపక్క ఎండలు.. మరోపక్క తాగునీటి వెతలు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. వాడుక నీరు కూడా లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. కనిగిరి ప్రాంతంలో వర్షాభావ పరిస్థితి కారణంగా భూగర్భ జలాలు రోజురోజుకూ అడుగంటిపోతున్నాయి. దీంతో మున్సిపాలిటీ వాటర్ ట్యాంకర్ నీరే దిక్కవుతుంది. ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని, అరకొరగా నీళ్లిస్తున్నారని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. తెల్లారక ముందే ట్యాంకర్ కోసం వీధుల్లో ఎదురుచూసే పరిస్థితి దాపురించింది. నగర పంచాతీలో 20 వార్డులు ఉండగా 45 వేల జనాభా, 12 వేల నివాసగృహాలు, నివాస గృహాల్లోని 6వేల బోర్లు నిలువునా ఎండిపోయాయి. దీంతో ప్రజలకు నీటి ఇక్కట్లు తప్పడంలేదు.


మరమ్మతుకు గురైన బోరు

బజారంతటికీ ఒక్కటే ట్యాంకర్

అసలే ఎండలు మండిపోతున్నాయి. ట్యాంకర్లు సక్రమంగా రావు. పొద్దున్నుంచీ పనులు మానుకుని ఎదురు చూడాలి. ఇంట్లో ఆరుగురం ఉన్నాం. అందరికీ కలసి ఒక పీపా నీళ్లే ఇస్తున్నారు. అవి ఎలా సరిపోతాయి. ఇంట్లో అందరికీ కలిసి ఒక్క ఓటు వేస్తామంటే ఒప్పుకుంటారా. వైసీపీకి ఓటేసిన పాపానికి మా చెప్పుతో మేమే కొట్టుకోవాలి. ఈ సారి ఓట్లు అడిగేందుకు వస్తే చెప్తాం.

\- వడ్డెపాలెం మహిళ

తాగునీటి కష్టాలు

నగర పంచాయతీలో ప్రస్తుతం 10 ట్యాంకర్ల ద్వారా 70 నుంచి 80 ట్రిప్పులు మాత్రమే రోజుకు నీటిని సరఫరా చేస్తున్నట్లు అధికారులు చెప్తున్నారు. గతంలో ఎండాకాలంలో 20 ట్రాక్టర్లు, 28 నీటి ట్యాంకర్లు ఉండగా ప్రతిరోజు 200 నుంచి 250 దాకా ట్రిప్పులు నీటి సరఫరా చేసేవారు. గతంలో నీటిని సరఫరా చేసిన కాంట్రాక్టర్‌లకు బిల్లులు రాకపోవడంతో ట్యాంకర్ నీటి సరఫరా చేసేందుకు ఏ కాంట్రాక్టర్ ముందుకు రావడం లేదు. ఎట్టకేలకు పాత కాంట్రాక్టర్‌ను ఒప్పించి 10 ట్యాంకర్లు ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. అవి ఏమాత్రం ప్రజలకు సరిపోవడం లేదు. కనిగిరి నగరంలోని 20 వార్డుల్లోని శివారు కాలనీలు ప్రజలు నీటి కోసం నిరీక్షించాల్సిన దుస్థితి ఏర్పడింది. కూలి పనులకు వెళ్లే వారు నీటి కోసం పడిగాపులు కాస్తున్నారు. పొట్టకూటి కోసం పనులకు వెళ్లిన సమయంలో ఆ ప్రాంతంలో నీటి ట్యాంకర్ వస్తుండడంతో ముసలి, ముతక ఇబ్బంది పడుతున్నారు. ఇంకోపక్క కనిగిరిలో ప్రధానంగా జవహర్ లాల్‌వీధి, కొత్తపేట, సాయినగర్, వడ్డెపాలెం, కూచిపూడిపల్లి, ఉప్పురోడ్డు, చాకలిబజారు, కాశిరెడ్డిబజారు, ఇందిరాకాలనీ ప్రాంతాల్లో భూగర్భజలాలు లేక బోర్లు ఆగిపోయి నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఈ తరుణంలో మున్సిపాల్టీ సరఫరా చేసే నీరు సరిపోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా అవసరాల దృష్ట్యా ట్యాంకర్ల సంఖ్యను పెంచి సరిపడా నీటిని ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.


ఉప్పురోడ్డులో దర్శనమిస్తున్న ఖాళీ డ్రమ్ములు

మమ్మల్ని పట్టించుకునే వారే లేరు

ఎన్నికల సమయంలో ఇంటింటికీ తిరుగుతూ దండాలు పెట్టారు. ఇప్పుడు ఎమ్మెల్యే లే డంటా మరి మమ్మల్ని ఎవరు పట్టించుకుంటారు. ముసిలివాళ్లం మోసుకోకపోతున్నాం. ట్యాంకరు వస్తే ఇంటి ముందు పట్టుకుంటాం. బోర్లలో నీరు అడుగంటాయి. అదనంగా పైపులు వేస్తే వస్తాయి. పైపులు వేసి బోరు ద్వారా నీళ్లు ఇస్తామని చెప్పి పైపులు బయటికి తీశారు. వాళ్లు కూడా పత్తా లేరు. మాకు నీటి ఇవ్వాలి.

\- వృద్ధుడు, ఉప్పురోడ్డు, చాకలి బజారు

వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి

- చంద్రబాబే ప్రగతికి దిక్సూచి
- కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి
- పలు కుటుంబాలు పార్టీలో చేరిక

కనిగిరి, ఏప్రిల్ 9: వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. చంద్రబాబే రాష్ట్ర ప్రగతికి దిక్సూచి అని అన్నారు. స్థానిక 5వ వార్డుకు చెందిన 15 కుటుంబాలు మంగళవారం వైసీపీని వీడి టీడీపీలో చేరారు. డాక్టర్ ఉగ్ర వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం దివాళా దశకు చేరుకుని ఖజానా ఖాళీ అయ్యిందన్నారు. ఈ సమయంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు పడాలంటే ఎంతో సుదీర్ఘ పాలనా దక్షత కల్గిన సమర్థుడు ఒకేఒక్కరు చంద్రబాబేనని అన్నారు. టీడీపి అధికారంలోకి వస్తే చంద్రబాబు ప్రజల సంక్షేమం కోసం రూపొందించిన సూపర్‌సిక్స్ పథకాల వల్ల కలిగే ప్రయోజనాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

'మహిళా శక్తి'తో ఆర్థిక ప్రయోజనం


టీడీపీలో చేరిన కనిగిరిలోని 5వ వార్డు వైసీపీ కుటుంబాలు

పామూరు ఏప్రిల్ 9: టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మహిళాశక్తి, సూపర్‌సిక్స్ పథకాలతో మహిళలకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని భూమిరెడ్డిపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలపై మంగళవారం విస్తృత ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ వైసీపీ పాలనలో నిత్యావసర ధరలు పెరిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. అందరికి అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


పామూరు: భూమిరెడ్డిపల్లిలో సూపర్‌సిక్స్ పథకాలపై ప్రచారం చేస్తున్న ఉగ్ర

ఇఫ్తార్‌తో స్నేహసంబంధాలు మెరుగు

పామూరు ఏప్రిల్ 9: ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ద్వారా స్నేహ సంబంధాలు మెరుగై పరమత సహనం ఏర్పడుతుందని టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. టీడీపీ మండల ముస్లీం మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి స్థానిక పెద్ద మసీదు వద్ద ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో డాక్టర్ ఉగ్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రార్థన(దువ) లో ఆయన పాల్గొన్నారు. గురువారం జరిగే రంజాన్‌ను ముస్లిం సోదరులు ఆనందోత్సాహలతో జరుపుకోవాలని కోరుతూ ముందస్తుగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఎంపీ టీసీలు బొల్లా నరసింహారావు, యారవ శ్రీనివాసులు, సయ్యద్ అమీర్‌బాబు, ప్రసాద్ రెడ్డి రఫి, షేక్ ఖాజారహంతుల్లా పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలో చేరిన 185 ఎస్టీ కుటుంబాలు

పామూరు ఏప్రిల్ 9: మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో 135 ఎస్టీ కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీ అభ్యర్థి ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో మంగళవారం రాత్రి టీడీపీలో చేరారు. వారందరికి టీడీపీ కండువాలతో ఉగ్ర స్వాగతం పలికి ఆహ్వానించారు. జగన్‌రెడ్డి అన్నివర్గాల సంక్షేమాన్ని విస్మరించారని ఓట్లు వేసి ఎన్నుకొన్న పాలకులు సైతం నియోజకవర్గాన్ని వదిలి పారిపోయారన్నారు. తాను నిత్యం ప్రజలను అంటి పెట్టుకొని ప్రజాసేవచేస్తున్నానని, ఈదఫా ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. వగ్గంపల్లి గ్రామంలో రాపూరిచంద్రమౌళి, ఇండ్ల మాల కొండయ్య పామూరుకు చెందిన కొండయ్య ఆధ్వర్యంలో 135 కుటుంబాలు, పామూరు నుంచి 40, సట్టుమడుగు గ్రామం నుంచి 10 ఎస్టీ కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ముందుగా జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో టీడీపీ మండల , గ్రామ పార్టీ అధ్యక్షులు, పువ్వాడివెంకటేశ్వర్లు, భైరెడ్డి నాగార్జునరెడ్డి, మాజీ ఎంపీపీలు జి.దశరథరామయ్య ఆవుల నాగేశ్వరరావు, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు భైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ల నారాయణరెడ్డి, ఏ.ప్రభాకర్‌చౌదరి, ఎం గంగరాజుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వృథాగా పోతున్న రిజర్వాయర్ నీరు

- అరికట్టకపోతే నీటి ఎద్దడే!


కాలువ ద్వారా వృథాగా పోతున్న మోపాడు రిజర్వాయర్ నీరు

పామూరు, ఏప్రిల్ 9: మండలంలోని మోపాడు రిజర్వాయర్ కాలువల ద్వారా రైతులకు అవసరం లేకపోయినా ఇరిగేషన్ అధికారుల అలసత్వంతో వృథాగా పోతున్నది. దీనిని అరికట్టాలని, లేకుంటే మునుముందు నీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని తెలుగు రైతు మండల అధ్యక్షుడు మన్నం రమణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. కంబాలదిన్నె ఆయకట్టు పరిధిలో వ్యవసాయ పనులు పూర్తయ్యాయి. ప్రసుత్తం చుక్క నీరు అవసరంలేదు. అయినా ఇరిగేషన్ అధికారులు నీటిని వృథాగా వదులుతున్నారు. దాంతో ఆయకట్టు పరిధిలోని గ్రామాల్లో నీటి ఎద్దడి ఏర్పడుతుందని ఆయకట్టు దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రిజర్వాయర్‌లో పెరుగుతున్న చేపలను ఎలాగైనా పట్టుకొనేందుకు కాంట్రాక్టర్లు ఇరిగేషన్ శాఖ అధికారులతో కుమ్మక్కై అవసరం లేకున్నా కిందికి నీటిని వదులుతున్నారు. తక్షణమే నీటిని ఆపకపోతే ఆయకట్టు రైతులతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.


కంభాలదిన్నె వద్ద వృథాగా పోతున్న నీరు

వరికి నీటి తడులు అవసరమైన కట్టకిందపల్లి, మోపాడు, రేగిచెట్లపల్లి ఆయకట్టుకు నీరు అవసరం ఉంది. అయితే, కంభాలదిన్నె, కొండాపురం ఆయకట్టుకు అవసరంలేదు. చేపల కోసమే నీటి మట్టం తగ్గించేందుకు వృథాగా నీటిని కిందకు వదులుతున్నారని ఆరోపించారు. వేసవిలో చుక్క నీరు లేక ప్రజలు, మూగ జీవాలు అల్లాడుతున్నాయయి. రిజర్వాయర్‌లో నీటి మట్టం ఉంటే భూగర్భ జలాలు అందుబాటులో ఉండి బోర్లల్లో నీరు అందుబాటులో ఉంటాయి. చేపల కాంట్రాక్టర్ల స్వార్థం కోసం నీటిని వదలడం తగదని ఆవేదన వ్యక్తం చేసారు.

ఇప్పటికైనా నీటి వృథాను అధికారులు అరికట్టకపోతే కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళతామని తెలుగురైతు మండల అధ్యక్షుడు రమణయ్య హెచ్చరించారు.

టీడీపీ హయాంలోనే మాదిగల అభ్యున్నతి

- కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, ఏప్రిల్ 9: టీడీపీ హయాంలోనే మాదిగల అభ్యున్నతికి అనేక పథకాలను అమలు చేసినట్టు కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శిలో మంగళవారం చంద్రన్న మాటే మాదిగల బాట వాల్‌పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు మాదిగలకు అన్నివిధాలుగా న్యాయం చేస్తారని భరోసా ఇచ్చారు. టీడీపీ విజయానికి అందరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాదిగ మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పందుల మోషే, ఉపాధ్యక్షుడు జి.యోగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మాదిగ, ప్రకాశ్ మాదిగ, శ్యామ్‌యోల్, సుధారక్, నోవాహు, సుందర మాదిగ, తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, పాల్గొన్న మాదిగ మహానాడు నాయకులు

ఘనంగా ఉగాది వేడుకలు

దొనకొండ, ఏప్రిల్ 9: తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన వేడుకలను మండలంలోని గ్రామాల్లో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని ఆనంద ఆశ్రమంలో ధర్మకర్త కాకర్ల భైరవానందస్వామి నేతృత్వంలో శ్రీక్రోధి నామసంవత్సరం ఉగాది సందర్భంగా శ్రీగోవింద సమేతా శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులకు ధర్మకర్త షడ్ రుచులతో కూడిన ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.

తెలుగు యువత ఆధ్వర్యంలో.. దొనకొండ, ఏప్రిల్ 9: తెలుగు యువత దర్శి నియోజకవర్గ కార్యదర్శి కుందుర్తి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను మంగళవారం దర్శిలోని టీడీపీ కార్యాలయం వద్ద మంగళవారం ఘనంగా జరిపారు. కూటమి అభ్యర్థి డాక్టర్ లక్ష్మి భర్త డాక్టర్ కడియాల లలిత్‌సాగర్‌తో భారీ కేకు కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఇదే ఉత్సాహం, ఐక్యతతో ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపునకు బాధ్యతగా పనిచేయాలని డాక్టర్ లలిత్‌సాగర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గోపాజి స్టీవెన్, ఉస్తేల దుర్గాప్రసాద్, కొమ్మతోటి మహేష్, కొండా మహేష్, బూరగ బాబు, కుందుర్తి రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

పామూరులో అన్నదానం.. పామూరు ఏప్రిల్ 9: ఉగాది సందర్భంగా స్థానిక పూల మార్కెట్ వద్ద పలువురు వ్యాపారులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం ఉప సర్పంచ్ వైవీ సాయికిరణ్, అశ్విని హస్పిటల్ డాక్టర్ గద్దె ఏడుకొండలు ప్రారంభించారు. సుమారు 2,500కి అన్నదాన ం ఏర్పాటుచేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మంచికంటి బుజ్జి, ఓగూరి ఏడుకొండలు, ముప్పసాని కృష్ణ, రాచమడుగు బాబు, దరిశి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. స్థానిక మదనవేణుగోపాలస్వామి దేవస్థానంలో బాలసుబ్రమణ్యం శాస్త్రి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం వినిపించారు. పొట్టి శ్రీరాములు వీధిలో రామ భక్తుడు తిరుమలశెట్టి నివాస్ ఆధ్వర్యంలోఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు.


కనిగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు ఉగాది పచ్చడి ప్రసాదాన్ని ఇస్తున్న పండితులు


దొనకొండ: డాక్టర్ లలిత్‌సాగర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఒబ్బాపురం తెలుగు యువత కార్యకర్తలు

తాళ్లూరులో.. తాళ్లూరు, ఏప్రిల్ 9: శ్రీక్రోధి నామతెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. గుంటి గంగాభవానీ, బొద్దికూరపాడు మాధవస్వామి, సోమేశ్వరస్వామి, శివరాంపురం అగస్త్యేశ్వరఆలయం, తాళ్లూరు వేణుగోపాలస్వామి, రామలింగేశ్వరస్వామి, సోమవరప్పాడు అంజనేయస్వామి, లక్కవరం శివాలయం, అవదూతభగవాన్ వెంకట్రామయ్య స్వామి ఆలయాల్లో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా ఆలయాల్లో ఉగాది పచ్చడి భక్తులకు పంచిపెట్టి పంచాగశ్రవణం విన్పించారు.

దర్శిలో.. దర్శి, ఏప్రిల్ 9: మండలంలో ఉగాది పర్వదిన వేడుకలు ప్రజలు సంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. పలు ఆలయాల్లో వేద పండితులు పంచాంగ శ్రావణం చేశారు. వచ్చే ఏడాది కాలం ఎలా ఉండబోతుందనే విషయాన్ని ప్రజలకు వివరించారు.

దేవాలయాల్లో పంచాంగ శ్రవణాలు

కనిగిరి, ఏప్రిల్ 9: ఉగాది పండుగను ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. కనిగిరి పట్టణంలోని ప్రముఖ దేవాలయాలన్నీ పండుగ శోభతో విరాజిల్లాయి. పట్టణ సమీపంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం, దొంతులమ్మ దేవాలయం, బాబా ఆలయంలో, అంకాళమ్మ దేవాలయంలో, రామాలయం వీధిలోని శ్రీరామాలయంలో, కొత్తపేట కోదండరామస్వామి ఆలయంలో, కొండపైన, కొండదిగువన ఉన్న శివాలయాల్లో, శంఖవరం అభయాంజనేయస్వామి, కొత్తూరు ఆంజనేయస్వామి దేవాలయాల్లో పంచాంగ శ్రవణం చేయించారు. భక్తులు ఆయా దేవాలయాలను సందర్శించి స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.







వేడుకగా.. శ్రీక్రోధి

- కిటకిటలాడిన ఆలయాలు
- ప్రత్యేక పూజలు, పంచాంగ శ్రవణం
- ప్రముఖులకు, కళాకారులకు ఉగాది పురస్కారాలు

బాపట్ల, ఏప్రిల్ 9: తెలుగువారి నూతన సంవత్సరం శ్రీక్రోధి నామ ఉగాది వేడుకలు మంగళవారం జిల్లావ్యాప్తంగా వేడుకగా జరిగాయి. ఆలయాల్లో ప్రత్యేకపూజలు, పంచాంగ శ్రవణాలు పెద్దఎత్తున జరిగాయి. వివిధ కూడళ్ళ, సంస్థల కార్యాలయాల్లో కూడా ఉగాది వేడుకలను నిర్వహించారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా ఆలయాల్లో వేడుకల్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు వెళ్లి దైవ దర్శనం చేసుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. వేద పండితులు పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి, విశిష్ట సేవలందించిన ప్రముఖులకు, కళాకారులకు పురస్కారాలు అందించి సత్కరించారు. ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉగాది వేడుకలు జరుపుకున్నారు. ఇళ్లల్లో చిన్నాపెద్ద తారతమ్యం లేకుండా నూతన వస్త్రాలను ధరించి ఇంటి గడపలను మామిడి తోరణాలతో అలంకరించి ఇష్ట దైవాలకు పూజలు చేసి ఉగాది పచ్చడిని ప్రసాదంగా తీసుకున్నారు. ఉగాది సందర్భంగా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దేవాలయాల్లో షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. నూతన పంచాంగాన్ని భక్తులకు పంపిణీ చేశారు. ఉగాదిని పురస్కరించుకుని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.



పండితులను సత్కరిస్తున్న జాయింట్ కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ తదితరులు



చింతాయ పాలెంలో శ్రీసొరకాయల అంకమ్మతల్లికి ఉగాది పూజలు నిర్వహిస్తున్న భక్తజన సందోహం

ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలి : జేసీ

జిల్లా ప్రజలంతా సిరిసంపదలు, ఆయురారోగ్యాలు, విజయాలతో అభివృద్ధి వైపు సాగాలని జాయింట్ కలెక్టర్ సి.హెచ్.శ్రీధర్ ఆకాంక్షించారు. కలెక్టరేట్‌లో ఉగాది వేడుకలు సాంప్రదాయబద్ధంగా జరిగాయి. మంగళ వాయిద్యా లతో దేవదాయశాఖాధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు పంచాంగ శ్రవణం చేశారు. ఉగాది పురస్కారాలతో అర్చకులను జేసీ సత్కరించారు. అనంతరం జేసీ మాట్లాడుతూ తెలుగునూతన సంవత్సరం ప్రారంభం నుంచే కొత్త లక్ష్యాలు, విజయాల వైపు అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో సి.హెచ్.సత్తిబాబు, దేవదాయశాఖ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్యామల, పర్యవేక్షకుడు రమేష్‌నాయక్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

చౌకగా.. బియ్యం మాత్రమే

చౌక దుకాణాలు.. టీడీపీ హయాంలో మినీ మాల్స్‌లా ఉండేవి. బియ్యం, పంచదార, పామాయిల్, గోధుమ, కందిపప్పులతో పాటు ప్రజలకు అవసరమైన పలు రకాల వస్తువుల విక్రయాలతో కళకళలాడేవి. మార్కెట్ కంటే తక్కువ ధరలకు ఉప్పు పప్పుల నుంచి సబ్బులు, నూనెలు, గోధుమ పిండి తదితరాలు ఎన్నో అందుబాటులో ఉండేవి. పెరిగిన ధరలతో కొనుగోలు చేయలేక ఇబ్బందిపడే సరుకులను కూడా సబ్సిడీతో చౌక దుకాణాల్లో కార్డు దారులకు ప్రభుత్వం అందించేది. ఇక పండుగల సమయాల్లో ప్రత్యేకంగా సరుకులను చౌక దుకాణాల ద్వారా కానుకల రూపంలో పంపిణీ జరిగేది. అయితే వైసీపీ అధికారం చేపట్టిన తర్వాత రేషన్ వ్యవస్థను సంస్కరిస్తున్నామంటూ భ్రష్టు పట్టించేశారు. రేషన్ అంటే బియ్యం మాత్రమే అన్నట్లుగా మార్చేసింది. కందిపప్పు, పంచదార అర కొరగానే పంపిణీ చేస్తుంది. మార్కెట్లో అందుబాటులో లే కుండా విపరీతంగా ధరలు పెరిగిపోయి సామాన్యులు విలవిల్లాడుతున్నా తమకు సంబంధం లేదన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందే కాని ఆయా సరుకులను సబ్సిడీపై అందించాలన్న కనీస ఆలోచన చేయడం లేదు. ఇలా పౌరసరఫరాల వ్యవస్థను పూర్తిగా దిగజార్చడంపై ఎన్ని విమర్శలు వస్తున్నా వైసీపీ పాలకులు పట్టించుకోవడంలేదు.

- రేషన్ సరుకుల్లో కోతలు
- నామమాత్రంగానే సరుకుల పంపిణీ
- పామాయిల్, గోధుమ పూర్తిగా కనుమరుగు
- లబ్ధిదారులపై పెరిగిన నెలవారీ ఆర్థిక భారం
- ఐదేళ్లుగా దిగజారిపోయిన పౌరసరఫరాల వ్యవస్థ

గుంటూరు, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి): ఇంటింటికీ వచ్చి రేషన్ బియ్యం అందజేస్తాం అంటూ ప్రకటనలు చేసిన ప్రభుత్వం ఆచరణలో పౌరసరఫరాల వ్యవస్థను కోలుకోలేనంతగా దెబ్బతీసింది. ఐదేళ్ల క్రితం తొలిగా మొబైల్ డిస్పెన్సరీ వాహనాలతో హడావుడి చేసింది. ఆ పేరుతో అప్పటి వరకూ పేదలకు అందే నిత్యావసర సరుకులను వారికి ఇవ్వకుండా చేసిందన్న విమర్శలు వచ్చాయి. అప్పటి వరకూ పేదలకు బియ్యం పంచదారతోపాటు అందుతూ వచ్చిన కందిపప్పు, పామాయిల్, గోధుమపిండి వంటి సరుకులు వారికి అందకుండా పోయాయి. కరోనా తర్వాత నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న బియ్యం మాత్రమే పంపిణీ జరుగుతోంది. కందిపప్పు నూటికి 30 కుటుంబాలకు, గోధుమపిండి నూటికి 15 కుటుంబాలకు మాత్రమే అందుతోంది. దీంతో లబ్ధిదారులపై నెలవారీ ఆర్థిక భారం విపరీతంగా పెరిగిపోయింది. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో దాదాపు 17 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. వాటి ద్వారా మూడు జిల్లాలో సుమారు 50 లక్షల మందికి రేషన్ సరుకులు అందిస్తారు. ప్రతి నెలా మనిషికి 5 కిలోల బియ్యంతో పాటు, అరకిలో పంచదార, కిలో కందిపప్పు చౌక ధరలకు అందించేవారు. వైసీపీ ప్రభుత్వం క్రమంగా వాటిని తగ్గిస్తూ వచ్చింది. ఒక్క బియ్యం మినహా మిగిలిన సరుకులకు రకరకాల కారణాలతో కోత విధించారు. 2022 నుంచి పంచదార, కందిపప్పు సరఫరా పడిపోయింది. కందిపప్పు సరఫరా మూడొంతులు తగ్గింది. ఎన్నికలు సమీపించే సమయానికి లబ్ధిదారులను ఆకట్టుకోవాలనే ప్రయత్నంలో భాగంగా తిరిగి కందిపప్పు పంపిణీకి ప్రభుత్వం స్వీకారం చుట్టింది. పండుగ నెలలైన డిసెంబరు, జనవరిలో కూడా కార్డుదారులకు కందిపప్పు అందించలేక అబాసుపాలైంది. కాగా గోధుమ పిండి సరఫరా చేస్తామని హడావుడి చేసిన ప్రభుత్వం అందులోనూ చేతులెత్తేసింది. నూటికి 15 కుటుంబాలకు కూడా గోధుమపిండి సరఫరా చేయలేక గుడ్లు తేలేసింది. అంతగా పౌర సరఫరాల శాఖ పరిస్థితి దిగజారింది. ఒకానొక దశలో నెలల తరబడి అర కిలో పంచదార కూడా సరఫరా చేయలేకపోయిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఊహించుకోవచ్చు.

1700 టన్నుల నుంచి 4 టన్నులకు..

గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని కార్డుదారులకు గతంలో 1700 టన్నుల కందిపప్పు సరఫరా జరిగేది. అయితే వైసీపీ ప్రభుత్వం కోత విధించుకుంటూ దానిని 4 టన్నులకు పరిమితం చేసింది. ఆ కందిపప్పును కూడా పౌర సరఫరాల శాఖ ప్రతీ నెలా సరఫరా చేయలేకపోతోంది. ఫలితంగా నూటికి 70 కుటుంబాలకు కందిపప్పు అందకుండానే పోతోంది. 2023కు వచ్చే సరికి పరిస్థితి మరింత దిగజారిపోయింది. జూలైలో 17 లక్షల కిలోలకు ప్రభుత్వం 935 కిలోలు మాత్రమే కందిపప్పును సరఫరా చేసింది. ఆగస్టులో పల్నాడు జిల్లాలోని 6లక్షల 36 వేల కుటుంబాలకు 12 కిలోల కందిపప్పు పంపిణీ చేసింది. దీనినిబట్టి పౌర సరఫరాల వ్యవస్థ ఎంతగా కుదేలైపోయిందో తేలిపోతోంది.

కోతలతో పాటు పెరిగిన ధరలు

వైసీపీ అధికారంలోకి వచ్చిననాటి నుంచి ఇప్పటి వరకూ రేషన్ సరుకుల్లో భారీగా కోత పడింది. టీడీపీ హయాంలో 2018 మార్చి నుంచి ఒక్కో కుటుంబానికి 2 కిలోల కందిపప్పు రూ.40 చొప్పున ఇచ్చేవారు. ఈ ప్రభుత్వం దానిలో కోత పెట్టి కిలోకి తగ్గించింది. ధరను రూ.40 నుంచి రూ.67కి పెంచింది. అయినప్పటికీ లబ్ధిదారులకు ఇవ్వడం లేదు. గత ప్రభుత్వ హయాంలో ఒక్కో కుటుంబానికి కిలో పంచదార రూ.20 చొప్పున అందించేది. దాన్నీ ఈ ప్రభుత్వం అరకిలోకి తగ్గించి రూ.17 వసూలు చేస్తోంది. అంటే కిలోకు రూ.14 పెంచినా అది కూడా అరకొర సరఫరా చేస్తున్నారు. 2018-19లో రాగులు, జొన్నలు, గోధుమపిండి, ఉప్పు తదితరాలను లబ్ధిదారులకు రేషన్ సరుకులతో పాటు పంపిణీ చేశారు. దాంతోపాటు పండుగ సమయాల్లో, నూనె ధరలు అధికంగా ఉన్న సమయంలో పామాయిల్‌ను సబ్సిడీ ద్వారా కిలో రూ.40 పంపిణీ చేసేవారు. ప్రస్తుతం వంట నూనెల ధరలు మూడంకెల సంఖ్యను చేరినా సబ్సిడీ ద్వారా ప్రభుత్వం వంట నూనె ఇచ్చిన దాఖలాలు లేవు. పైపెచ్చు ప్రతి ఏటా సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ పండుగలకు ఇచ్చే కానుకలు, తోఫాలను పూర్తిగా ఆపేసి చేతులు దులుపుకుంది.

సామాన్యులపై పెరిగిన భారం

బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకులే ఆధారం. ఆకాశాన్నంటుతున్న సరుకుల ధరలు, అంతంత మాత్రం సంపాదనలో పేదల ఆకలి తీర్చేది ప్రభుత్వం అందించే రేషన్ మాత్రమే. కానీ ప్రభుత్వం పౌర సరఫరాల వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసి కోలుకోలేనంతగా దెబ్బతీసింది. నూటికి పది మందికి ఒకటి, అరా సరుకులు ఇచ్చి చేతులు దులుపుకుంటోంది. దీంతో వారంతా బహిరంగ మార్కెట్లో సరుకులను కొనుక్కోవాల్సి వస్తోంది. కందిపప్పు కిలో రూ.160, వంట నూనె కిలో రూ.110, గోధుమపిండి కిలో 70, పంచదార కిలో రూ.45 ఉన్న నేపథ్యంలో అవి రేషన్ షాపుల్లో చౌక ధరలకు లభ్యమైతే వారిపై భారం తగ్గేది. అయితే ఆయా సరుకులు రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయని కారణంగా వారు బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు కొనుక్కోవాల్సి వస్తోంది. ఫలితంగా ఒక్కో కుటుంబంపై సగటున నెలకు 500 నుంచి వెయ్యి రూపాయల మేర అదనపు భారం పడుతోంది. ఈ భారం మోయలేక జన సామాన్యం తీవ్ర ఇబ్బందులు పడుతోంది.



వైసీపీ ఉచ్చులో.. వలంటీర్లు

- వారి భవిష్యత్తుతో నేతల చెలగాటం
- ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా ప్రచారాలు
- రెచ్చగొట్టి మూకుమ్మడిగా రాజీనామాలు
- వలంటీర్లపై పెరుగుతున్న రాజకీయ ఒత్తిడి





పల్నాడు జిల్లాలో ఇటీవల రాజీనామాలు చేసిన వలంటీర్లు

బాపట్ల, ప్రత్తిపాడు, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): వలంటీర్లు వైసీపీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారు. ప్రజా ధనం నుంచి గౌరవ వేతనాలు తీసుకుంటూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.. ఇది కరెక్ట్ కాదు... అని ప్రతిపక్ష నాయకులతో పాటు ఎన్నికల సంఘం కూడా చెప్తోంది. అయితే ఇదేమీ పట్టని కొందరు వలంటీర్లు వైసీపీ నాయకులు చెప్పినట్లుగా చేస్తూ వస్తోన్నారు. మొత్తంమీద అధికార పార్టీ నేతల ఉచ్చులో వలంటీర్లు పడిపోతున్నారు. వలంటీర్ల భవిష్యత్‌తో వైసీపీ చెలగాటమాడుతోందన్న విమర్శలు కూడా వస్తున్నాయి. కోడ్ అమలులో భాగంగా ఎన్నికల సంఘం తీసుకుంటున్న నిర్ణయాలకు వైసీపీ రాజకీయ జోక్యాన్ని అంటగడుతుంది. మొన్నటి వరకు కోడ్ ఉల్లంఘించేలా ప్రచారంలో భాగస్వామ్యం చేసి వలంటీర్లు సస్పెన్షన్‌కు గురి కావడానికి పరోక్షంగా వైసీపీ నేతలే కారణమ య్యారన్న ఆరోపణలున్నాయి. నిష్పక్షపాతంగా వ్యవహరించే వలంటీర్లకు తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని టీడీపీ నేతలు గతంలోనే చెప్పి ఉన్న సంగతి తెలిసిందే. కానీ కోడ్ అమల్లోకి వచ్చాక కొంతమంది వలంటీర్లు అత్యుత్సాహం ప్రదర్శించడంతో నిబంధనల ప్రకారం అధి కారులు వారిమీద చర్యలు తీసుకుంటున్నారు. అయితే ఈ చర్యలను టీడీపీకి ఆపాదిస్తూ వారిని మరింత రెచ్చగొట్టి ఓట్ల పబ్బం గడుపుకో వాలని వైసీపీ చూస్తోంది. తాజాగా సామాజిక పింఛన్ల పంపిణీలో ఈసీ ఆదేశాలకు వక్రభాష్యం చెబుతూ వలంటీర్లను రెచ్చగొడుతున్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలను మసిపూసి మారేడు కాయ చేస్తూ వలం టీర్లను రాజకీయ క్రీడలో పావులుగా వాడుకోవడంపై టీడీపీ మండిపడు తోంది. వలంటీర్లకు టీడీపీ వ్యతిరేకమనే బోగస్ ప్రచారాన్ని వైసీపీ నేతలు పెద్ద ఎత్తున చేస్తున్నారు. ఈసీ కన్ను వలంటీర్‌ల మీద ఉందని తెలిసినా వారిని లొంగదీసుకుని ఎన్నికల ప్రచారంలో భాగస్వాములను చేస్తూ వారి సస్పెన్షన్‌కు కారణమయ్యారు. ఇప్పుడేమో వారిని రాజీ నామాలు చేయమని వైసీపీ నేతలు ఒత్తిడి చేస్తున్నా రు. వారిని రెచ్చగొట్టి పూర్తి స్థాయిలో ఎన్నికల ప్రచారానికి వాడుకునే దుర్మార్గ క్రీడకు వైసీపీ పూనుకుం టోండగా దానిని పసిగట్టలేని పలువురు వారి ఉచ్చులో పడుతున్నారు. ఈ క్రమంలో వారి భవిష్యత్ ఏమైనా పర్వా లేదనే రీతిలో అధికార పార్టీ నేతల వ్యవహార శైలి ఉండడం గమనార్హం. వలంటీర్లలో చాలా మంది డిగ్రీ, పీజీలు చేసిన వారు కూడా ఉన్నారు. నిబం ధనలు అతిక్రమించడంతో ఈసీ ఆదేశాల మేరకు పలువురిపై వేటు పడుతోంది. భవిష్యత్‌లో వారి ఉన్నతికి ఇది శాపంగా పరిణమించే అవ కాశం ఉందనే ఆవేదనను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అతిక్రమించి వైసీపీ నేతలతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం, గ్రూపులలో సదరు నేతలకు అనుకూలంగా ప్రచారం చేయడం వంటి అంశాలతో ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 30 మందికిపైగా సస్పెన్షన్‌కు గురయ్యారు. కర్లపాలెం మండల పరిధిలో వైసీపీకి అనుకూ లంగా ప్రచారం చేసినందుకు ఓ మహి ళా వలంటీర్‌పై ప్రభుత్వం గతంలోనే వేటు వేసింది. బల్లికురవ మండల పరిధిలో వైసీపీ నేతలతో కలిసి ప్రచారంలో పాల్గొన్నందుకు మరో ఇద్దరి వలంటీర్లపై చర్య తీసుకున్నారు. ఇవన్నీ పూర్తిగా కోడ్ ఉల్లంఘన కిందకు రావడం వల్లే అధికారులు చర్యలు తీసుకున్నారు. అయితే ఈ సస్పెన్షన్లకు కారణం టీడీపీయే అంటూ మరి కొంతమంది వలంటీర్లను తమ ఉచ్చులోకి లాగే ప్రయత్నం వైసీపీ చేస్తోంది. ఇక పెన్షన్లు అందించే విషయంలో ఈసీ నిర్ణయానికి వక్రభాష్యం చెబుతూ వలంటీర్ల చేత రాజీనామాలు చేసే విధంగా వారిపై ఒత్తిడి తెస్తున్నారు. ఇప్పటికే దాదాపు 50 మంది వలంటీర్ల చేత రాజీనామాలు చేయించి రాజకీయ క్రీడలోకి వారిని లాగుతున్నారు. వలంటీర్ల గౌరవవేతనం పెంచడంతో పాటు వారి ఉద్యోగాలకు ఎలాంటి ముప్పు ఉండబోదని ఇప్పటికే పలు సందర్భాల్లో టీడీపీ ప్రకటించి ఉంది. వలంటీర్ల పేదరికాన్ని ఆసరాగా చేసుకుని అధికారుల ముందు వారిని దోషులుగా నిలబెడుతున్నారంటున్నారు.

నాడు హీరోలు.. నేడు జీరోలు

నిన్న మొన్నటి వరకు వలంటీర్లను అధికార పార్టీ హీరోలుగా చిత్రీకరించింది. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందించడంలో వారిదే కీలకపాత్ర. అటు పార్టీ శ్రేణులు, ఇటు ప్రభుత్వ ఉద్యోగులకంటే వీరిదే తుది నిర్ణయం. వారి సేవలను కీర్తిస్తూ పురస్కారాలను కూడా అందించారు. అలాంటి వలంటీర్లను ఇప్పుడు జీరోలను చేస్తున్నారు. తమ రాజకీయ లబ్ధి కోసం వారిని పావులుగా వాడుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీని బూచిగా చూపిస్తూ వలంటీర్ల చేత రాజీనామాలు చేయించే ప్రయత్నం చేస్తున్నారు. వైసీపీ నాయకుల కనుసన్నల్లో రాజీనామాల కుతంత్రం జరుగుతుంది. వలంటీర్స్ మండల లెవల్ అధికారుల గ్రూపులలో డైరెక్టుగా మెసేజ్ పెడుతూ రాజీనామాలపై వత్తిడి చేస్తున్నారు. అంతేకాకుండా స్థానిక నాయకులు కూడా వలంటీర్ల చేత రాజీనామాలు చేయించే పనిలో పడ్డారు. మరలా మన పార్టీ వస్తుంది.. అప్పుడు మిమ్మల్నే వలంటీర్లుగా నియమిస్తాం.. ముందు మీరు రాజీనామా చేయండి అంటూ హుకుంలు జారీ చేస్తున్నారు. తాజాగా ప్రత్తిపాడులో 65 మంది వలంటీర్లు ఉండగా వారిలో 59 మంది మూకుమ్మడిగా రాజీనామా చేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వట్టిచెరుకూరు మండలం గారపాడు, కుర్నూతల గ్రామాలలో వలంటీర్లు కొందరు రాజీనామా చేశారు. ఇదే రీతిలో మిగిలిన గ్రామాల్లో కూడా వలంటీర్ల చేత రాజీనామా చేయించే పనిలో వైసీపీ నాయకులు ఉన్నారు.



రంజాన్ వేళలు
ఇఫ్తార్ (సాయంత్రం) 6.27(బుధవారం)
సహారీ (ఉదయం) -- (గురువారం)

కోడ్‌కు తూట్లు

- ఆలయంలో వైసీపీ కండువాతో అభ్యర్థి పూజలు
- పూర్ణకుంభంతో స్వాగతంపై విమర్శలు



పాత శివాలయంలో వైసీపీ కండువాతో అభ్యర్థి హనిమిరెడ్డి

అద్దంకి, ఏప్రిల్ 9: ఎన్నికల నిబంధనలకు వైసీపీ నేతలు తూట్లు పొడుస్తున్నారు. ఆలయాలను కూడా అధికార పార్టీ నేతలు వదలడంలేదు. ఉగాది పండుగ సందర్భంగా వైసీపీ అద్దంకి నియోజకవర్గ అభ్యర్థి పాణెం చినహనిమిరెడ్డి మంగళవారం పట్టణంలోని పాత శివాలయంలో పూజలకు హాజరయ్యారు. వైసీపీ కండువాను ధరించి మరీ ఆయన ఆలయానికి వచ్చి ప్రదక్షిణలు చేయడంతో పాటు పూజలు చేశారు. పార్టీ కండువా ధరించి వచ్చిన హనిమిరెడ్డికి పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలకడం విమర్శలకు తావిచ్చింది. కోడ్ అమలులో ఉండగా వైసీపీ కండువాలతో ఆలయంలోకి రావడం.. అలా వచ్చిన వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలకడంపై భక్తులు మండిపడుతున్నారు.

చెక్‌పోస్టుల వద్ద పోలీసు తనిఖీలు

బాపట్లరూరల్, ఏప్రిల్ 9: సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా చెక్‌పోస్టుల వద్ద కేంద్ర సాయుధ బలగాల తో పోలీసులు మంగళవారం ముమ్మర తనిఖీలు చేపట్టారు. మద్యం, నగదు, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడానికి అవకాశం ఉన్న ఇతర వస్తువులు, బహుమతుల రవాణాను అరికట్టడానికి చెక్‌పోస్టులు, సమస్యాత్మక ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలు ఎన్నికల వరకు నిరంతరం కొనసాగతాయని పోలీసు అధికారులు తెలిపారు. ద్విచక్రవాహనాలు, కార్లు, గూడ్స్ వాహనాలు, బస్సులు, ఇతర అనుమానిత వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని, నగదును, ఇతర వస్తువులను సీజ్ చేస్తున్నట్లు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

ఆమంచి.. కాంగ్రెస్‌కు జై

- త్వరలో షర్మిల సమక్షంలో పార్టీ ప్రవేశం
- త్వరలో పీసీసీ చీఫ్‌తో చీరాలలో బహిరంగ సభ
- ఆత్మీయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కృష్ణమోహన్

చీరాల, ఏప్రిల్ 9: రాజకీయ వివాదాలకు కేంద్ర బిందువు.. విలక్షణ అడుగులు, నిర్ణయాలకు పెట్టింది పేరైన మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణ మోహన్ తాజాగా కాంగ్రెస్‌కు జై కొట్టారు. ఇటీవల వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి ఆయన రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన తన రాజకీయ అడుగులు ఎటు అన్న సందేహానికి తెరదించారు. చీరాలలో పోటీ చేయడమే తన ధ్యేయమన్న ఆయన కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లేందుకు నిర్ణయించుకున్నారు. ఈ మేరకు వేటపాలెం మండలం పందిళ్లపల్లిలోని తన నివాసంలో మంగళవారం అనుచరులు, అభిమానులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి రాజకీయ నిర్ణయాన్ని ప్రకటించారు. టీడీపీ, వైసీపీలకు సమదూరం పాటిస్తానని తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ తనకు ఎంతో విలువ ఇచ్చారని చెప్పారు. ఆలోచనపరంగా, సిద్ధాంతపరంగా ఆయా పార్టీలలో ఉన్నప్పుడు ఎదురైన పరిస్థితుల నేపథ్యంలో ఆ పార్టీల్లో ఇమడలేక బయటకు వచ్చినట్లు వివరించారు. ఈ పరిస్థితుల్లో అభిమానులు, అనుచరుల సూచనల మేరకు జాతీయ పార్టీ అయితే బాగుంటుందని కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నట్లు ఆమంచి స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీలో ఉంటానని, తనను గెలిపించాలని కోరారు. త్వరలో పీసీసీ చీఫ్ షర్మిలను కలిసి, సమయం తీసుకుని చీరాల నియోజకవర్గంలో బహిరంగ సభ ఏర్పాటు చేస్తామన్నారు. ఆ సందర్భంగా తాను, తన శ్రేణులు ఆ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరతామన్నారు. ఎమ్మెల్యే బలరాం, ఆయన తనయుడు వెంకటేశ్ ఆర్థిక దోపిడీ, అరాచకాలకు పాల్పడ్డారని విమర్శించారు. వారి చర్యలను టీడీపీ కూటమి అభ్యర్థి కొండయ్య ఏ మాత్రం ఖండించలేదన్నారు. తానెప్పుడు ఆర్థిక బలం, కుల బలం గురించి ఆలోచించలేదన్నారు. భావసారూప్యం ఉన్న ప్రతి ఒక్కరిని తన అభిమానులు, శ్రేయోభిలాషులుగానే భావిస్తానన్నారు.

నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు

మాజీ ఎమ్మెల్యే ఆమంచి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరేందుకు తీసుకున్న నిర్ణయంపై రాజకీయవర్గాలతో పాటు ఆయన సానుభూతిపరుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. టీడీపీకి, వైసీపీకి సమదూరం అనిచెప్పటం పాత పక్కీయేనంటున్నారు. అది కొత్త సీసాలో పాత సారా అన్న చందంగా ఉందంటూ వ్యాఖ్యానిస్తున్నారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఆమంచి నవోదయం పార్టీ(ఆటోగుర్తు)పై పోటీ చేశారు. గెలిచి టీడీపీలోకి వస్తానని టీడీపీ వారికి, వైసీపీలోకి వస్తానని వైసీపీ వారికి నమ్మించారు. అప్పట్లో ఆ ఫార్ములా సత్ఫలితాలనిచ్చింది. ఇప్పుడు అదే ఫార్ములా ప్రయోగిస్తున్నారు. తన గెలుపు, ఓటమి అనేది పక్కన పెడితే కరణంని ఓడించడమే అంతిమ లక్ష్యంగా ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమంచి ముందు రెండు మార్గాలున్నాయి. తను నేరుగా గెలవడం ఒక మార్గం. లేదా వైసీపీ ఓటు బ్యాంకును భారీగా చీల్చి కరణంను ఓడించడం. ఈ రెండు మార్గాల్లో ఏ మార్గం ఎంచుకుంటారనే విషయమై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్

తాగునీటికి కటకట

పశ్చిమ ప్రకాశంలో పరిస్థితి దారుణం

అడుగంటిన భూగర్భజలం, వట్టిపోతున్న బోర్లు

ఎండిన ఎస్ఎస్ ట్యాంకులు

చెరువులు.. పనిచేయని పథకాలు

వందలాది గ్రామాల్లో దాహం కేకలు

అరకొరగా ట్యాంకర్లతో సరఫరా

మరోపక్షం తర్వాత మరింత తీవ్రం కానున్న నీటి సమస్య

సాగర్ నీటిపైనే ఆశలు.. అన్నీ అనుమానాలే!

ఒంగోలు, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజానీకం తాగునీటి కోసం తల్లడిల్లిపోతున్నారు. ప్రధానంగా యర్రగొండపాలెం, మార్కాపురం, దర్శి నియోజకవర్గాల్లో సమస్య తీవ్రంగా ఉండగా కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాల్లోనూ తాగునీటి ఎదడి తరుముకొస్తోంది. ఆ ప్రాంతంలో అధికభాగం భూగర్భజలాలు. కాగా వర్షాలు లేక భూగర్భజలాలు అడుగంటి వేలాది బోర్లు ఎండిపోయాయి. ఇక సాగర్ డ్యామ్ నుంచి ఏడాదికి పైగా అరకొరగానే నీటి విడుదల జరుగుతుండటంతో ఎస్ఎస్ ట్యాంకులు, చెరువులు ఎండిపోయాయి. దీంతో వందలాది గ్రామాల్లో తాగునీటి కోసం జనం ఇక్కట్లు పడుతున్నారు. అధికారిక లెక్కల ప్రకారమే ప్రస్తుతం పశ్చిమ ప్రాంతంలోని మార్కాపురం, దర్శి, వైపాలెం నియోజకవర్గాల్లోని పది మండలాల్లో 182 గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. అందులో 58చోట్ల ప్రస్తుతం ట్యాంకర్లతో అరకొరగా సరఫరా చేస్తుండగా మరో 84 గ్రామాల్లో సరఫరా అనుమతి కోరుతూ ప్రభుత్వానికి కలెక్టర్ లేఖ రాశారు. వాటిల్లో నీటి సరఫరాకు అనుమతి లభించింది. అయితే వాస్తవ పరిస్థితి పరిశీలిస్తే మరో వందకు పైగా గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగానే కనిపిస్తోంది. అదేసమయంలో రానున్న నెల రోజుల్లో సమస్య మరింత తీవ్రమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. పుల్లలచెరువు, పెద్దారవీడు, మార్కాపురం, కేకేమిట్ల, వైపాలెం మండలాలు ఇంచుమించు అన్ని గ్రామాల్లోనూ తాగునీటి కోసం జనం తల్లడిల్లిపోతున్నారు.

పట్టణాల్లో సమస్య తీవ్రం

దర్శి, మార్కాపురం, వైపాలెం, కనిగిరి. దోర్నాల, పొదిలి, కంభం పట్టణాల్లోనూ తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. జిల్లాలో 885 మి.మీ సాధారణ వర్షపాతం కాగా 2022-23లో 855మి.మీ. కురిసింది. తద్వారా 407 టీఎంసీల వర్షపు నీరు రాగా అందులో 41 టీఎంసీలు గ్రౌండ్ వాటర్‌గా మారి భూగర్భ జలమట్టం సుమారు 12.71 మి.మీ.గా ఉంది. అదే 2023-24లో చూస్తే 40శాతం తక్కువ వర్షం కురిసింది. 513 మి.మీ మాత్రమే వర్షపాతం నమోదుకాగా 242 టీఎంసీలు మాత్రమే వర్షపు నీరు వచ్చింది. అందులో 24 టీఎంసీలు భూగర్భజలంగా మారాయి. అలా దాదాపు 17 టీఎంసీలు భూగర్భ జలం తగ్గగా అందులో అధికభాగం వ్యవసాయ అవసరాలకు వినియోగించారు. దీంతో భూగర్భజలాలు 18.39 మి.మీ పడిపోయాయి. అలా సగటున జిల్లాలో భూగర్భజలమట్టం 5.68 మి.మీ. తగ్గగా చాలా మండలాల్లో 40 నుంచి 65 మీటర్ల వరకు పడిపోయింది. ఫలితంగా చాలా గ్రామాల్లో సాధారణ బోరే కాక వెయ్యి అడుగుల లోతున వేసిన డీప్ బోర్లు సైతం ఎండిపోయాయి. పలు రక్షిత నీటి పథకాలు, మినీ రక్షిత నీటి పథకాలు పనిచేయడం లేదు. ఇలాంటివి జిల్లాలో మొత్తం మూడువేల వరకు ఉండగా వాటిలో దాదాపు ఐదువందల వరకు పనిచేయడం లేదు. ఇక జిల్లాలో ఉన్న 24వేల బోర్లలో ఇంచుమించు ఆరు వేల వరకు ఎండిపోయాయి. దీంతో అనేక గ్రామాల్లో నీటి కోసం జనం ఆల్లాడిపోతున్నారు.

> వేసవి ప్రారంభంలోనే నీటి కటకట నెలకొంది. ప్రధానంగా ప్రశ్చిమ ప్రకాశంలో ప్రజలు తాగునీటి కోసం గగ్గోలు పెడుతున్నారు. పాలకుల నిర్లక్ష్యంతో నిత్యం రోడ్డెక్కుతున్నారు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావంతో గ్రామాలలో బోర్లు అడుగంటి నీరందడం లేదు. వైసీపీ నేతల కక్కుర్తితో ట్యాంకర్ల నీటి సరఫరా ఆగింది. ప్రజలు తీవ్ర మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. సమస్య ఉన్న గ్రామాలకు ట్యాంకర్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించిన పాలకులు కొన్ని గ్రామాలకు అదీ అరకొరగా ఏర్పాటు చేసి నీటిని సరఫరా చేస్తున్నారు. కొన్ని ఆవాసాలకు ఇటీవల సరఫరాను పునరుద్ధరిస్తామని ప్రకటించినా శూన్యం. మొత్తంగా సాగర్ నీరు సమృద్ధిగా అందితేనే ఈ సమస్యకు పరిష్కారం లభించేది.. మరి అవి జిల్లాకు ఆ స్థాయిలో రావడం ప్రశ్నార్థకమే.

అరకొరగానే నీటి సరఫరా

అయితే ప్రభుత్వపరంగా యంత్రాంగం మాత్రం అరకొరగా నీటిని సరఫరా చేస్తోంది. సువారు మూడువందలకు పైగా గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండగా ప్రస్తుతం కేవలం 58చోట్ల మాత్రమే ట్యాంకర్లతో సరఫరా జరుగుతోంది. అందులోను



నీళ్ల ట్యాంకర్ కోసం ఎదురు చూస్తున్న వృద్ధులు

ప్రజలకు అవసరమైన మేరకు నీరు ఇవ్వడం లేదు. పది ట్యాంకర్లు అవసరమైన చోట ఐదారు తోలి సరిపెడుతున్నారు. అంతేకాక నీటిపైనా రేషన్ పెట్టారు. సగటున రోజుకు ఒక్కొక్కరికి 40లీటర్ల వంతున నీటి సరఫరా చేయాల్సి ఉండగా తాగునీటి అవసరాల పేరుతో కేవలం 15లీటర్ల ప్రకారం ఇస్తున్నారు. ప్రజల్లో తీవ్ర విమర్శలు రావడంతో 39చోట్ల వారం నుంచి 40 లీటర్ల వంతున పెంచారు. మరో 84 గ్రామాల్లో తక్షణం నీటి సరఫరా చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి కలెక్టర్ దినేష్‌కుమార్ లేఖ రాయగా దానికి అనుమతి లభించింది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ట్యాంకర్లతో నీటి సరఫరా చేసిన వారికి కూడా బిల్లులు సక్రమంగా ఇవ్వలేదు. నాలుగేళ్లగా

> -కనిగిరి ప్రాంతంలో వర్షాభావంతో భూగర్భజలాలు రోజురోజుకూ అడుగంటిపోతున్నాయి. దీంతో మున్సిపాలిటీ వాటర్ ట్యాంకర్ నీరే దిక్కయింది. ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని, అరకొరగా నీళ్లిస్తున్నారని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. తెల్లారకముందే ట్యాంకర్ కోసం వీధుల్లో ఎదురుచూసే పరిస్థితి దాపురించింది. నగర పంచాయతీలో 20 వార్డులు ఉండగా 45 వేల జనాభా, 12వేల నివాసగృహాలు, నివాసగృహాల్లోని 6వేల బోర్లు నిలువునా ఎండిపోయాయి. దీంతో ప్రజలకు నీటి ఇక్కట్లు తప్పడం లేదు.
>
> -గ్రామాల్లోని ప్రజల దాహార్తి నిమిత్తం దొనకొండ మండలంలోని చందవరం గ్రామ సమీపంలోని సాగర్ కెనాల్ వద్ద నిర్మించిన రెండు మంచినీటి స్టోరేజీలు పూర్తిగా అడుగంటాయి. దీంతో సాగర్ నీటిపై ఆధారపడిన 160 గ్రామాల్లోని ప్రజలు గుక్కెడు నీటి కోసం బిందెలతో పరుగులు తీస్తున్నారు. ప్రస్తుతం స్టోరేజీ అడుగంటడంతో దాదాపు 45రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయింది. వేసవి ప్రారంభంలోనే నీటి సమస్య తీవ్రతరంగా ఉంటే ఏప్రిల్, మే పరిస్థితి తలచుకుంటే భయాందోళనలు కల్గుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
>
> -127 గ్రామాలకు మంచినీరు అందించే దర్శి సమ్మర్ స్టోరేజీ ట్యాంకు పూర్తిగా అడుగంటింది. 2,547 మిలియన్ లీటర్ల పూర్తి సామర్థ్యం కాగా ప్రస్తుతం అడుగుభాగాన 350 మిలియన్ లీటర్లు నీరు నిల్వ ఉంది. ఈ నీరు కూడా రంగు మారి ఉంది. దర్శి సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో అడుగంటిన నీరు సక్రమంగా శుద్ధి చేయకుండా ప్రజలకు సరఫరా చేస్తున్నారు. దీంతో వస్తున్న కొద్దిపాటి నీరు కూడా తాగడానికి వీలుపడడం లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే కొంతకాలానికి స్కీమ్ మూతపడే ప్రమాదం ఉంది.

రూ.140 కోట్లు పెండింగ్ ఉండగా రెండు విడతలుగా ఇటీవల రూ.120 కోట్లు ఇచ్చారు. ఇంకా రూ.20 కోట్లు పెండింగ్ ఉండగా ప్రస్తుతం మరో రూ.20 కోట్లు అవసరంగా సమచారం.

సాగర్ నీరు అంతంతమాత్రమే

దాదాపు ఏడాది కాలంగా సాగర్ నీటి సరఫరా సరిలేక జిల్లాలోని మిగతా ప్రాంతాల్లోనూ నీటి సమస్య తీవ్రంగా ఉంది. సాగర్ కాలువల నీరు ఆధారంగా జిల్లాలో ఉన్న 12 సామూహిక రక్షిత నీటి పథకాలు(సీపీడబ్ల్యూ స్కీం)లో ఏ ఒక్కటి సరిగా పనిచేయడం లేదు. వాటికి నీటి వనరులైన సాగర్ నీటి ఆధారిత సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు అడుగంటిపోయాయి. దర్శి ప్రాంతంలో దొనకొండ మండలంలో ఉన్న ఎస్ఎస్ ట్యాంకులు ఖాళీ అయ్యాయి. అక్కడి చందవరం-2 ఎస్ఎస్ ట్యాంకు అడుగంటిపోవడంతో అక్కడి నుంచి నీటి సరఫరా జరిగే కనిగిరి, పొదిలి, హెచ్ఎంపాడు మండలాల్లోని 120 గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయింది. దర్శి ఎన్ఏపీ ట్యాంకు నుంచి అరకొరగా నీరు వస్తుండటంతో దర్శి, ముండ్లమూరు, పొదిలి మండలాల్లోని గ్రామాలకు రెండు మూడు రోజులకొకసారి ఇస్తున్నారు.

చందవరం-1, కురిచేడు ఎస్ఎస్ ట్యాంకులతోపాటు పుల్లలచెరువు, దర్శి మండలంలోని ట్యాంకుల పరిస్థితి అలాగే ఉంది. ఒంగోలుతోపాటు పలు ప్రాంత పట్టణాలు, గ్రామాలకు నీరిచ్చే రామతీర్థం రిజర్వాయర్ అడుగంటి పోయింది. సాగర్ నుంచి నీరు విడుదల చేసిన నేపథ్యంలో అవి సక్రమంగా జిల్లాకు చేరి నీటివనరులకు చేరుతాయా అన్న అనుమానాలు జిల్లావాసుల్లో వ్యక్తమవుతున్నాయి.

రిటర్నింగ్ అధికారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

» వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణ

గిద్దలూరు టౌన్, ఏప్రిల్ 9 : ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వైసీపీకి స్థానిక రిటర్నింగ్ అధికారి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ కిసాన్‌మోర్చ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు పిడతల వెంకట రమేష్‌కుమార్‌రెడ్డి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇటీవల అర్ధవీడులో నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ అభ్యర్థి నాగార్జునరెడ్డి మసీదులో దువా నిర్వహించారు. కార్యక్రమానికి వైసీపీ కండువాలు వేసుకొని హాజరై ప్రచారం చేశారు. అందుకు సంబంధించి పత్రికల్లో కథనాలు వచ్చినా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. దేవాలయం, మసీదులలో పార్టీల సమావేశం ఏర్పాటుపై తమ ఫిర్యాదును పట్టించుకోలేదన్నారు. అలాగే గిద్దలూరు మండలం పరమేశ్వర్‌నగర్‌లో టీడీపీ నాయకుడి హత్యకు సంబంధించి ఫిర్యాదులు ఉన్నప్పటికీ స్థానిక అధికారులపై ఇంతవరకు చర్యలు తీసుకోలేదన్నారు.

వైఎస్ఆర్‌సీపీ గూండాలు హత్య చేశారని, ఇందుకు సంబంధించి బాధితులు ఇచ్చిన ఫిర్యాదును పక్కనపెట్టి కేసును పక్కదోవ పట్టించారన్నారు. విచారణ అధికారిని మార్చి ఉన్నతాధికారులతో విచారించాలని కుటుంబసభ్యులు కోరినా ఇంతవరకు చర్య లేదన్నారు. ఇదిలావుండగా ఎన్నికల ప్రచారాలకు సంబంధించి టీడీపీకి సరిగ్గా అనుమతులు ఇవ్వడం లేదన్నారు. వైఎస్ఆర్‌సీపీ వారు అనుమతులు తీసుకోకుండా కార్యక్రమాలు చేపట్టినా వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇప్పుడు ఉండే ఆర్‌వోతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దోర్నాలకు వచ్చిన పుడు ఆర్‌వోతో వ్యక్తిగతంగా మాట్లాడాడన్నారు. అందుచేతనే వైసీపీ వారికి ఆర్‌వో అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ విషయాలపై జిల్లా కలెక్టర్‌కు రమేష్‌రెడ్డి ఫిర్యాదు చేస్తూ ఆర్‌వోను మార్చాలని లిఖితపూర్వకంగా ఫిర్యాదు పంపించారు.

పర్చూరు కాంగ్రెస్ అభ్యర్థిగా శివ శ్రీలక్ష్మిజ్యోతి



పర్చూరు, ఏప్రిల్ 9: పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా నల్లగొర్ల శివ శ్రీలక్ష్మీ జ్యోతిని ఆ పార్టీ ప్రకటించింది. మంగళవారం కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. అందులో చీరాల మండలం పిట్టువారిపాలెం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ శ్రీలక్ష్మి జ్యోతిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేసింది. మహిళా అభ్యర్థిగా పర్చూరు నియోజకవర్గానికి ప్రకటించం విశేషం.

రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

చీరాలటౌన్, ఏప్రిల్ 9 : రైలు ప్రమాదంలో గుర్తు తెలియని సుమారు 40 ఏళ్ల వ్యక్తి మృతి చెందారు. మృతదేహం అరకిలో మీటరు వరకు రైలు చక్రానికి చుట్టుకుని వెళ్లిన సంఘటన మంగళవారం రాత్రి ఐఎల్‌టీడీ గెస్ట్‌హౌస్ సమీపంలో జరిగింది. అందిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తి తిరుపతి నుంచి విజయవాడ వైపు వెళ్లే ప్రత్యేక రైలు ఢీకొని మృతిచెందారు. ఈమేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. అతడిని స్థానికుడుగా అనుమానిస్తున్నారు.

ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం

» శిక్షణ తరగతులను విస్మరించిన పీఓ, ఏపీఓలు

» కలెక్టర్ సీరియస్


ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 9: సార్వత్రిక ఎన్నికల నిర్వహణ పట్ల అధికార యంత్రాంగం నిర్లిప్తత వీడటం లేదు. ఎన్నికల సంఘం పరిధిలో పనిచేస్తున్నామనే భావన కూడా లేని పరిస్థితి ఏర్పడింది. వచ్చేనెల 13వతేదీన పోలింగ్ జరగనుండటంతో జిల్లావ్యాప్తంగా పీఓలు, ఏపీఓలకు జిల్లా ఎన్నికల అధికారి నేతృత్వంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. పిఓలు, ఏపిఓలుగా నియమితులైన అధికారులు శిక్షణ తరగతులకు గైర్హాజరుకావడంపై కలెక్టర్ దినేష్‌కుమార్ సీరియస్‌గానే పరిగణిస్తున్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు(ఈవీఎం) నిర్వహణతోపాటు ఎన్నికల సంఘం మార్గదర్శకాలపై అవగాహన కల్పించేందుకు ఈనెల 5,7 తేదీల్లో రెండు విడతలుగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈనెల 5న ఒంగోలులో జరిగిన శిక్షణలో స్వయంగా కలెక్టర్ పాల్గొన్నారు. ఆ రోజు జరిగిన తరగతులకు సుమారు 59మంది పీఓలు, ఏపీఓలు గైర్హాజరయ్యారు. ఇంకొకవైపు శిక్షణకు జీఆర్ఆర్ డివిజన్-2లోని ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఇంజనీర్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న మోతే రామారావు మద్యం తాగి రావడంతో ఎన్నికల అధికారి గుర్తించారు. తరగతుల్లో తడబాటు పడుతుండటంతో దినేష్‌కుమార్ సీరియస్‌గా పరిగణించి విచారణకు ఆదేశించారు. ఆ విచారణలో మద్యం తాగి పాల్గొన్నట్లు నిర్ధారించి సస్పెండ్ చేశారు.

మరోవైపు జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో జరిగిన శిక్షణలో సుమారు 70మంది పీఓలు, ఏపీఓలు గైర్హాజరైనట్లు గుర్తించారు. అలా ఈ తరగతులకు 129మంది గైర్హాజరు అయినట్లు నిర్ధారించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ సంజాయిషీ నోటీసులు ఇస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఈవీఎంల నిర్వహణలో అనేక మార్పులు రావడంతో వాటన్నింటిపై ట్రైనర్ల ద్వారా ఏ విధంగా పోలింగ్ నిర్వహించాలో ఈ శిక్షణ ఇస్తున్నారు. ఇంకొకవైపు సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపర్చుకోవడం ద్వారా పోలింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహించేందుకు ఎంతో ఉన్నతాశయంతో ఏర్పాటుచే సిన ఈ శిక్షణ కార్యక్రమానికి గైర్హాజరుకావడాన్ని ఎన్నికల అధికారి తీవ్రంగా పరిగణించి సంజాయిషీ నోటీసులు ఇచ్చారు.

సంస్కృతి, సంప్రదాయాకు ప్రతీక ఉగాది

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 9: తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఉగాది పండుగ అని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ పేర్కొన్నారు. శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జేసీకి ముందుగా వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేదపండితులు మఠంపల్లి దక్షిణామూర్తి పంచాంగ పఠనం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జేసీ గోపాలకృష్ణ మాట్లాడుతూ వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా లక్కవరం శ్రీప్రసన చెన్నకేశవస్వామి ఆలయంలో అర్చకునిగా పనిచేస్తున్న నడింపల్లి సాంబసదాప్రసాదరావు, కాకుటూరివారిపాలెంలో శ్రీకోదండరామ ఆలయంలో అర్చకునిగా పనిచేస్తున్న పరాంకుశం సత్యనారాయణాచార్యులు, ఒంగోలులోని కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ అర్చకుడు పిన్నెల్లి చంద్రశేఖరశర్మలను దేవదాయశాఖ తరుపున సత్కరించి ఒక్కొక్కరికి రూ.10116, నూతన వస్త్రాలను బహూకరించారు. అనంతరం కవిసమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ విద్యాధికారి సామా సుబ్బారావు, దేవదాయశాఖ అధికారి కె.జనార్దన్‌రెడ్డి, ఆర్డీవో సుబ్బారెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులు ఇంటింటి ప్రచారం



మాట్లాడుతున్న కూటమి ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్

పిట్టలవానిపాలెం, ఏప్రిల్ 9: మండలంలోని సంగుపాలెం కోడూరు, కోమలి, భవనవారిపాలెం గ్రామపంచాయతీలలో మంగళవారం సాయంత్రం బాపట్ల నియోజకవర్గ, బాపట్ల పార్లమెంట్ బీజేపీ, జనసేన, తెలుగుదేశం కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వేగేశన నరేంద్రవర్మ, తెన్నేటి కృష్ణప్రసాద్‌లు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయా గ్రామపంచాయతీలలో ఇంటింటికెళ్ళి వచ్చే ఎన్నికలలో కూటమి పార్టీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయా గ్రామపంచాయతీలలోని పలు చర్చిలలో, దేవాలయాలలో పార్టీనాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రార్థనలు, పూజలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో పొందుపరిచిన బాబుష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటి పథకాలను అమలు చేస్తారని ఓటర్లకు పార్టీ కరపత్రాలను అందజేశారు.

ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వేగేశననరేంద్రవర్మ, తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల కోసం మేనిఫెస్టోలో పొందుపరిచిన తల్లికి వందనం పేరుతో మీఇంట్లో ఎంతమంది పిల్లలు ఎంతమంది చదువుకుంటే వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు ఇవ్వనున్నట్టు చెప్పారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1500 అందజేయనున్నట్టు తెలిపారు. బీసీలకు రక్షణ చట్టం కింద వారికి అన్నివిధాలుగా అండదండలు అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నామన శివన్నారాయణ, కృష్ణమూర్తిరాజు, ఖాజీపాలెం టీడీపీ యువనాయులు కొత్తపల్లి పృధ్విరాజు, ఖాజీపాలెం గ్రామ టీడీపీ అధ్యక్షుడు దండు శ్రీనివాసరాజు, మెండు చంటి, టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ అఫ్జల్, లక్ష్మంరాజు వెంకటపతిరాజు, మంతెన వెంకటపతిరాజు, మహ్మద్ ఖాశీం, డాక్టర్ గ్లోరియానేట్ సోపాటి, కలకోట కిషోర్‌రెడ్డి, కనుమూరి సాంబమూర్తిరాజు, మోదుగుల శంకరరెడ్డి, జాలాది లోకరాజ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం భద్రతా వైఫల్యంపై సీరియస్

» విచారణ చేపట్టిన ఎస్పీ

» కేసు నమోదు

» మానసిక రోగి అంటున్న పోలీసులు

ఒంగోలుక్రైం,ఏప్రిల్ 9: ముఖ్యమంత్రి పర్యటనలో భద్రత వైఫల్యంపై పోలీసు ఉన్నతాధికారులు సీరియస్‌గా పరిగణిస్తున్నారు. బస్సు యాత్ర సందర్భంగా మార్కాపురం నియోజకవర్గంలోని దొనకొండ క్రాస్‌రోడ్డులో ముఖ్యమంత్రి కాన్వాయ్‌లో గల బుల్లెట్ ప్రూఫ్ కారు అద్దాన్ని వైసీపీ కార్యకర్త మద్యం మత్తులో ధ్వంసం చేశాడు. కంభాలపాడుకు చెందిన విష్ణు అనే యువకుడు బేల్దారి పనులు చేస్తుంటాడు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సభకు పూటుగా మద్యం తాగి వచ్చాడు. సీఎం ప్రసంగం కొనసాగిన సమయంలో కాన్వాయ్‌లో ఉన్న బులెట్‌ప్రూఫ్ కారు వద్దకు వెళ్లి అద్దంపై బలంగా బాదాడు. ఆ సమయంలో అక్కడ ఉన్న పోలీసులు అతనిని విచారించి వదిలేశారు. మరలా పావుగంట తర్వాత ముఖ్యమంత్రి సభప్రాంగణం వద్ద నానా యాగి చేసాడు. తాను ముఖ్యమంత్రితో మాట్లాడాలి అంటూ గొడవ చేశాడు. పోలీసులు రెండు ఘటనలను అంత సీరియస్‌గా తీసుకోలేదు. అయితే సమాచారం మీడియాలో వచ్చిన తరువాత ఉన్నతాధికారులు రంగంలోకి దిగిపోయారు. ఈమేరకు ఎస్పీ స్వయంగా విచారణ చేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపించే పనిలో పడ్డారు.

మానసిక రోగి అని చెబుతున్న పోలీసులు

ముఖ్యమంత్రి కాన్వాయ్ కారు అద్దం ధ్వంసం చేసిన విష్ణు మానసిక రోగిగా పోలీసులు చెబుతున్నారు. విష్ణు మాత్రం తాను పూటుగా మందు తాగి ముఖ్యమంత్రికి తన సమస్యలు చెప్పుకునేందుకు యత్నించానని అంటున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సోమవారం ఒంగోలు రిమ్స్‌కు తీసుకొచ్చి పరీక్షలు చేయించుకుని తీసుకెళ్లారు. మానసిక రోగి అయితే ఆ యువకుడికి చికిత్స చేయించకుండా తీసుకెళ్లి అతని తల్లిదండ్రులకు పోలీసులు అప్పగించడం ఏమిటి అన్న అనుమనాలు వ్యక్తమవుతున్నాయి.

భద్రతా వైఫల్యం...

సీఎం కాన్వాయ్‌లో ఉన్న కారును ధ్వంసం చేయడం భద్రతా వైఫల్యంగానే పోలీసు ఉన్నతాధికారులు పరిగణిస్తున్నారు. మానసికరోగి అయినప్పటికి కాన్వాయ్ వద్దకు వెళుతుంటే ఆ ప్రాంతంలోని పోలీసు అధికారులు సిబ్బంది చోద్యం చూడటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదేవిధంగా కారు అద్దం ధ్వంసం చేసిన తరువాత కూడా పోలీసులు ఆ యువకుడిని అదుపులోకి తీసుకోకపోవడం ఏమిటి అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. తిరిగి పావుగంట తరువాత అదే ప్రాంతంలో బారికేడ్ల వద్ద ఆ యువకుడు నానా యాగి చేసాడు. అప్పుడు కూడా పోలీసులు వదిలేశారు. ఉన్నతాధికారులు ఆ ఘటనపై సీరియస్ అయిన తరువాత సోమవారం కేసు నమోదు చేశారు.

ఘటనపై విచారణ

కాన్వాయ్‌లో ఉన్న బులెట్‌ప్రూఫ్ కారు అద్దం పగలగొట్టిన ఘటనపై ఎస్పీ స్వీయ విచారణ చేపట్టినట్లు తెలిసింది. ఆ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న సీఐ, ఇద్దరు ఏఎస్సైలతో పాటుగా పొదిలి సీఐ, ఎస్సైలను విచారణ చేసినట్లు సమాచారం. దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక పంపిచే పనిలో ఉన్నారు. ఈమేరకు సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని పోలీసు శాఖలో ప్రచారం జరుగుతోంది.స్తున్నారు.స్తున్నారు.9కెఒ ఎన్‌డీఏ5: గోతిలో పడిన ద్విచక్రవాహనం

పండుగ పూట విషాదం

» రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి

» ఓ వివాహిత పిల్లలను తీసుకుని అత్తింటికి వెళుతుండగా ప్రమాదం

» అదుపుతప్పి మూలమలుపులో ఉన్న గోతిలో పడిన స్కూటీ

» తల్లికి గాయాలు, కొడుకుకు తప్పిన ప్రమాదం



మరణించిన యశస్వినిలక్ష్మీ

కొండపి, ఏప్రిల్ 9 : పండుగ పూట ఓ పేదకుటుంబంలో విషాదం నెలకొంది. పుట్టింటి నుంచి మెట్టినింటికి ఇద్దరు పిల్లలతో స్కూటీపై వెళ్తున్న ఓ వివాహిత ప్రమాదబారినపడ్డారు. రోడ్డుమూలమలుపులో ఉన్న గోతిలో పడడంతో కుమార్తె అక్కడికక్కడే చనిపోయింది. ఈ సంఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే... గోగినేని శాంతి తన ఇద్దరు పిల్లలను తీసుకుని పుటిల్లు అయిన కందుకూరు సమీపంలోని కొండముడుసుపాలెం నుంచి గోగినేనివారిపాలెంలో ఉన్న అత్తింటికి తన ద్విచక్రవాహనంపై బయలుదేరింది. మార్గమధ్యలో కట్టుబడివారిపాలెం-వెన్నూరు మధ్య మూలమలుపు వద్ద ఎదురుగా ఉన్న గోతిలోకి బైక్ దూసుకెళ్లడంతో శాంతితోసహా ఇద్దరు పిల్లలు పల్టీ కొట్టారు. వీరిలో కూతురు యశస్విని లక్ష్మి(9) ఘటనాస్థలంలోనే మరణించగా, కొడుకు దేవాన్స్‌కు దెబ్బలు తగిలాయి. అపస్మారక స్థితిలో ఉన్న తల్లిని, ఉలుకూ పలుకూ లేక పడి ఉన్న అక్కను చూసి ఆ బాబు పెద్దగా ఏడుస్తుండగా దారినపోయేవారు గుర్తించారు. గోతి నుంచి బయటకు తీసుకొచ్చారు. వెంటనే 108 వాహనానికి సమాచారం అందించారు. వారు బాధితులను ఒంగోలు ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లారు. మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. గోగినేనివారిపాలెంలో ఉన్న భర్త సురేష్ ప్రమాదం విషయం తెలుసుకుని ఆగమేఘాల మీద అక్కడకు వచ్చాడు. ఆ సంఘటన చూసి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. సురేష్, శాంతి ఇరువురు కొండపిలో ఫ్రూట్ జ్యూస్ షాను నడుపుతున్నారు. ఉగాది పండుగపూట చిన్నారి మృతి ఆ కుటుంబంలో శోకాన్ని మిగిల్చింది. గతంలోనూ అక్కడ పలు ప్రమాదాలు జరిగాయని కట్టుబడివారిపాలెం వాసులు తెలిపారు.

ఆ గోతిలో పడి జరిగిన ప్రమాదాల్లో నలుగురు మరణించారని, పలువురికి గాయాలయ్యాయని చెప్పారు. ఆర్‌అండ్‌బీ అధికారులకు మలుపు వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని అనేకసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోలేదని విమర్శిస్తున్నారు.

చీరాలలో సమదూరం డ్రామా!

» ఆమంచి మాటలతో విస్తుబోయిన టీడీపీ శ్రేణులు

» వేడెక్కిన రాజకీయం

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

అధికార వైసీపీకి రాజీనామా చేసిన చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి ఎట్టకేలకు కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఆ పార్టీ తరపున పోటీ చేయబోతున్నట్లు వెల్లడించారు. అంతవరకు అందరూ ఊహించిందే అయినప్పటికీ టీడీపీ, వైసీపీలు తనకు సమదూరం అన్నట్లుగా మాట్లాడటం అలాంటి వర్గాల్లో చర్చనీయాంశమైంది. అంతకు మించి ఆయన టీడీపీలో ఉన్న సమయంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తు చేసుకోవటం మరింత చర్చనీయాంశంగా మారింది. ఈ అంశాలు విన్న టీడీపీ శ్రేణులు అయితే విస్తుబోతూ ఆమంచి వైసీపీలో చేరేటప్పుడు, ఆ తర్వాత టీడీపీపైన, బాబుపైన చేసిన విమర్శలను ఆ పార్టీ వర్గీయులపై వేధింపుల తీరును గుర్తుచేసుకుంటున్నారు.

కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే అయిన ఆమంచి 2014లో రాష్ట్ర విభజన నేపథ్యంలో ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఆ ఎన్నికల్లో టీడీపీ, వైసీపీకి వ్యతిరేకంగా గెలుపొందిన ఆమంచి అనంతరం టీడీపీలో చేరారు. ఆయన టీడీపీలో చేరే విషయంలో అనేకమందితో బాబుకు సిఫార్సు చేయించుకున్నట్లు వినికిడి. టీడీపీలో చేరిన తర్వాత చంద్రబాబు అయన కు అమితమైన ప్రాధాన్యత ఇచ్చారు. అయితే 2019 ఎన్నికలకు ముందు ఆకస్మి కంగా వైసీపీలో చేరిపోయారు. 2014లో ఆమంచి అంటే ససేమిరా అన్న జగన్ 2019లో పార్టీలో చేర్చుకోవటం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ గాలి వీచినా చీరాలలో టీడీపీ అభ్యర్థి బలరాం చేతిలో ఆయన ఓడిపోయారు. ఏడాది తర్వాత బలరాం వైసీపీ ప్రభుత్వానికి మద్దతు ప్రకటించి ఆయన కుమారుడిని పార్టీలో చేర్చారు. అయినా జగన్ ఆమంచిని విస్మరించకుండా పర్చూరు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. కొద్దిరోజుల క్రితం ఆయన పర్చూరులో పోటీ చేయలేనని జగన్‌కు చెప్పి ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేశారు. తాజాగా కాంగ్రెస్‌లో చేరబోతున్నట్లు ఆ పార్టీ తరపున చీరాల నుంచి పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్‌లో చేరటం, పోటీ చేయటం పూర్తిగా రాజకీయంగా ఆయన తీసుకున్న వ్యక్తిగత నిర్ణయం. ప్రసుత్తం రాజకీయ నాయకులు పార్టీ మారటం సాధారణమైపోయింది. అయితే ఆమంచి ఇదే తరుణంలో టీడీపీలో ఉండగా బాబు ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తుచేసుకొని గొప్పగా చెప్పుకున్నారు. జగన్ కూడా తగిన గుర్తింపు ఇచ్చాడని చెప్పుకుంటున్నారు. అయితే రెండు పార్టీలకు సమదూరమని చెబుతున్నారు. రెండు పార్టీలపైన, అది నాయకులపైన గాని పల్లెత్తిమాట అనలేదు. ఇదే టీడీపీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. టీడీపీ నుంచి వైసీపీలో చేరిన సమయంలో ఆయన టీడీపీపై దుమ్మెత్తి పోశారు. బాబును అనరాని మాటలు అన్నారు. టీడీపీకి మద్దతుగా ఉన్నారంటూ కొన్ని ప్రతికలు, చానళ్లపై విషంకక్కారు. ఆ తర్వాత కొన్ని సందర్భాల్లో బాబు సామాజికవర్గంపై తీవ్ర పదజాలంతో విమర్శలు చేశారు. మరోవైపు తాను పర్చూరు వైసీపీ ఇన్‌చార్జిగా వెళ్లినా చివర్లో చీరాల టికెట్ కావాలని జగన్‌ను కోరినట్లు వెల్లడైంది. తాను కాకపోయినా చీరాలలో బీసీ అభ్యర్థికి టికెట్ ఇవ్వాలని కోరినట్లుగా ఆయన వర్గీయులు బహిరంగంగానే చెప్పారు. అయితే ప్రస్తుతం ఆమంచి వైసీపీపై గాని జగన్‌పై గాని ఒక్క విమర్శ చేయలేదు. జగన్ తనకు న్యాయం చేశాడే తప్పా అన్యాయం చేయలేదని చెబుతున్నారు. అంతకు మించి వైసీపీ అణచివేత విధానాలను ప్రస్తావించలేదు. దీంతో ఈ అంశాలే అన్నీ రంగాల్లో చర్చనీయాంశమైంది. పైగా టీడీపీ శ్రేణులు గతంలో ఆమంచి చేసిన విమర్శలు గుర్తుచేసుకొని ఇదే కదా ఓట్ల రాజకీయం అంటే అని వ్యాఖ్యానాలు చేస్తున్నారు.

ముళ్లచెట్లతో మూసుకుపోతున్న సాగర్ కాలువ

» తొలగింపు పనుల్లో అధికారుల నిర్లక్ష్యం

» దిగువ ప్రాంతాలకు కదలని నీరు » రైతుల ఆందోళన

మార్టూరు, ఏప్రిల్ 9 : సాగర్ కాలువలో పెరిగిన గడ్డి, నాచు, కొన్నిచోట్ల ఇరు వైపులా పెరిగిన తుమ్మ చెట్లు నీటి ప్రవాహ వేగానికి అడ్డంకి గా మారే అవ కాశాలు కనిపిస్తున్నాయి. కొన్ని చోట్ల కాలువలో రాళ్లు, రప్పలు లేచి కుప్పలుగా ఉన్నాయి. కోనంకి ఎన్నెస్పీ పరిధిలో బొల్లాపల్లి జీఎస్‌టీ వద్ద తూర్పు వైపున కాలువలో చిల్ల చెట్ల కారణంగా కాలువ వెడల్పు సగానికి సగం కనబడకుండా మారింది. కాలువలో పెరిగిన గడ్డి కారణంగా పచ్చగా కనిపిస్తున్నాయి. మరో రెండు మూడు రోజులలో సాగర్ కాలువకు విడుదలైన జలాలు కోనంకి ఎస్ఎస్‌పీ పరిధిలోని కాలువలకు వచ్చే అవకాశం ఉంది. గ్రామాలలో తాగునీటి నిమిత్తం మంచినీటి చెరువులను నింపడానికి సాగర్ జలాలను విడుదల చేశారు. రెండు నెలలు క్రితం కూడా సాగర్ జలాలును విడుదల చేశారు. కొన్ని చోట్ల సాగర్ కాలువలో పరిస్థితి అధ్వానంగా ఉంది. రాజుపాలెం మేజర్ నుంచి ఇసుకదర్శి, వలపర్ల, నాగరాజుపల్లి వైపు వచ్చే మైనర్ కాలువలో కొన్ని చోట్ల మట్టి కుప్పలు ఏర్పడడంతో పాటు చిల్ల చెట్లు కూడా పెరిగాయి. మేజర్‌లో నీటి ప్రవాహం సక్రమంగా జరగడం లేదని ముందస్తుగా మార్టూరు పంచాయతీ వారు రెండు రోజుల కిందట ఎక్స్‌కవేటర్‌తో మరమ్మతు పనులు చేయించారు. యద్దనపూడి మేజర్, చిమ్మిరిబండ మైనర్, నూతలపాడు మైనర్ తదితర ప్రదేశాలలో మాత్రం నీటి ప్రవాహానికి ఇబ్బంది లేదు. నాలుగేళ్లలో కాలువలో చిన్నపాటి మరమ్మతులను కూడా అధికారులు చేపట్టలేదు. యద్దనపూడి మండలం పూనూరు గ్రామ సమీపంలోని మైనరు కాలువలో దాదాపుగా 10 అడుగుల మేర ఒక వైపు ఉన్న రక్షణ గోడ పడిపోయింది. ఇంతవరకు దాని మరమ్మతు పనులు చేయలేదు. సాగర్ కాలువకు నీరు వచ్చినప్పుడు అక్కడి గోడ పడిపోవడంతో నీరు ప్రక్కకు వెళ్లి పోయే అవకాశం ఉంది. కనీసం చిన్న పాటి మరమ్మతులను కూడా ప్రభుత్వం చేపట్టకపోవడంతో కాలువలు ముళ్ల పొదలతో మూసుకుపోతున్నాయి. దీంతో అరకొరగా వచ్చే సాగర్ నీరు దిగువ ప్రాంతాలకు వెళ్లడంలో ఇబ్బందికరంగా మారిందని రైతులు అంటున్నారు.



బొల్లాపల్లి వద్ద సాగర్ కాలువలో పెరిగిన చిల్ల చెట్లు



పూనూరు మైనర్‌లో పడిపోయిన రక్షణ గోడ



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వాసవీ మహిళలు

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

చినగంజాం, ఏప్రిల్ 9 : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి మహిళలు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని టీడీపీ బాపట్ల పార్లమెంట్ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు మోటుమర్రి రామసుబ్బారావు అన్నారు. ఉగాది సందర్భంగా రంగారావు మెడికల్ షాపు వద్ద వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. వాసవీ వనితా క్లబ్ సభ్యులు మోటుమర్రి రాజ్యలక్ష్మి, వలివేటి రాణి సహాయ సహకారాలతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు క్లబ్ మండల అధ్యక్షులు కోట సుచిత్ర తెలిపారు. వేసవి కాలం ముగిసే వరకు చలివేంద్రం వద్ద మజ్జిగ, మంచినీరు నిరంతరాయముగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ పొట్టి శైలజ. క్లబ్ మండల కార్యదర్శి భయ్యా జ్యోతి, కోశాధికారి మోటుమర్రి శేషకుమారి, నాగజ్యోతి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం

మాజీ మంత్రి జేడీ శీలం



మాట్లాడుతున్న జేడీ శీలం

పర్చూరు, ఏప్రిల్ 9 : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఆపార్టీ బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి, మాజీ మంత్రి జేడీ శీలం అన్నారు. మంగళవారం అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పరిచయ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ పర్చూరు నియోజకవర్గ అభ్యర్థి నల్లగొర్ల శివశ్రీ లక్ష్మీ జ్యోతి హాజరయ్యారు. ఆమెను జేడీ శీలం నాయకులకు పరిచయం చేశారు. జేడీ మాట్లాడుతూ దేశం కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి చెందిందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధిస్తామన్నారు. అనంతరం జోతి మాట్లాడుతూ ఈనెల 11న కార్యకర్తల సమావేశం అనంతరం కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు తోట శివనాగేశ్వరరావు, పోతిన సంతప్, రమరాజు యాదవ్, జానకి రామయ్య, పులిపాటి రవి, రహీం అబ్దుల్, సూర్యబాబు, నాగిరెడ్డి, మౌలాలి, అంబేద్కర్, బాషా, రాంబాబు, మక్కెన సురష్, జయరాజ్ పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా కాం గ్రెస్ పార్టీ తోనే సాధ్యం

అద్దంకి : ఆంధ్రాకు ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మాజీ మంత్రి, బాపట్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జేడీ శీలం అన్నారు. సంజీవనగర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మంగళవారం జేడీ, పార్టీ అభ్యర్థి అడుసుమల్లి కిషోర్ ప్రారంభించారు. ముందుగా బంగ్లా రోడ్డులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా కార్యాలయానికి చేరుకున్నారు. జేడీ మాట్లాడుతూ పార్లమెంట్‌లో ఏపీ వాణి బలంగా వినిపించడానికి, బాపట్ల పార్లమెంట్ సమస్యల పరిష్కారం కోసం ఎంపీ అభ్యర్థిగా తనను గెలిపించాలన్నారు. అడుసుమల్లి కిషోర్ మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గ ప్రజలకు గుంటూరులోని ఓ కార్పొరేట్ వైద్యశాలలో 50 శాతం రాయితీతో వైద్య సదుపాయం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరే సురేంద్ర, చెన్నుపల్లి వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అన్నదానం



అన్నదానం చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్

అద్దంకి, ఏప్రిల్ 9 : అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ప్రతినెలా అమవాస్య రోజు దేసు ఆంజనేయులు, గార్లపాటి శ్రీనివాసరావు సహకారంతో పేదలకు అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేసు పద్మేష్, వాసు గురుస్వామి, తిరుపతిరెడ్డి గురుస్వామి పాల్గొన్నారు.

నేడు కొత్తూరులో బాబీ ఎన్నికల ప్రచారం

బల్లికురవ, ఏప్రిల్ 9 : మండలంలోని కొత్తూరు గ్రామంలో అద్దంకి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా యువనేత గొట్టిపాటి కమల్ కిషోర్ (బాబీ) నేడు బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం చేపట్టనున్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొనాలని మండల నేతలు కోరారు.





గొర్రెపాడులో మహిళలతో మాట్లాడుతున్న కమల్‌కిషోర్ (బాబీ ఫైల్) చవిటిపాలెంలో అవ్వను ఆప్యాయంగా పలుకరిస్తున్న హర్షవర్ధన్ (ఫైల్)

ప్రచారంలో ముచ్చటగా మూడో తరం

» దూసుకుపోతున్న గొట్టిపాటి కుటుంబ సభ్యులు

» ఆకట్టుకుంటున్న యువ నేతల ప్రసంగాలు

అద్దంకి, ఏప్రిల్ 9 : ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రస్తుతం ఎక్కడ విన్నా గొట్టిపాటి కుటుంబం గురించే చర్చ సాగుతోంది. గొట్టిపాటి రవికుమార్ ఇప్పటికే వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఐదో సారి అద్దంకి నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా పోటీకి దిగారు. ఇక దర్శి నియోజకవర్గం లో టీడీపీ అభ్యర్థిగా అనూహ్యంగా దివంగత మంత్రి గొట్టిపాటి హనుమంతరావు మనవరాలు, దివంగత ఎమ్మెల్యే గొట్టిపాటి నర్సయ్య కుమార్తె లక్ష్మి పోటీలో నిలిచారు. దీంతో గొట్టిపాటి కుటుంబం వారు రెండు నియోజకవర్గాల నుంచి పోటీలో ఉన్నారు. అదే సమయంలో దర్శి నియోజవర్గ ప్రచారంలో కూడా గొట్టిపాటి లక్ష్మి జోరు పెంచారు. అద్దంకి నియోజకవర్గంలో గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా పెద్ద కుమారుడు హర్షవర్ధన్‌తో పాటు స్వర్గీయ మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు చిన్నకుమారుడు స్వర్గీయ గొట్టిపాటి కిషోర్ కుమారుడు గొట్టిపాటి కమల్‌కిషోర్(బాబీ)లు గతవారం రోజులుగా గ్రామాలలో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గొట్టిపాటి రవికుమార్ చిన్న కుమారుడు మహేష్‌బాబు అమెరికా నుండి వచ్చిన వెంటనే ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఇలా గొట్టిపాటి హనుమంతరావు ఒక్కరే రాజకీయంలో ఉండగా హనుమంతరావు మృతి తరువాత కుమారుడు నరసింహారావు(నర్సయ్య) రాజకీయ ప్రవేశం చేయగా, ఆ తరువాత సోదరుని కుమారుడు గొట్టిపాటి రవికుమార్ రాజకీయాలలో అడుగుపెట్టి గత రెండు దశాబ్దాలుగా తిరుగులేని నేతగా ముందుకు సాగుతున్నారు. ఇక మూడో తరంలో నర్సయ్య కుమారుడు భరత్ దశాబ్ద కాలం క్రితమే పర్చూరు నియోజకవర్గం నుంచి వైసీపీ తరపున పోటీ చేసి ఓటమి చెందారు. ప్రస్తుతం క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నాయి. అనూహ్యంగా నర్సయ్య కుమార్తె లక్ష్మి దర్శి నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా బరిలో దిగారు. అదే సమయంలో నర్సయ్య సోదరుడి కుమారుడు కమల్ కిషోర్(బాబీ) గత ఎన్నికల సమయం నుచే బాబాయ్ రవికుమార్ కోసం ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఇక రవికుమార్ పెద్ద కుమారుడు గత ఎన్నికల సమయంలో అక్కడక్కడా మాత్రమే ప్రచారం చేయగా ఈసారి ఇద్దరు యువనేతలు నియోజకవర్గంలో పోటీపడి ప్రచారం చేస్తున్నారు. ఇలా గొట్టిపాటి కుటుంబం నుంచి మూడో తరం యువనేతలు ప్రస్తుత ఎన్నికలలో ఎన్నికల ప్రచారంలో పూర్తి స్థాయిలో నిమగ్నమయ్యారు. అద్దంకి నియోజకవర్గంలోని సంతమాగులూరు, బల్లికురవ మండలాల ప్రజలు గొట్టిపాటి కుటుంబంలో మూడో తరం నేతలను చూసేందుకు ఆసక్తిగా ఉన్నారు. కొందరు వృద్ధులైతే హనుమంతరావు, నర్సయ్య, రవికుమార్‌తో తమకు ఉన్న అనుబంధాన్ని యువ నేతలకు చెప్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అద్దంకి నియోజకవర్గంలో యువనేతల ప్రచారానికి విశేష స్పందన వస్తోంది. ఇంటింటికీ తిరిగి అందరినీ పలుకరిస్తూ ప్రచారం నిర్వహిస్తుండడంలో గొట్టిపాటికి భారీ మెజార్టీ వచ్చేందుకు ఎంతగానో దోహదపడుతుందని టీడీపీ శ్రేణులు అంచనా వేస్తున్నాయి.

అన్ని వర్గాలను నిండా ముంచిన వైసీపీ

వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తనయుడు హర్షవర్ధన్ అన్నారు. చాయ్ విత్ హర్షవర్ధన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం అద్దంకి పట్టణం లోని భవానిసెంటర్, శింగరకొండ రోడ్డు, దర్శి రోడ్డులలో టీ దుకాణాలు, చికెన్ సెంటర్‌లు, ఇతర వ్యాపార సంస్థల వద్ద వ్యాపారులు, స్థానికులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ముస్లిం, ఎస్సీ వర్గాల దుకాణాదారులు తమ సమస్యలను హర్షవర్దన్ కు వివరించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాలు అమలు చేయటం జరుగుతుందన్నారు. అద్దంకి పట్టణంలో తన తం డ్రి గొట్టిపాటి రవికుమార్ చేపట్టిన అభివృద్ధి పనులు వివరించారు. టీడీపీ నేతలు కాకాని అశోక్, కోనేటి అనిల్, వడ్లవల్లి పూర్ణచం ద్రరావు, ముస్లిం నేతలుషేక్ మాబు, అహ్మద్, కాశీం, క రి ముల్లా,మోహిద్దీన్, మదీనా, రసూల్, బీసీ నేతలు య ర్రాకుల రామాంజనేయులు, కాసా పుల్లయ్య, తుంగా రాము, కడియం శ్రీను, కుంచాల రామాంజనేయులు, ఎస్సీ సెల్ నేతలు స్టాలిన్, మున్నంగి లక్ష్మణ్ పాల్గొన్నారు.

విజయం మనదే.. వీరోచితంగా అడుగులు వేయండి

కూటమి అభ్యర్థి కొండయ్య



పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న కొండయ్య

చీరాల, ఏప్రిల్ 9 : విజయం మనదే. వీరోచితంగా అడుగులు వేయండని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి ఎంఎం కొండయ్య ఆయా పార్టీల శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని కావూరిపాలెంకు చెందిన 20 కుటుంబాలవారు కొండయ్య సమక్షంలో టీడీపీలో చేరారు. వారి మెడలో పార్టీ కండువాలువేసి కొండయ్య వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు ఖాయం. చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారు. అందరి సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. అనంతరం చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌బాబు, బా పట్ల పార్లమెంట్ లీగల్‌సెల్ జనరల్ సెక్రటరీ అనిల్‌కుమార్, పలువురు న్యాయవాదులు కొం డయ్యను కలసి ఉగాది శుభాకాంక్షలు తెలిపా రు. కొండయ్య కుమారుడు గౌరీఅమర్‌నాథ్ ఆధ్వర్యంలో ఎన్ఆర్‌వీ (నాన్‌రెసిడెన్షియల్ ఓటర్స్) గూగుల్ ఫాంలో రిజిస్టర్ అయ్యేందుకు కార్యాచరణను ప్రతినిధులకు చేశారు. వారి సందేహాలను నివృత్తి చేశారు.

జయహో బీసీ నినాదం మారుమోగాలి

వీధివీధినా.. అడుగడుగునా చీరాల నియోజకవర్గంలో బీసీ నినాదం మారుమోగాలని అభ్యర్థి కొండయ్య శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ఈపురుపాలెం గ్రామ శివారు సావరపాలెంలో జయహో బీసీ కార్యక్రమంలో భాగంగా నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీసీ డిక్లరేషన్‌తో కలిగే ప్రయోజనాలను యన వివవరించారు. బీసీలకు తెచ్చే ప్రత్యేక చట్టాలపై అవగాహన కల్పించారు. టీడీపీతోనే బీసీలకు భరోసా అన్నది పేద బీసీలకు చెప్పాలన్నారు. అనంతరం చంద్రమౌళి కాలనీలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో కొండయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చైతన్యవంతంగా ఆలోచించి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలన్నారు. తోటవారిపాలెం పంచాయతీ పరిధి దండే కాలనీలో నిర్వహించిన యానాదుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంప్రదాయబద్ధంగా పంచాంగ శ్రవణం

టీడీపీ కార్యాలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం వేదపండితులు శాస్త్రోక్తంగా పంచాంగ శ్రవణం కా ర్యక్రమాన్ని కూటమి అభ్యర్థి కొండయ్య ఆధ్వర్యం లో నిర్వహించారు. కొండయ్య, ఆయన కుమారులు గౌరీఅమర్‌నాథ్, మహేంద్రనాథ్, ఆయా పార్టీల శ్రేణులు పూజల్లో పాల్గొన్నారు. పేరు బలాలు ఎలా ఉన్నాయో తెలుసుకునేందు కు హాజరైన ప్రతి ఒక్కరు ఆసక్తి చూపారు. పూ జా కార్యక్రమాల అనంతరం ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆనందంగా ఉగాది



ప్రత్యేక అలంకరణలో శింగరకొండ ఆంజనేయ స్వామి, వాసవీమాత

అద్దంకి, ఏ ప్రిల్ 9 : అద్దంకి, ఏప్రిల్ 9 : తెలుగు సంవత్సరాది ఉగాదిని మంగళవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకున్నారు. ఉగాది పచ్చడి తయారు చేసి పంచిపెట్టారు. ఆలయా ల్లో స్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పలు దేవాలయాలకు వెళ్లి స్వామి వార్లను దర్శించుకున్నారు. శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం వద్ద శ్రీ క్రోధి నామ సంవత్సరం సందర్భంగా సుబ్బరాయ శాస్త్రి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం ఏ ర్పాటు చేశారు. అద్దంకి పట్టణంలోని మాధవస్వామి దేవాలయం, కన్యకాపరమేశ్వరి అమ్మ వారి దేవాలయం, ధన్వంతరి దత్తపాదుకా క్షేత్రంతో పాటు మి గతా ఆలయాల్లో పంచాంగ శ్రవణం జరుగగా భక్తులు ఆసక్తిగా విన్నారు.

చినగంజాం : తెలుగు సంవత్సరాది వేడుకలను మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మంగళవారం ఆనందంగా నిర్వహించారు. క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా ఆలయాల్లో స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. దీంతో భక్తులతో కిటకిటలాడాయి. షడ్రుచుల ఉగాది పచ్చడిని భక్తులకు పంపిణీ చేశారు. అనంతరం పంచాగ శ్రవణాన్ని వేద పండితులు చదవి వినిపించారు. భూ సమేత భావనారాయణస్వామి ఆలయంలో ఉగాది పండుగను పురస్కరించుకుని ఆలయ అర్చకులు ఏఎల్ లక్ష్మీనరసింహాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు శత అష్టోత్తర కలశ స్థాపన, తిరువంజనం కార్యక్రమాన్ని నిర్వహించి, 108 కలశాలతో స్వామికి అభిషేకాలు, విశేష పూజలు జరిపారు. ఆలయ ప్రాంగణంలో హనుమాన్ చాలీసా పారాయణం, విష్ణుసహస్ర నామ పారాయణాన్ని మహిళలు చేశారు. రాత్రికి స్వామి వారిని విశేషంగా అలంకరించి ఊంజల్ సేవ నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. మండలంలోని సంతరావూరు, చినగంజాం, గొనసపూడి, కడవకుదురు, రాజుబంగారుపాలెం, చింతగుంపల్లి, పెదగంజాం, నీలాయిపాలెం తదితర గ్రామాల్లోని ఆలయాల్లో పంచాగ శ్రవణం నిర్వహించారు.

బల్లికురవ : హిందువులు తొలి పండగగా భావించే ఉగాది పండగను మంగలవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నూతనం వస్త్రాలు ధరించి, ఇంటికి మామిడి తోరణాలను కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలి పండగ కావడంతో ప్రజలు ఆలయాలకు వెళ్లి వినాయకునికి పూజలు చేశారు. అనంతరం నూతన పనులను ప్రారంభించారు. వ్యాపారులు కొత్త దస్త్రాలను ప్రారంభించారు. షడ్రుచుల ఉగాది పచ్చడి తయారు చేసి పంపిణీ చేశారు. గుంటుపల్లి శివాలయంలో వేద పండితులు గుడిమెళ్ల పవన్‌కుమార్, పేటేటి లక్ష్మయ్య పంచాంగ శ్రవణం చెప్పడంతో ప్రజలు కార్యక్రమంలో పాల్గొని తమ పేరు బలాలు ఎలా ఉన్నాయి తెలుసుకున్నారు. రైతులు పంటలు ఎలా పండుతాయో తెలుసుకున్నారు. పలు గ్రామాలలో ఉన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు, పంచాంగ శ్రవణ కార్యక్రమాలను నిర్వహించారు.

పంగులూరు : మండలంలో మంగళవారం ఉగాది పండుగను ప్రజలు భక్తితో నిర్వహించారు. ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. చందలూరు శ్రీ చెన్నకేశవస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో ప్రముఖ పండితులు, హిందూ కళాశాల ఆంధ్రోపన్యాసకులు నందనవనం శ్రీనివాసరావు తెలుగు సంవత్సరాది పాధాన్యతను, క్రోధి నామ సంవత్సరంలో రాశి ఫల విశ్లేషణతో పాటు పంటల పరిస్థితిని వివరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు రఘునాథాచార్యులు, పలువురు రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



బల్లికురవలో పంచాంగ శ్రవణం వింటున్న గ్రామస్థులు



అడవిపాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న హర్షవర్ధన్

టీడీపీతోనే మహిళల సంక్షేమం, రక్షణ

ఇంటింటి ప్రచారంలో యువనేత హర్షవర్ధన్

సంతమాగులూరు, ఏప్రిల్ 9 : రాష్ట్రంలో మహిళల సంక్షేమం, రక్షణ తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టీడీపీ యువనాయకుడు గొట్టిపాటి హర్షవర్దన్ తెలిపారు. మండలంలోని అడవిపాలెం గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి తండ్రి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా తనయుడు గొట్టిపాటి హర్షవర్దన్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తూ మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజారిటో గెలిపించాలని అభ్యర్థించారు. టీడీపీ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం సూపర్‌సిక్స్ పథకాలను రూపొందించిందన్నారు. తల్లికి వందనంలో భాగంగా ఇంట్లో చదివే పిల్లలందరికీ ప్రతి ఏటా రూ.15వేలు అందిస్తుందన్నారు. ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 అందిస్తుందన్నారు. దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం కల్పిస్తుందన్నారు. ఐదేళ్లలో 20లక్షల మంది యువతకు ఉపాధి. నిరుద్యోగ యువకులకు ప్రతి నెలా యువగళం నుంచి రూ.3 వేలు జీవన భృతి కింద అందిస్తామన్నారు. రైతులకు ప్రతి ఏటా రూ.20 వేలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. టీడీపీ మేనిఫెస్టోతో రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ వస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు గాడిపర్తి వెంకట్రావు, తేలప్రోలు రమేష్, చల్లా కృష్ణ, గుండపునేని సురేష్, గుండపునేని సత్యం, చింతా శ్రీదర్, గమిడి కోటేశ్వరరావు, వసంత వేణుబాబు, గురుయాదవ్, చేవూరి వాసిరెడ్డి, అట్లా పెదవెంకటరెడ్డి, దుద్దేల గాలియ్య, నక్కా పెదగాలియ్య, నాగబోతు సుజాత, దిండు హనుమంతరావు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీస్ కవాతు

వేటపాలెం(చీరాల), ఏప్రిల్ 9 : పలు గ్రామాల్లో మంగళవారం ఎస్ఐ సురేష్ కేంద్ర ప్రత్యేక బలగాలతో కలసి కవాతు నిర్వహించారు. సిలోన్ కాలనీ, జీవరక్షానగర్, అనుమల్లిపేట, రామనగర్, చిన్నబజార్‌లలో కవాతు నిర్వహించారు. చెడు ప్రవర్తన కలిగిన వారికి ఇళ్ల వద్దనే కౌన్సెలింగ్ ఇచ్చారు. దేశాయిపేటలో పెట్రోలింగ్ నిర్వహించి వాహనాలను తనిఖీ చేశారు. ఆయా సందర్భాల్లో ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రజలు సహకరించాలన్నారు.

పెదగంజాంలో



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

చినగంజాం, ఏప్రిల్ 9 : మండలంలోని పెదగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని పెదగంజాం, పల్లెపాలెం, కాటంవారిపాలెం, ఆవులదొడ్డిపాతగొల్లపా లెం తదితర గ్రామాల్లో పోలీసులు, బీఎస్ఎఫ్ దళాలు మంగళవారం మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రలోభాలకు గురికావద్దని సూచించారు. ఎన్నికల్లో ప్రజలు వివాదాలకు తావు లే కుండా అందరూ సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



తనిఖీ చేస్తున్న ఎస్ఐ

పంగులూరు, ఏప్రిల్ 9 : స్వేచ్ఛాయుత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, శాంతి భద్రతలకు వి ఘా తం కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తిరుపతి రావు అన్నారు. శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాల ని కోరుతూ మండలంలోని అలవలపాడు, తూర్పు తక్కెళ్లపాడు, కొప్పెరపాడు గ్రామాలలో మంగళవారం రాత్రి సెంట్రల్ బోర్డు సెక్యూరిటీ ఫోర్సుతో కవాతు నిర్వహించారు. ఓటుహక్కు ఉన్న ప్రతివ్యక్తి స్వేచ్ఛగా తన ఓటును వినియోగించుకోవాలని కోరారు. రౌడీషీటర్లు కౌన్సెలింగ్ ఇచ్చారు. వాహన తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

14న పర్చూరులో ఉచిత కంటి వైద్య శిబిరం

పర్చూరు, ఏప్రిల్ 9: పర్చూరులోని ఎస్‌కేపీఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈనెల 14న శంకర్ కంటి ఆసుపత్రి పెదకాకాని, చిన్మయా మిషన్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పాబోలు ఉదయ్‌భాస్కర్ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేస్తామని తెలిపారు. విద్యాదాత స్వర్గీయ పాబోలు రాధాకృష్ణమూర్తి, ఇందిరాదేవి జ్ఞాపకార్థం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు

» అమెరికా రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

» కడచూపునకు తరలి వచ్చిన ప్రజానీకం



రేవంత్ మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబీకులు

బోడవాడ(పర్చూరు), ఏప్రిల్ 9: అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అచంట రేవంత్ మృతదేహానికి స్వగ్రామం బోడవాడలో అశ్రు నయనాల మధ్య మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. పర్చూరు మండలం బోడవాడ గ్రామానికి చెందిన అచంట రఘు కుమారుడు రేవంత్ (24) ఉన్నత విద్యను అభ్యసించేందుకు అమెరికా వెళ్లాడు. స్నేహితులతో కలసి ఆలయానికి కారులో వెళుతూ ప్రమాదానికి గురై ఈనెల 2న మృతి చెందిన విషయం తెలిసిందే. వారం రోజుల తరువాత మృతదేహం స్వగ్రామం చేరుకోడంతో కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. చేతికి అందొచ్చిన ఒక్కగానొక్క కుమారుడు ఇలా విదేశాల్లో మృతి చెందడతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. రేవంత్ అంతిమ యాత్రలో పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

వేటపాలెం(చీరాల), ఏప్రిల్ 9 : రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందించారు. ఈ ఘటన చీరాల, వేటపాలెం మధ్య 216 జాతీయ రహదారిలో మంగళవారం జరిగింది. అందిన సమాచారం మేరకు కొణిజేటి చేనేతపురికి చెందిన కొందరు మహిళలు కూలి పనులకు ఆటోలో వెళ్తున్నారు. అందులో కొందరు ఆటో కడ్డీపై కూర్చున్నారు. ఈ క్రమంలో ఆటో ఎద్దులబండి పక్కగా వెళుతున్న సమయంలో బండికి ఉన్న ఇనుపరేకు నసీమ(40) పొట్టను చీల్చింది. ఆమెను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు. మరో మహిళకు గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేశారు.



రంజాన్ వేళలు
ఇఫ్తార్
(బుధవారం) : 6.23

ఉష్ణోగ్రతలు

ప్రాంతం	గరిష్ఠం	కనిష్ఠం
నెల్లూరు	38.6	28.0
కావలి	36.0	25.0
కందుకూరు	36.0	26.0
ఆత్మకూరు	37.0	25.0
ఉదయగిరి	38.0	24.0

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY
5



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు
జిల్లా వార్తలు
బుధవారం 10 ఏప్రిల్ 2024



స్వర్ణగరుడుడిపై పెంచలోరు!

రాపూరు (డక్కిలి) : పెంచలకోనకు భక్తజనం పోటెత్తింది. కోనేరులో స్నానమాచరించిన భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. తెలుగు సంవత్సరాది సందర్భంగా తెల్లవారుజామున స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాల సమర్పణ, 5 గంటలకు పూలంగిసేవ జరిగింది. ఉదయం 8.30 గంటలకు స్వర్ణ గరుడుడిపై శ్రీవారు ఊరేగుతూ భక్తుల కటాక్షించారు. 10.30 గంటలకు పంచాంగ శ్రవణం, 11 గంటలకు స్వామి, అమ్మవార్ల కల్యాణం కన్నుల పండువగా సాగింది. సాయంత్రం 6 గంటలకు గోనుపలిలో అర్చకుల మంత్రోచ్ఛరణ నడుమ గరుడ సేవ జరగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిషనర్ కేవీ. సాగర్ బాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.





వెండి నందిపై ఆదిదంపతుల వైభోగం

బుచ్చిరెడ్డిపాళెం : జొన్నవాడ క్షేత్రంలో మంగళవారం రాత్రి మల్లికార్జున, కామాక్షితాయి పెద్ద వెండి నంది వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం ఇచ్చారు. అలాగే పెనుబల్లిలో పారువేట ఉత్సవ జరిగింది. ముందుగా ఆలయంలో ఆదిదంపతులను కుంభహారతి మండపంలో కొలువుదీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంచాంగ శ్రవణం జరిగింది. చెప్పి ఆదాయ, వ్యయాలు, వినిపించి అనంతరం భక్తుల పేరుతో ఆదాయ వ్యయాలు, రాజ్య పూజ్యములు, అవమానములు వివరిస్తూ పంచాంగ శ్రవణం చెప్పారు. అనంతరం స్వామి, అమ్మవార్లను చిన్న వెండి నందిపై కొలువుదీర్చి ఆలయం చుట్టూ ఊరేగించారు.



ఇరగాళమ్మ గ్రామోత్సవంలో నిప్పుకుండతో భక్తుడు



ఇరుకళల పరమేశ్వరి ఆలయంలో భక్తుల రద్దీ





వైభవంగా ఉగాది



ఉదయగిరి రూరల్ : నర్రవాడలో ప్రత్యేక అలంకరణలో వెంగమాంబ పేరంటాల దంపతులు





మూల స్థానేశ్వ రాలయంలో శాకంబరి అలంకరణ

- మూలస్థానేశ్వరాలయంలో భువనేశ్వరి అమ్మవారికి శాకంబరి అలంకారం జరిగింది. వివిధ రకాల పండ్లు, కూరగాయలు, పూలతో చేసిన అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో గడపాలని కోరుతూ ఈ అలంకరణ చేశారు.
- రాజరాజేశ్వరి ఆలయంలో ప్రధాన అర్చకుడు రఘు రామశర్మ ఆధ్వర్యంలో ఉదయం అభిషేకాలు, ప్రత్యేక పూలంగిసేవ, చండీ హోమం, పంచాంగ శ్రవణం జరిగాయి. సుందరేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మహాన్యాస పూర్వ క రుద్రాభిషేకాలు, విశేష పూజలు, ప్రత్యేక అలంకారాలు జరిగాయి. సాయంత్రం స్వామి, అమ్మవార్లకు ప్రాకారోత్సవాలు జరిగాయి. ఆలయ చైర్మన్ రత్నం జయరామ్, సహాయ కమిషనర్ జే వెంకటసుబ్బయ్య పర్యవేక్షించారు.

నెల్లూరు గ్రామదేవత ఇరుకళల పరమేశ్వరికి నగరోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం అమ్మవారికి విశేష అభిషేకాలు, పూలంగి సేవ జరిగాయి. భక్తులు మొక్కులు చెల్లించుకుని అంబలి సమర్పించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. రాత్రి విశేష పుష్ప, విద్యుత్ దీపాలంకరణ, తప్పెట్లు, మంగళ వాయిద్యాలు, బాణాసంచా వేడుకలతో అమ్మవారి నగరోత్స వం దేదీప్యమానంగా జరిగింది. ఆలయ మాజీ చైర్మన్లు మెట్టు సురేష్, ఇందుకూరు రమేష్ ఆచారి, ఆలయ ఈవో బీ మల్లికార్జున్‌రెడ్డి పర్యవేక్షించారు.

నెల్లూరు (సాంస్కృతికం), ఏప్రిల్ 9 : శ్రీక్రోధినామ తెలుగు సంవత్సరానికి స్వాగతం పలుకుతూ జిల్లా ప్రజలు మంగళవారం ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి, ఇష్టదైవాన్ని పూజించి ఉగాది పచ్చడి సేవించారు. అన్ని శైవ, వైష్ణవ ఆలయాలతోపాటు సాయిబాబా మందిరాల్లో ప్రత్యేక పూజలు, అలంకారాలు ఉత్సవాలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా గ్రామ దేవతలకు విశేష అభిషేకాలు, పూజలు చేసి చద్ది, పొంగళ్లు సమర్పించారు. ఎన్నికల సంవత్సరం కావడంతో టీడీపీ, వైసీపీ, జనసేన, కాంగ్రెస్.. ఇతర పార్టీల కార్యాలయాల్లో ప్రత్యేక పంచాంగ శ్రవణం ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో విజయం సాధించేందుకు గ్రహదోష నివారణో పాయాలను పండితుల ద్వారా తెలుసుకున్నారు.

- **తల్పగిరి రంగనాథస్వామి** ఆలయంలో ఉగాది వేడుకలు జరిగాయి. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథ స్వామికి తిరుమంజనం జరిగింది. అనంతరం విశేష పూలంగిసేవ జరిగింది. రాత్రి పంచాంగ శ్రవణం అనంతరం స్వామి, అమ్మవార్ల పేట ఉత్సవం కనుల పండువగా జరిగింది. శ్రీరామ హనుమాన్ భక్త బృందం, పొదర్తి బాలాజీ ఆధ్వర్యంలో ఉదయం 7 గంటల నుంచి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఉగాది వేడుకలను ఆలయ చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, సహాయ కమిషనర్.. ఈవో డబ్బుగుంట వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.
- జిల్లా ప్రజలకు రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్, మాజీ మంత్రి పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ వేర్వేరు ప్రకటనల్లో ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

వలంటీర్లు... వైసీపీ సేవ !

- **20 రోజుల్లో 981 మంది రాజీనామా**
- **ఇంకా భారీగా వస్తున్న దరఖాస్తులు**
- **కావలి, కోవూరుల్లోనే అత్యధికం**

నెల్లూరు, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో రాజీనామా చేసే వలంటీర్ల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత నుంచి ఈనెల 7 వరకు 981 మంది రాజీనామా చేశారు. ఇంకా వందల సంఖ్యలోనే రాజీనామా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటన్నింటినీ ఆమోదిస్తే తొలగించిన వలంటీర్ల సంఖ్య మరింత పెరుగుతుంది. జిల్లాలో సుమారు 13 వేల మంది వలంటీర్లు ఉన్నారు. అంటే ఎన్నికల కోడ్ వచ్చిన ఇరవై రోజుల్లోనే దాదాపు పదిశాతం మంది వలంటీర్లు రాజీనామాలు ఇచ్చారు. ఇక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేందుకు మరో ఎనిమిది రోజులు, ఎన్నికలు ముగిసేందుకు మరో నెల గడువు ఉంది. ఈ లోపు ఇంకెంత మంది రాజీనామా చేస్తారన్నది ఆసక్తిగా మారింది.



- **బలవంతంగా రిజైన్**

కొంతమంది వలంటీర్ల చేత వైసీపీ నాయకులు బలవంతంగా రాజీనామా చేయిస్తుండగా, మరికొంతమంది మాత్రం స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నారు. స్వతహాగా వీరంతా వైసీపీ కార్యకర్తలు కావడమే కారణం. ఇలా రాజీనామా చేసిన వలంటీర్లంతా వైసీపీ సేవలో తరిస్తున్నారు. ఎన్నికల సమయంలో వైసీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాల్లో పాల్గొంటున్నారు. ఇప్పటివరకూ వైసీపీ నేతలు చెబుతూ వచ్చిన పారదర్శకత, నిజాయితీ అంతా పచ్చి అబద్ధాలని వలంటీర్ల రాజీనామాలతో తేట తెల్లమవుతోంది. వలంటీర్ల ముసుగులో కొనసాగు తున్న వైసీపీ కార్యకర్తల బాగోతం బయటపడుతోంది.

- **ఆ రెండు చోట్లే అధికం**

వలంటీర్ల రూపంలో ప్రజల వ్యక్తిగత సమాచారం మొత్తాన్ని వీరు సేకరించారు. ఇప్పటి వరకూ రాజీనామా చేసిన వారిలో అత్యధికంగా కావలి, కోవూరు నియోజకవర్గాల నుంచే ఉన్నారు. కావలిలో 433 మంది, కోవూరులో 345 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. తాజాగా నెల్లూరు నగరంలో కూడా భారీగానే వలంటీర్లు రాజీనామాలు అందించినట్లు తెలుస్తోంది. వీటిని అధికారులు ఆమోదించాక ఏ స్థాయిలో రాజీనామాలు చేశారన్నది స్పష్టమవుతుంది.



మద్యం కోసమేనండీ!

మద్యం కోసం దుకాణాల ముందు మందుబాబుల తాకిడి ఎక్కువైంది. అనంతసాగరం మండలంలోని సోమశిల, అనంతసాగరం, చిలకలమర్రి, రేవూరు గ్రామాల్లో ప్రభుత్వ వైన్‌షాపులు ఉన్నాయి. ఎన్నికల సందడి మొదలు కావడంతో మద్యం కొనుగోళ్లు పెరిగాయి. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్ నియంత్రణ చర్యల్లో భాగంగా అమ్మకాలపై రోజు వారి టార్గెట్ విధించారు. ఆ మేరకు అమ్మకాలు పూర్తయితే షాపులు మూసేవిధంగా చర్యలు చేపట్టారు. దీంతో మద్యం కోసం షాపుల వద్ద మందుబాబులు క్యూ కడుతుండగా ఆయా ప్రాంతాల్లో తోపులాట జరుగుతోంది. మరోవైపు షాపులు మూసేశాక బయట వ్యక్తులు అధిక ధరతో మద్యం అమ్ముతూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. చిలకలమర్రిలో మద్యం సీసాపై రూ.50 నుంచి 100 వరకు అదనపు రేటుతో విక్రయిస్తు న్నట్లు సమాచారం. ఇదే పరిస్థితి మిగిలిన ప్రాంతాల్లోనూ నెలకొంది.

- అనంతసాగరం

సందట్లో సడేమియాలా!?

'అధికారులంతా ఎన్నికల హడావిడిలో ఉన్నారు. అధికారం మన చేతుల్లో ఉంది. ఇంకేం కబ్జా చేసిన స్థలంలో భవనాలు కట్టేద్దాం.' ఇదీ కావలిలో కబ్జారాయుళ్ల తీరు. రూ.కోట్లు విలువైన స్థలాన్ని ఆక్రమించ డమేగాక వాటిల్లో నిర్మాణాలు చేపడుతున్నారు. వీరి వ్యవహారంపై అధికారులకు ఫిర్యాదులు అందినా పట్టీపట్టనట్టు వ్యవహరించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మందాటి చెరువు ముందు ఆక్రమణకు గురైన స్థలం



కావలి ఆర్డీవో శీనా నాయక్ మున్సిపల్ ప్రత్యేకాధికారిగా కొనసాగుతుండగా రెండు శాఖలు ఆయన పరిధిలో ఉన్నా ప్రభుత్వ ఆస్తుల కబ్జా, అక్రమ నిర్మాణాలను పట్టించుకోక పోవటం వెనుక మర్మమేమిటని పట్టణవాసులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత యంత్రాంగం స్పందించి విలువైన ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా కాపాడాలని కోరుతున్నారు.



ప్రభుత్వ స్థలంలో జోరుగా సాగుతున్న నిర్మాణాలు

కావలి, ఏప్రిల్ 9 : మందాటిచెరువు లోతట్టులోని రాళ్లగుట్ట ప్రాంతంలో అంకణం రూ.2లక్షలు పలుకుతోంది. ఇంత విలువైన ప్రభుత్వ భూములపై కబ్జారాయుళ్ల కన్ను పడింది. ఇంకేముంది.. ప్రభుత్వ స్థలం ఎక్కడుందో కనిపెట్టి అక్కడ పాగా వేసేస్తున్నారు. ఇలా సుమారు 200 అంకణాలపైన ఆక్రమించి ఐదారు భవనాలు నిర్మిస్తున్నారు. వీటిలో రెండు ప్రాంతాలలో గతంలో ఆక్రమించి దాని చుట్టూ కంచె, గడ్డివాములు వేసుకుని ఉన్నారు. అయితే, ఎన్నికల కోడ్ అమలులోకి రావటంతో మరలా ఏ ప్రభుత్వాలు వస్తాయో, వాటి పరిస్థితి ఎలా ఉంటుందోనని భావించిన ఆక్రమణ దారుల వాటి లోపల యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ ఆక్రమణదారులు అధికార పార్టీకి చెందిన నేతల ముఖ్య అనుచరులు కావటంతో వాటిపై ప్రజలు ఫిర్యాదు చేసినా అధి కారులు పట్టించు కోవటంలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇంతేగాక ఇం కొన్ని చోట్ల అధికార పార్టీ నేతలు తమకు అనుకూల సంస్థలకు వారి సొంత ఆస్తిలా ధారాదత్తం చేశారు. అన్ని శాఖల అధికారులంతా ఎన్నికల హడావుడిలో ఉండటంతో తాము దక్కించుకున్న స్థలాల్లో నిర్మాణాలు చేపట్టారు.

- **ఎవరికి వారే!?**

విలువైన స్థలం కబ్జా అవుతున్నా తమ పరిధి కాదంటూ ఇటు రెవెన్యూ, అటు మున్సిపల్ అధికారులు తప్పించుకుంటున్నారు. విలువైన స్థలం ఆక్రమణకు గురైనప్పుడు దానిని కాపాడుకో వాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. అయితే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పుడు వాటిని అడ్డుకోవాల్సి బాధ్యత మున్సిపల్ అధికారులదని రెవెన్యూ యంత్రాంగం చెబుతోంది. కాగా,

అప్పుడే గొంతెండుతోంది !



సీతారామపురం : ట్యాంకర్ వద్ద పబ్బులేటిపల్లి వాసుల క్యూ

మెట్టప్రాంతంలో బిందెడు నీటికోసం వెంపర్లాట మొదలైంది. వేసవి ఆరంభంలోనే ఇలా ఉంటే రానున్న రోజుల్లో ఇంకెలా ఉంటోందనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీతారామపురం మండలంలోని సీతారామపురం, పబ్బులేటిపల్లి, గోనువారిపల్లి, బోడసిద్దయిపల్లి, పోలంగారిపల్లి, పడమటి రొంపి దొడ్ల తదితర గ్రామాల్లో నీటిఎద్దడి నెలకొంది. పంచాయతీల ద్వారా అందించే నీరే దిక్కుగా అనేక గ్రామాలు ఉన్నాయి. 4 నెలలుగా నీటి దుర్భిక్షం ఉన్నా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు భవిష్యత్తు అవసరాలు దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు తయారు చేయకపోవడం, నిర్లక్ష్యం మూలంగా బిందెడు నీటి కోసం అవస్థలు పడాల్సి వస్తోంది. ప్రైవేట్ వాటర్ ప్లాంట్లతోపాటు గ్రామాలలోని సర్పంచ్‌లు తమ సొంత నిధులతో వాటర్ ట్యాంక్‌లతో నీటి సరఫరా చేస్తున్నారు. పబ్బులేటిపల్లి సర్పంచ్ మాట్లాడుతూ తమ పంచాయతీలో నీటి ఎద్దడి ఉన్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పంచాయతీలో నిధులు లేకపోవడంతో బోర్లను కూడా రిపేరు చేసుకోలేకపోతున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ దాహం తీర్చాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ఉదయగిరి లోని ఎస్టీ, మంగళగిరి కాలనీల్లోనూ నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. నీటి సమస్య పరి ష్కరించాలని అధికారులకు మొరపెట్టుకున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆ కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. కొంతమంది దాతలు ఏర్పాటు చేసిన ట్యాంకర్ నీటితోనే గొంతులు తడుపుకుంటున్నారు.

- సీతారామపురం/ఉదయగిరి రూరల్



ఉదయగిరి రూరల్ : ట్యాంకర్ వద్ద నీరు పట్టుకుంటున్న కాలనీ వాసులు

వైసీపీ పాలనంతా దాచుకోవడం, దోచుకోవడమే!

- **వారికి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధం**
- **నెల్లూరు ఎంపీ టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి**



ప్రచార రథంపై అభివాదం చేస్తున్న వేమిరెడ్డి, ఇంటూరి

గుడ్లూరు, ఏప్రిల్ 9 : రాష్ట్రంలో వైసీపీ పాలనతో ప్రజలు విసుగెత్తి పోయారని, ఆ పార్టీ నాయకులకు అక్రమంగా దోచుకోవడం, దోచుకున్నది దాచు కోవాడం తప్ప, చేసిన అభివృద్ధి ఏమిలేదని ఎన్డీఏ కూటమి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి విమర్శించారు. మంగళవారం గుడ్లూరు, ఉలవపాడు, కందుకూరులలో అసెంబ్లీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి ప్రచారం చేశారు. గుడ్లూరులో వేమిరెడ్డి, ఇంటూరిలకు టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికి ఊరేగింపుగా మిట్టపాలెం అంకమ్మ తల్లి ఆలయం వరకు వచ్చారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో వేమిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి తగిన గుణపాఠం చెప్పేందుకు సంసిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లా డుతూ వైసీపీ మోసాలను అన్ని విధాలుగా గ్రహించిన ప్రజలు మార్పును కోరుకుంటు న్నారని, టీడీపీ, జనసేన, బీజేపీల మద్దతుతో కూటమి అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు నూకసాని బాలాజీ, ఒంగోలు డెయిరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, జనిగర్ల నాగరాజు, మేకపోతుల రాఘవులు, పువ్వాడి వేణుగోపాల్, పోట్లేళ్ల మురళి, చిత్తారి మల్లికార్జున, చెన్నారెడ్డి మహేష్, ఉమ్మినేని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

- **టీడీపీలో చేరికలు**

వైసీపీకి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు టీడీపీలో చేరగా, వారికి పార్టీ కండువాలు కప్పి వేమిరెడ్డి ఆహ్వానం పలికారు. గుడ్లూరుకు చెందిన మాజీ సర్పంచ్ పారా జనార్ధన్, కందుకూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెరుకూరి సూర్యనారాయణ, వలేటి నరసింహం, గుండ్లపాలెంకు చెందిన చేవూటూరి చెంచయ్య, చేవూటూరి రమేష్ తదితరులు టీడీపీలో చేరారు.

వాడవాడలా ఉగాది వేడుకలు

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

ఆత్మకూరు, ఏప్రిల్ 9 : ఉగాది వేడుకలు మంగళవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, అలఘనాథస్వామి, అభయాంజనేయస్వామి, కన్యకాపరమేశ్వరి, శివాలయాలలో, తిరునాళ్ళతిప్పలోని కాశీనాయన ఆశ్రమం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ జడ్పీచైర్మన్, ఆలయ ధర్మకర్త బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. అంకమ్మమాను వద్ద ఉగాది సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



ఉదయగిరి రూరల్ : గండిపాళెం సిద్ధేశ్వరాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

ఆపస్ ఆధ్వర్యంలో

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ బస్టాండ్ సెంటర్‌లో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్ పేట, మర్రిపాడు మండలాలకు చెం దిన ఆపస్ నాయకులు పాల్గొన్నారు.



ఆత్మకూరు: ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న అపస్ నాయకులు

షిరిడీసాయి పిరమిడ్ ధ్యానకేంద్రంలో..

పట్టణంలోని ఆర్టీసీ డిపో ఎదురుగా ఉన్న శ్రీ షిరిడీసాయి పిరమిడ్ ధ్యానకేంద్రంలో ధ్యానసాధకులు, పిరమిడ్ మాష్టర్లు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉగాది పచ్చడి, అల్పాహారం ఏర్పాటు చేశారు. అనంతరం ఆత్మజ్ఞాన శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్ డాక్టర్ చంద్రా సుబ్రహ్మణ్యం పలువురు పిరమిడ్‌మాస్టర్లు, ధ్యానసాధకులు పాల్గొన్నారు.

నాగారపమ్మకు చందనాలంకారం

సంగం: ఉగాది పండుగను పురస్కరించుకుని మండలంలోని కోలగట్ల పెన్నానది ఒడ్డున ఉన్న నాగారపమ్మ ఆలయంలో అమ్మవారికి చందనాలంకరణ చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఆపస్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ

ఉగాది పండుగను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) ఆధ్వర్యంలో మంగళవారం బస్టాండ్, సత్రం, రాళ్లచెలిక, చౌడేశ్వరి దేవి ఆలయం తదితర ప్రాంతాల్లో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆపస్ ఉపాధ్యాయులు ప్రభాకర్, వెంకటేశ్వర్లు, సురేష్ పాల్గొన్నారు.

కిటకిటలాడిన ఆలయాలు

ఉదయగిరి రూరల్: ఉగాది పర్వదినం సందర్భంగా మంగళవారం మండలంలోని గండిపాళెం జలాశయం వద్ద ఉన్న సిద్ధేశ్వరాలయంతోపాటు ఉదయగిరి పట్టణంలోని పార్వతీపరమేశ్వరాలయం, దు త్తలూరు మండలం వెంకటంపేట అంజ నేయస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉ గాది పచ్చడిని స్వీకరించారు.

ఉదయగిరి: ఉగాది పర్వదినం సందర్భంగా పట్టణంలోని రంగనాయకుల స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. మండలంలోని గండిపాళెం, కుర్రపల్లి, బిజ్జంపల్లి, అప్పసముద్రం, కొండాయపాళెం తదితర గ్రామాల్లో ఆలయాల్లో పూజలు నిర్వహించి పంచాగశ్రవణం వినిపించారు. పచ్చడిని పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

వెంగమాంబ కల్యాణోత్సవం

దుత్తలూరు(ఉదయగిరి రూరల్) : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నర్రవాడ శ్రీవెంగమాంబ పేరంటాలమ్మ, గురవయ్యనాయుడుల కల్యాణోత్సవాన్ని ఆలయ సన్నిధిలో మంగళవారం వేదపండితులు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారికి ఆలయ కార్యనిర్వాహణాధికారి ఉషశ్రీ పట్టువస్త్రాలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణోత్సవాన్ని తిలకించారు. అనంతరం స్వామివార్లకు పల్లకిసేవ నిర్వహించారు. ఆలయ ఉప ప్రధానార్చకులు పెదభద్రయ్య పంచాంగ శ్రవణం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

వింజమూరు: పట్టణంలోని గంగమెట్టలో వున్న గంగాభవానీ అమ్మవారికి ఉగాది సందర్భంగా యాదవ బజారుకు చెందిన యువత ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవం నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ పర్యవేక్షించారు.

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

కలువాయి : ఉగాది పర్వదినం పురస్కరించుకుని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం సాయంత్రం శ్రీవారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఉభకర్తలుగా కామిశెట్టి వెంకటేశ్వర్లు దంపతులు వ్యవహరించారు. ఆలయ వ్యవస్థాపకులు నరసయ్యస్వామి పాల్గొన్నారు.

విద్యార్థులకు భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు

ఉగాది పర్వదినం పురస్కరించుకుని కలువాయి హిందూ ధర్మ పరిరక్షణ సమితి, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శివసాయి కళాశాలలో విద్యార్థులకు మండల స్థాయి భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించారు. మండల విద్యాశాఖా అధికారులు బాలకృష్ణారెడ్డి, శేషగిరిరావు, నరసింహరావు, ప్రసాదు, రాఘవరెడ్డి, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాభివృద్ధి

● ఉదయగిరి టీడీపీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల

వింజమూరు, ఏప్రిల్ 9: చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ అన్నారు. మండలంలోని నల్లగొండ్ల గ్రామానికి చెందిన సుమారు 100 కుటుంబాలు వైసీపీ నాయకులు అన్నపురెడ్డి మురళీధర్‌రెడ్డి, అంకినపల్లి ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో కాకర్ల సురేష్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పల్లెపల్లెకు కాకర్ల కార్యక్రమంలో భాగంగా మండలంలోని నల్లగొండ గ్రామంలో కాకర్ల సురేష్ ఇంటింటికీ తిరిగి సైకిల్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించారు. ముందుగా అభయాంజనేయస్వామి, నల్లగొండపై వేంచేసి వున్న శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు.

● గుండెమడకలలో 'పల్లెపల్లెకు కాకర్ల'

గుండెమడకల గ్రామంలో పల్లెపల్లెకు కాకర్ల కార్యక్రమానికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి టీడీపీని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలని, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లుయాదవ్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన వారితో కాకర్ల సురేష్

టీడీపీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

పట్టణంలో ముస్లింలకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు తెలుగుదేశం పార్టీ రంజాన్ మాసంలో కానుకలు ఇచ్చిందని, వైసీపీ ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు మహబూబ్‌బాషా, షరీఫ్, అబ్దుల్‌నబీ, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకారంలో అభయాంజనేయస్వామి

ఆత్మకూరు, ఏప్రిల్ 9: పట్టణంలోని హనుమాన్ జంక్షన్‌లోని అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, ఆకుపూజ గావించి హనుమాన్ చాలీసా పఠించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

పోలీసు కవాతు

సీతారామపురం, ఏప్రిల్ 9: ఎన్నికలలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్ఐ అనూష సూచించారు. మండలంలోని గ్రామాలలో మంగళవారం ఉదయగిరి సీఐ గిరిబాబు ఆధ్వర్యంలో ఎస్ఐ అనూష పారా మిలటరీ, పోలీసులతో కవాతు నిర్వ హించారు.

34 మద్యం సీసాల స్వాధీనం

కలువాయి, ఏప్రిల్ 9: దాచూరు సమీపంలో మంగళవారం రాత్రి 34 మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు వ్యక్తులు కలసి మద్యం తీసుకెళుతుండగా పోలీసులు తనిఖీలు నిర్వహించి పట్టుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అయ్యప్ప తెలిపారు.

ఆనకట్ట వద్ద బస్సుల నిలుపుదల



ఆనకట్ట వద్ద బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు

సంగం, ఏప్రిల్ 9: సంగమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఆటంకం లేకుండా సంగం - పొదలకూరు రూట్‌లో తిరిగే ఆర్టీసీ బస్సులను మంగళవారం నుంచి ఆనకట్ట వద్దనే నిలుపుదల చేస్తున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయం ముందు అంగళ్లు ఏర్పాటు చేయడంతో బస్సులు తిప్పుకునేందుకు ఇబ్బందిగా మారింది. దీంతో ఆనకట్ట వద్ద బస్సులు నిలుపుదల చేస్తున్నారు. ప్రయాణికులు సహకరించాలని ఆర్టీసీ సిబ్బంది కోరారు.

వైసీపీ నుంచి పలువురు టీడీపీలో చేరిక

సంగం, ఏప్రిల్ 9: మండలంలోని అన్నారెడ్డి పాళెం మజరా పల్లిపాళెం గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి మంగళవారం ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో ఆయన ఇంటికి వెళ్లి టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన తాండ్ర పెంచలయ్య, మనపాక సుబ్బయ్య, కిన్నెలపూడి పెంచలయ్య, మనపాక, పెంచలయ్య, మనపాక ప్రకాష్, తాండ్ర బుజ్జయ్య తదితరులకు ఆనం టీడీపీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హరిరెడ్డి, హజరత్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఆనం రామనారాయణరెడ్డి

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం : బొల్లినేని

ఉదయగిరి రూరల్, ఏప్రిల్ 9: ఐదేళ్ల వైసీపీ పాలనలో సర్వ నాశన మైన రాష్ట్రం టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు అన్నారు. మంగళ వారం పట్టణంలోని చిన్న మసీదులో ఏర్పా టుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. అలాగే బసినేనిపల్లి, సీతారామపురం గ్రామాల్లోనూ ఇఫ్తార్ విందుల్లో పాల్గొన్నారు. తొలుత స్థానిక చెంచురామయ్య అతిథిగృహంలో బొల్లినేని విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల వింజమూరుకు వచ్చిన చంద్రబాబును తాను కలిసి నియోజకవర్గ సమస్యలపై ప్రస్తా వించినట్లు చెప్పారు. ప్రాజెక్టులన్నీ పూర్తయితే 2.6 లక్షల ఎకరాలు సాగులోకి రావడంతోపాటు తాగునీటి కష్టాలు తీరుతాయని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానన్నారు. దీంతో చంద్రబాబు స్పందించి అధి కారంలోకి రాగానే ఆ సమస్య కూడా తీరుస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. తాను టీడీపీని వీడే ప్రసక్తే లేదన్నారు. ఆయన వెంట టీడీపీ నాయకులు బయ్యన్న, రియాజ్, బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, నరసింహా, ఓబులరెడ్డి తదితరులు ఉన్నారు.



ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేస్తున్న బొల్లినేని

అధిక ధరకు మద్యం విక్రయాలు

మర్రిపాడు, ఏప్రిల్ 9: ప్రభుత్వ మద్యం షాపుల్లో మద్యం దొరక్క మందుబాబులు అల్లాడుతున్నారు. మధ్యాహ్నం 3గంటలకే షాపులు మూత వేస్తుండటంతో పనులకు వెళ్లి వచ్చిన వారు బ్లాక్‌లో అమ్ముతున్న వారిని ఆశ్రయించక తప్పటం లేదు. ఎన్నికల కమిషనర్ ఉత్తర్వులు అంటూ గత ఏడాది జరిగిన అమ్మకాలను బట్టి రోజువారి టార్గెట్ ప్రకారం ఒక్కో షాపులో ఒక్కో రకంగా అమ్మకాలు చేయాలంటూ అధికారులు నిర్ణయించారు. ఇది అక్రమ వ్యాపారులకు అదునుగా మారింది. మండలంలో ఉన్న నాలుగు ప్రభుత్వ షాపుల్లో మద్యం మధ్యాహ్నంకే టార్గెట్ ముగుస్తుంది. ఎక్కువ మద్యం బయట బ్లాక్ మార్కెట్‌కు తరలి వెళ్తుంది. బ్లాక్‌లో ప్రతీ సీసాకు రూ. 50నుండి రూ. 100 వరకు అదనంగా పెట్టి మందుబాబులు కొనుగోలు చేయాల్సి వస్తోంది. దీంతో ఇటీవల బ్లాక్‌లో అమ్మేవారు అధిమయ్యారు. బెల్టు షాపులు కాకుండా ఎక్కడో ఒక ప్రయివేట్ స్థావరాల్లో పెట్టుకొని మందుకోసం ఫోన్ చేస్తే, బైకుల్లో వచ్చి సీసా ఇచ్చి డబ్బులు తీసుకెళ్లే విధంగా జరుగుతోంది. రోజూ కూలి చేసుకొస్తే వచ్చే కూలి డబ్బులకు అదనంగా ఖర్చు చేసి మద్యం కొనాలంటే భారంగా ఉందంటూ మందుబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అధిక ధరకు మద్యం విక్రయాలను అరికట్టాలని మందు బాబులు కోరుతున్నారు.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

● కూటమి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

ఉలవపాడు, ఏప్రిల్ 9 : రాష్ట్రాభివృద్ధి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బద్దిపూడిలో కందుకూరు కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుతో కలసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనతో విసిగిపోయిన ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబుపై నమ్మకంతో వైసీపీని వీడి టీడీపీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారన్నారు. టీడీపీ కూటమి అధికారంలోకి రావడం తథ్యమని రాష్ట్ర ప్రజలు నిశ్చయానికి వచ్చారన్నారు. ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా ఇంటూరిని గెలిపించాలని కోరారు. దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజాసేవ తెలియని వ్యక్తి వైసీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి అని, అనునిత్యం ప్రజాసేవకే జీవితం అంకితం చేసిన కుటుంబం టీడీపీ కూటమి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిదని, ఈ ఇద్దరికి పోలికే లేదని ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉలవపాడు, కొల్లూరుపాడు ఎస్సీ కాలనీల వాసులు, లింగసముద్రం మండల వైసీపీ మాజీ ఎంపీపీ పూరిమిట్ల బాలకోటయ్య, బద్దిపూడిలో కూనం బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో 70 వైసీపీ కుటుంబాలు, కరేడు చెంచురామిరెడ్డి తదితరులు టీడీపీలో చేరారు. వారికి వేమిరెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.



ఉలవపాడు : టీడీపీలో చేరిన వారితో వేమిరెడ్డి, ఇంటూరి

కందుకూరులో ఉత్సాహంగా..

కందుకూరు : ఒంగోలు విజయ డెయిరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు స్వగ్రామమైన ఓగూరులో మంగళవారం రాత్రి టీడీపీ ఎన్నికల ప్రచారం అట్టహాసంగా సాగింది. చల్లా శ్రీనివాసరావు నేతృత్వంలో ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు లకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి పెద్ద ఓగూరు, చిన్న ఓగూరు, ఎస్టీ కాలనీ, ఎస్సీ కాలనీ, ఆది ఆంధ్రకాలనీలలో రోడ్ షో ద్వారా వేమిరెడ్డి, ఇంటూరిలు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. వైసీపీ ఎంపీటీసీ అల్లం రాధయ్య, మోరం రమేష్ ఆధ్వర్యంలో కొన్ని కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఓగూరులో జరిగిన కార్యక్రమంలో లింగసముద్రం మండలం వీఆర్ కోటకు చెందిన చిమ్మిలి మాల కొండయ్య టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాయకులు నార్నె రోశయ్య, దామా మల్లేశ్వరరావు, పచ్చవ తిరుపతిస్వామి, అల్లం వెంకటేశ్వర్లు, రాయపాటి శ్రీనివాసరావు, అండ్రా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కందుకూరు గ్రామదేవత అంకమ్మ అమ్మవారిని వేమిరెడ్డి, ఇంటూరి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీసభ్యులు, పలువురు నేతలు వారికి సాదర స్వాగతం పలికారు.



కందుకూరు : ఓగూరులో వేమిరెడ్డి, ఇంటూరిలకు గజమాలతో స్వాగతం పలుకుతున్న టీడీపీ శ్రేణులు

టీడీపీలో పలువురు వైసీపీ నేతల చేరిక

కావలి, ఏప్రిల్ 9: వైసీపీని వీడి పలువురు నేతలు మంగళవారం ముసునూరు టీడీపీ కార్యాలయంలో టీడీపీలో చేరారు. వారికి టీడీపీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. పట్టణంలోని 36వ వార్డుకు చెందిన వైసీపీ బూత్ కన్వీనర్ తాతా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నులుగురు వలంటీర్లతోపాటు తాతా బాలక్రిష్ణ, తాతా చందు,తాతా ప్రవీణ్, చుండ్రు ఆనంద్, తాటిబోయిన పెంచలయ్య, అజయ్, మౌనిక టీడీపీలో చేరారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేటకు చెందిన అడపా ప్రసాద్, జొన్నలగడ్డ కోటేశ్వరరావులు తన అనుచరులతో మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి కావ్య క్రిష్ణారెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు.



వైసీపీ నేతలను టీడీపీలోకి ఆహ్వానిస్తున్న కావ్య

పలువురికి పరామర్శ : ఆరోగ్యం సరిగాలేక చికిత్స పొందుతున్న పలువురు టీడీపీ కుటుంబ సభ్యులను కావ్య క్రిష్ణారెడ్డి పరామర్శించారు. పట్టణంలోని 19వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ మస్తాన్ సతీమణి జెరీనా, దావులూరి నరసమ్మలు వేర్వేరు ఆసుపత్రిలలో చికిత్స పొందుతుండగా కావ్య పరామర్శించారు. 40వ వార్డు ఆచారవీధిలో పిచ్చికుక్క దాడికి గాయపడిన ఇంతియాజ్-ఆసీఫా, వంశీ-దుర్గల కుటుంబాలను ఇళ్లకు వెళ్లి పరామర్శించారు.

● లంబాడిడొంక వాసులు...

కందుకూరు : పట్టణంలోని 30వ వార్డు లంబాడిడొంకకు చెందిన పలు కుటుంబాల వారు మంగళవారం నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీల ఉమ్మ డి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వర రావు సతీమణి సౌజన్య సమ క్షంలో తెలుగుదేశం పార్టీలో చే రారు. వారికి ఆమె టీడీపీ కం డువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. పార్టీలో చేరిన వారిలో అల్లూరి హరిబాబు, కొత్తపల్లి జగన్మోహనాచారి, భారతీదేవి, జొన్నాదుల విజయలక్ష్మి, సోడా సుజాత, పరుచూరి హరిణి, శివనాగపార్వతి, బచ్చు ఉదయ్, హేమంత్‌కిషోర్, బాణా ల వేణు, నాగమణి, పతకమూరి విజయలక్ష్మి, అరివేముల సుభాషిణి తదితర కుటుంబాల వారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దామా మల్లేశ్వర రావు, ముచ్చు శ్రీను, పులి నాగరాజు, భైరపునేని రమణయ్య పాల్గొన్నారు. కాగా క్రోధి నామసంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీల ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు మంగళవారం పట్టణంలోని కోవూరు రోడ్డులో ఉన్న సాయిబాబా ఆలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కావలి జేబీపీ అభ్యర్థిగా మైనంపాటి యేసురత్నం

కావలిటౌన్, ఏప్రిల్ 9: జై భీమ్‌రావ్ భారత్ పార్టీ కావలి అభ్యర్థిగా మైనంపాటి యేసురత్నం పోటీ చేయనున్నట్లు మంగళవారం అంబేద్కర్ నగర్‌లోని తన కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ప్రకటించారు. తన ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన జై భీమ్‌రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జడ శ్రావణ్‌కుమార్ తనకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించారన్నారు. సమావేశంలో టౌన్ ఇన్‌చార్జ్ పురుషోత్తమ్, దగదర్తి ఇన్‌చార్జ్ సుందరం, తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మకు పొంగళ్లు

బిట్రగుంట, ఏప్రిల్ 9: బోగోలు మండలం చెంచులక్ష్మీపురంలో వెలసి ఉన్న పోలేరమ్మకు ఉగాది పర్వదినం సందర్భంగా మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఎస్ఆర్ ట్రస్ట్ అధినేత్రి పసుపులేటి సుగుణమ్మ తన ఇంటి వద్ద నుంచి చద్ది నైవేద్యాన్ని మేళతాళాలతో తీసుకుని వచ్చి అమ్మవారికి సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు చద్దితో పాటు ఉగాది పచ్చడిని అందచేశారు. ఆమె వెంట ట్రస్ట్ సభ్యులు, స్థానికులు తదితరులు ఉన్నారు.



చద్ది తీసుకొస్తున్న పసుపులేటి సుగుణమ్మ

టీడీపీ గెలిస్తేనే రాష్ట్రాభివృద్ధి : మాలేపాటి

దగదర్తి(బిట్రగుంట), ఏప్రిల్ 9: తెలుగుదేశం పార్టీ గెలిస్తేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందని వైసీపీ వస్తే శ్రీలంకలా మారుతుందని కావలి నియోజకవర్గ నేత మాలేపాటిసుబ్బానాయుడు అన్నారు. దగదర్తి మండలం ఊచగుంటపాలెం పంచాయతీలో మంగళవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ అధికారంలోకి రావలంటే టీడీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డిని గెలిపించుకోవాలని ఆయన కోరారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న మాలేపాటి

జాబు కావాలంటే బాబు రావాల్సిందే..!

కలిగిరి, ఏప్రిల్ 9: జాబు కావాలంటే బాబు రావాల్సిందేనని, తమ ఓటు తెలుగుదేశం పార్టీకి వేసి చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేసుకుంటామని తొలిసారి ఓటు హక్కు పొందిన యువత పేర్కొన్నారు. కలిగిరి పంచాయతీ జిర్రావారి పాలెంలో మంగళవారం టీడీపీ, జనసేన, బీజేపీల నాయకులు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. పూర్తి స్థాయిలో అభివృద్ధి జరగాలంటే ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్‌కి ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి, కొప్పోలు కొండలరావు, జిర్రా పెద్ద అంకిరెడ్డి, వాకా మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ, మిత్రపక్షాలు

నేడు వేమిరెడ్డి, కాకర్ల ప్రచారం

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, కాకర్ల సురేష్‌లు బుధవారం కలిగిరి పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని, ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ కోరారు.

ఘనంగా ఉగాది వేడుకలు

కందుకూరు, ఏప్రిల్ 9: తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని మంగళవారం ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. పొంగళ్లు పెట్టుకుని ఉగాది పచ్చడి సేవించటంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కందుకూరు పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లోని ఆలయాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించటంతో నూతన శోభను సంతరించుకుంది. పట్టణంలోని వాసవీక్లబ్ లెజెండ్స్, వాసవీ వనితా క్లబ్, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీల ఆధ్వర్యంలో ఊరిబయట గుడారాల్లో నివశించే నిరుపేద కుటుంబాల్లోని చిన్నారులకు నూతన వస్త్రాలు అందజేసి అన్నప్రసాద వితరణ చేశారు. ఆయా కార్యక్రమాల్లో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు పాకల రంగారావు, నల్లమల్లి ప్రసాదు, పబ్బిశెట్టి వెంకటేశ్వరప్రసాదు, శశిధర్, స్థానికులు చక్కా కేశవ, రవ్వా శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు : క్రోధి నామ ఉగాదిని పురస్కరించుకొని నార్తుమోహూరులోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వరదరాజస్వామి ఆలయంలో బలిజ సంఘం ఆధ్వర్యంలో గరుడ వాహనసేవ నిర్వహించారు. స్వామివారిని గరుడ వాహనంపై అలంకరించి గ్రామంలో ఊరేగించారు.



అల్లూరు : గరుడవాహనంపై ఊరేగుతున్న వరదరాజస్వామి

లింగసముద్రం : స్థానిక టీడీపీ నూతన కార్యాలయంలో క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు మండల తెలుగు యువత అధ్యక్షుడు అడపా రంగయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్‌ల ఆధ్వర్యంలో జరిగాయి. కార్యాలయంలో వేంకటేశ్వరస్వామి, లక్ష్మీదేవి, వినాయకస్వామిల చిత్రపటాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వంకాయలపాటి మాల్యాద్రి, జంపాల కృష్ణయ్య, అడపా నరసయ్య, మైల రామకేశవులు, జంపాల శివప్రసాద్, ఏ చినసత్యం, జనసేన నాయకులు కొణిదెల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని పెంట్రాల, మొగిలిచెర్ల, పెదపవని, చినపవని, వీఆర్ కోట, తిమ్మారెడ్డిపాలెం ఆలయాల్లో పూజలు చేశారు.

కలిగిరి : మండల ప్రజలు క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇంటిల్లిపాది దేవాలయాలను సందర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల్లో పంచాగ శ్రవణం జరిగింది. భక్తులకు ఉగాది పచ్చడిని పంచిపెట్టారు.

బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామిపాలెంలో వెలసి ఉన్న కోదండ రామాలయంలో ఉగాది పండుగ సందర్భంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజాభిషేకాలు జరిగాయి. లేళ్లపల్లి వెంకట కిషోర్ స్వామి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలోని పోలేరమ్మ చెట్టు వద్ద చద్ది కార్యక్రమం జరిగింది. దాసరి కోటయ్య, కోటమ్మల జ్ఞాపకార్థం ఎద్దల మోహన్‌రావు మైయిక్‌సెట్, జైశ్రీరామ్ అలారం బాక్స్‌ను ఎల్.పెద్ద వెంకటరమణయ్య కుటుంబం అందజేసింది.

పేదలకు దుస్తుల పంపిణీ

కావలి, ఏప్రిల్ 9 : కావలి ఒకటో పట్టణ ఎస్ఐ జమాల్‌వలి తన సతీమణి హబిబున్నీసా జ్ఞాపకార్థంగా రంజాన్‌మాసాన్ని పురస్కరించుకుని మంగళవారం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. స్థానిక ఇందిరానగర్‌లోని ఎస్ఐ నివాసంలో హ్యాపీ సేవాసంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ రాజేష్ పాల్గొని పేదలకు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షుడు సయ్యద్ ఘనీబాషా, సేవాసంస్థ బాధ్యులు చేవూరి ప్రభయ్య, షేక్ జమీర్, సయ్యద్ నౌషాద్ ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరులో ప్రచారం

అల్లూరు, ఏప్రిల్ 9 : రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అంబేద్కర్ రిస్ట్ కావలి నియోజకవర్గ అభ్యర్థి ఎల్లు సాల్మన్‌రాజు మంగళవారం అల్లూరు పట్టణ పరిధిలోని ఉడ్‌హౌస్‌పేట, చింతగుంట, చాకిరేవుగుంట, రాయపేట ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోవూరు బాబు, కప్పల నవీన్ కుమార్, నక్కా గిరి సుబ్రహ్మణ్యం, కాకాని రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మసీదుల్లో టీడీపీ నేతల ప్రార్థనలు

అల్లూరు, ఏప్రిల్ 9 : టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు బీద గిరిధర్, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహోదరుడు వేమిరెడ్డి కోటారెడ్డిలు అల్లూరు జామియా మసీదు, బీసీ కాలనీలోని మసీదు, నార్తుమోహూరులోని మసీదుల్లో మంగళవారం జరిగిన ఇఫ్తార్ విందుల్లో పాల్గొన్నారు. ముస్లింలతో కలసి ప్రార్థనలు చేశారు. అనంతరం వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రఫీమాలిక్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, మేడా కృష్ణారెడ్డి, నీలపరెడ్డి హరీష్‌రెడ్డి, రేబాల శంకర్‌రెడ్డి, నజీర్‌బాషా పాల్గొన్నారు.



ప్రార్థనలు చేస్తున్న వేమిరెడ్డి కోటారెడ్డి, గిరిధర్